సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం


Telangana

తెలుగు దినపత్రిక

హైదరాబాద్
ఆదివారం 20 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 202
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## భారత్, పాక్ వార్‌లో కూలిన 5 జెట్లు

### ట్రేడ్ డీల్‌తోనే యుద్ధాన్ని ఆపా మరోసారి ట్రంప్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,జూలై19(సాక్ష్యం): భారత్- పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి గొప్పలు చెప్పుకున్నారు. వాణిజ్య ఒప్పందంతో ఇరుదేశాల మధ్య ఉన్న ఉద్రిక్తతను ఆపినట్లు ట్రంప్

మిగతా 2 లో..



## తిరుమల శ్రీవాణి తరహాలో గరుడ టిక్కెట్

### టిక్కెట్ ధర ఐదువేలుగా ప్రకటన ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామన్న ఈవో

యాదగిరిగుట్ట,జూలై19(సాక్ష్యం): తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట వెళ్లే భక్తులకు అధికారులు గుడ్ న్యూస్ చెప్పారు. భక్తులు త్వరగా స్వామివారిని దర్శనం చేసుకోవడానికి తిరుమలలో శ్రీవాణి ట్రస్ట్ మాదిరిగా యాదగిరి గుట్టలో గరుడ టికెట్‌ను

మిగతా 2 లో..



రాష్ట్రంలో నిర్వహించనున్న కులగణన కేవలం డేటా సేకరణ మాత్రమే కాదని, ఇది తెలంగాణ రాష్ట్ర మెగా హెల్త్ చెకప్ కు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలుకు కులగణన ఎంతగానో తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ ఎంసీహెచ్‌ఆర్‌డీలో ముఖ్యమంత్రితో సమావేశమైంది. కమిటీ 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కమిటీ చేసిన సూచనలపై మంత్రివర్గంలో చర్చించి ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

# బీసీల అభ్యున్నతికి కులగణన

- బలహీనవర్గాల అభ్యున్నతి కోసమే కులగణన
- రాష్ట్రంలో సర్వే విజయవంతంగా నిర్వహించాం
- **కులగణన కేవలం డేటా కాదు..**
- కులగణన.. తెలంగాణ మెగా హెల్త్ చెకప్
- రాహుల్ కు ఇచ్చిన మాట ప్రకారం సర్వే
- అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయి
- కులగణనపై సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ మెగా హెల్త్‌చెకప్‌గా సీఎం అభివర్ణన
- ప్రభుత్వానికి నివేదిక అందచేసిన జస్టిస్ సుదర్శన్ రెడ్డి

హైదరాబాద్,జూలై19(సాక్ష్యం): రాష్ట్రంలో జరిగిన కులగణన కేవలం డేటా సేకరణ కాదని.. ఇది తెలంగాణ మెగా హెల్త్ చెకప్‌గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. రాష్ట్రంలో బీసీల అభ్యున్నతికి, సామాజిక న్యాయం అమలు చేసేందుకు కులగణన ఉపయోగపడుతుందన్నారు. కులగణనపై సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని నిపుణుల కమిటీ– ఎంసీహెచ్‌ఆర్‌డీలో సీఎం రేవంత్‌రెడ్డితో సమావేశమైంది. 300 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. కులాల వారీగా వెనుకబాటుతనాన్ని విశ్లేషించిన కమిటీ–.. కొత్త పాలసీలతో పాటు– ప్రస్తుత విధానాలను మెరుగుపరిచేందుకు అవసరమైన సూచనలను నివేదికలో పొందుపర్చింది. కమిటీ సూచనలపై కేబినెట్‌లో చర్చించి ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోనుంది. వెనుకబాటుతనంలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య తేడాలు, వాటికి కారణాలను కూడా అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమైందని.. దేశానికి రోల్ మోడల్‌గా మారుతుందని నిపుణుల కమిటీ అభిప్రాయపడింది. రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ– ప్రభుత్వానికి తమ నివేదికను

మిగతా 2 లో..



## హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేశ్ కుమార్ ప్రమాణం

### రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సీఎం రేవంత్, తదితరుల హాజరు



హైదరాబాద్,జూలై19(సాక్ష్యం): తెలంగాణ హైకోర్టు కొత్త ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో మధ్యాహ్నం 12:30 గంటలకు జస్టిస్ ఏకే సింగ్ తో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ–సీఎం భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు, డీజీపీ, హైకోర్టు న్యాయమూర్తులు, తెలంగాణ మంత్రులు తదితరులు హాజరయ్యారు. కాగా తెలంగాణ హైకోర్టు ఏర్పాటైన తర్వాత జస్టిస్ ఏకే సింగ్ ఏడవ చీఫ్ జస్టిస్ గా నియమితులయ్యారు. త్రిపుర హైకోర్టు సీజేగా పనిచేస్తున్న ఆయన బదిలీపై తెలంగాణకు వచ్చారు. ప్రస్తుతం తెలంగాణ హైకోర్టుకు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన

మిగతా 2 లో..



# దేశానికి తలమానికంగా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ

హనుమకొండ,జూలై19(సాక్ష్యం): ఖాజీపేట రైల్వే మానుఫ్యాక్చరింగ్ ప్రాజెక్ట్ వల్ల చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. దేశంలోనే ఇది.. పెద్ద రైల్వే మానుఫ్యాక్చరింగ్ యూనిట్ అని.. వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారవుతాయని మంత్రి వెల్లడించారు. 2026 నాటికి కాజీపేటలో రైల్వే కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభం అవుతుందని.. కాజీపేట నుంచి త్వరలోనే

మిగతా 2 లో..

- సరికొత్త టెక్నాలజీతో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు
- 2026లో కాజీపేటలో ఉత్పత్తి ప్రారంభిస్తాం
- 40 సంవత్సరాల ప్రజల కల సాకారం
- ఈ ఘనత ప్రధాని మోదీకే దక్కుతుంది
- 2026 నాటికి కాజీపేటలో రైల్వేకోచ్‌ల ఉత్పత్తి
- 750 కోట్లతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్
- శరవేగంగా సాగుతున్న కోచ్ ఫ్యాక్టరీ పనులు
- వందేభారత్ బోగీలు కూడా ఇక్కడే తయారీ
- కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి
- **పనులను పరిశీలించిన అశ్వినీ వైష్ణవ్, కిషన్ రెడ్డి**



## హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా

- బిఆర్ఎస్ నుంచి రావడానికి అనేక కారణాలు
- పదవుల కోసం ఏనాడూ పార్టీ మారలేదు
- అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి అనేకులు కుట్ర
- కొందరు కడుపులో కత్తులు పెట్టుకుని మాట్లాడుతారు
- ఇకనుంచి స్ట్రేట్ ఫైట్.. నో స్ట్రేట్ ఫైట్
- హుజూరాబాద్ కార్యకర్తలతో ఈటల రాజేందర్ వ్యాఖ్యలు



హైదరాబాద్,జూలై19 (సాక్ష్యం): హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా అని బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హుజూరాబాద్ నుంచే అనేక పోరాటాలు

మిగతా 3 లో..


### చిగురుటాకులా వణికిపోయిన

# హైదరాబాద్

### కుండపోత వానకు జనజీవనం అస్తవ్యస్తం

- వర్షం వల్ల తీవ్ర ట్రాఫిక్ జామ్..
- చెరువును తలపిస్తోన్న పలు ప్రాంతాలు
- నైరుతి ప్రభావంతో భారీ వర్షాలకు అవకాశం
- భారీ వర్ష సూచనతో ఆరెంజ్, ఎల్లో అలర్ట్
- దేశవ్యాప్తంగా పలుచోట్ల విస్తారంగా వర్షాలు
- భారీ వర్షాలకు పలు రాష్ట్రాలు అతలాకుతలం
- నాలుగు రోజులపాటు కుండపోతగా వాన
- దక్షిణాది రాష్ట్రాలకు ఐఎండీ హెచ్చరికలు





హైదరాబాద్,జూలై19(సాక్ష్యం): హైదరాబాద్‌లో నిన్న కురిసిన వర్షానికి నగరం చిగురుటాకులా వణికిపోయింది. వర్షం వల్ల తీవ్ర ట్రాఫిక్ జామ్ కూడా అయింది. ఒక్క వర్షానికే నగరం మొత్తం చెరువును తలపిస్తోంది. దీంతో ప్రజలు ఆఫీసులు, స్కూళ్ల నుంచి ఇంటి వెళ్లే క్రమంలో తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. ఆకాశానికి చిల్లు పడిందా అన్నట్లు ఒక్కసారిగా నగరాన్ని వణికించేసింది. ఒకవైపు భారీ వర్షం, మరోవైపు తీవ్రంగా ట్రాఫిక్ నగరవాసులు నిన్న చుక్కలు చూశారు. అయితే, హైదరాబాద్ బోయిన్ పల్లి, మారేడ్‌పల్లిలో 11.5 సెంమీ, ఉప్పల్ 10, బండ్లగూడ 9.9, ముషీరాబాద్ 9 సెంమీ వర్షపాతం నమోదైంది. మధ్యాహ్నం 3 గంటల నుంచి

మిగతా 3 లో..

## నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

- ఓఆర్ఆర్ అవతలికి వేగంగా తరలించాల్సిందే
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్,జూలై19(సాక్ష్యం): ఓఆర్ఆర్ లోపల ఉన్న కాలుష్యకారక పరిశ్రమలన్నిటిని ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆదాయ వనరుల సమీకరణ సమావేశంలో మంత్రులు, కమిటీ– సభ్యులైన ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు పాల్గొన్నారు. పరిశ్రమల తరలింపునకు సంబంధించి విధి విధానాలు,

మిగతా 2 లో..



### సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి

# నీరు లీక్

### గతంలో మరమ్మత్తులు చేసినా కానరాని ఫలితం

నాగార్జునసాగర్,జూలై19(సాక్ష్యం): తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. దీంతో ఆందోళన నెలకొంది. బహుళార్థసాధక ప్రాజెక్టు నాగార్జునసాగర్‌కు ఎగువన ఉన్న శ్రీశైలం నుంచి వస్తున్న భారీ వరదతో సాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తోంది. అయితే, సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా నీరు లీకేజీ కావడంతో ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరికలు చేస్తున్నారు. జలశయానికి భారీగా వరద నీరు వచ్చినప్పుడల్లా స్పిల్‌వే దెబ్బతింటూనే ఉంది. వాస్తవానికి సాగర్ గేట్ల సామర్థం 20 లక్షల క్యూసెక్కులు కాగా, భారీ వరదలతో దెబ్బతిన్నచోట్ల మొదట్లో చిన్న చిన్న మరమ్మతులు చేశారు. 2009లో భారీగా వరద పోటెత్తినప్పుడు స్పిల్‌వే దెబ్బతింది. దీంతో 2010–12 లో రూ.40 కోట్లతో మరమ్మతులు చేపట్టారు. అప్పుడు జాతీయ నిర్మాణ సంస్థ (ఎన్ఏసి) సూచించిన మేరకు

మిగతా 2 లో..



# సంపాదకీయం

## మాయమవుతున్న మానవ విలువలు !

మాయమవుతున్నదమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు,అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అ÷-యాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళ్లు..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లి హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే ... మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు... భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు....ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో..తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహ్యత చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు..ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని ... తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు - అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయిరాన్ని దెబ్బ తీస్తుంది.ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యంపైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు- ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగి స్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉదంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు- చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నిప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాం శాలు బోధించాలి. మన కుటంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదేశాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమాజంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.



# బీసీల అభ్యున్నతికి కులగణన

మొదటిపేజీ తరువాయి..

సమర్పించింది. ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణులు సమావేశమయ్యారు. సీఎంతో పాటు- డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు సిఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సాంఘీక సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ఈ.శ్రీధర్, గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఏ. శరత్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వర్కింగ్ గ్రూప్ ఛైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కంచె అయిలయ్య, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, ప్రొఫెసర్ హిమాన్షు, డా. సుఖదేవ్ తొరాట్, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భూక్య, ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి, ప్రొఫెసర్ జీన్ డ్రెజ్, ప్రొఫెసర్ థామస్ పికెట్టి, ప్రవీణ్ చక్రవర్తి, సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి ఈ సందర్భంగా తమ నివేదికను అందించారు. ఈ సర్వే సైంటిఫిక్ అని నిరూపిత మైందని, తెలంగాణ నిర్వహించిన సర్వే చరిత్రాత్మకమని, దేశానికి రోల్ మోడల్ గా మారుతుందని నిపుణుల కమిటీ- అభిప్రాయపడింది. నిపుణుల కమిటీ- సమర్పించిన నివేదికలోని అంశాలను, సూచనలను కేబినెట్ లో చర్చించి ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటు-ంది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. మొదటి దశలో 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు- రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. రాష్ట్రంలో ఉన్న మొత్తం జనాభాకు చెందిన సమాచారం సేకరించేందుకు ప్రతి జిల్లాలో ప్రతి 150 కుటుంబాలను ఒక బ్లాక్ గా ఎంచుకుంది. ఒక్కో బ్లాక్ కు ఒక ఎన్యుమరేటర్ను, ప్రతి 10 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ను నియమించింది.రాష్ట్రవ్యాప్తంగా 1,03,889 మంది ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్లతో శాస్త్రీయంగా సర్వే చేయించింది. మొదటి విడతలో రాష్ట్రంలో రాష్ట్రంలో 96.9 శాతం కుటు-ంబాలను సర్వే చేసి ఆయా కుటుంబాల వివరాలను 36 రోజుల్లో డేటా ఎంట్రీ- చేయించింది. మొదటి దశలో హౌస్ లిస్టింగ్ చేసిన కుటు-ంబాలు కొన్ని వేర్వేరు కారణాలతో సర్వేలో తమ వివరాలు నమోదు చేయకపోవటంతో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు రెండో విడతలో వివరాల నమోదుకు అవకాశం కల్పించింది. మీ సేవా కేంద్రాలు, జీహెచ్ఎంసీ, ఎంపీడీవో ఆఫీసులు, వెబ్సైట్ ద్వారా తమ వివరాలకు నమోదు చేయించింది. ఈ సర్వే వివరాల నివేదికను ప్రభుత్వం అసెంబ్లీకి సమర్పించింది. సర్వే ఫలితాలను అధ్యయనం చేసి విధాన నిర్ణయాలను రూపొందించేందుకు వీలుగా సర్వే డేటాను విశ్లేషించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలో 11 మంది సభ్యులతో స్వతంత్ర నిపుణుల వర్కింగ్ గ్రూప్ను ఏర్పాటు చేసింది. సర్వే ఫలితాలను విశ్లేషించి వివరణాత్మక నివేదికను అప్పగించే బాధ్యతను ఈ నిపుణుల కమిటీకి అప్పగించింది. వివిధ దఫాలుగా సమావేశాలు జరిపిన కమిటీ- డేటాను సేకరించిన పద్ధతి నిశితంగా ఉందని గుర్తించింది. ప్రభుత్వ విధానాల రూపకల్పనతో పాటు- ఇప్పుడు అమల్లో ఉన్న విధానాలను మెరుగుపరిచేందుకు, సామాజిక న్యాయం, సామాజిక సాధికారత మరియు వెనుకబడిన బలహీనవర్గాల వర్గాల అభ్యున్నతిని మెరుగుపరిచేందుకు సహాయపడుతుందని సూచించింది.

# దేశానికి తలమానికంగా కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ



మొదటిపేజీ తరువాయి..

150 లోకోమోటివ్‌లు కూడా ఎగుమతి అవుతాయని కేంద్రమంత్రి చెప్పారు. త్వరలోనే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని రైల్వే మంత్రి చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో భారతీయ రైల్వేలు పురోగమిస్తున్నాయని మంత్రి వెల్లడించారు. కాజీపేటలో 750 కోట్ల రూపాయలతో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. పనుల పరిశీలన నిమిత్తం శనివారం కేంద్రమంత్రులు యూనిట్‌ను సందర్శించారు. తెలంగాణలో ఇదో పెద్ద ప్రాజెక్టు అని చెప్పిన కేంద్రమంత్రి.. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు. అనంతరం అశ్విని వైష్ణవ్ మీడియాతో మాట్లాడుతూ..కాజీపేటలో మెగా రైల్వే కోచ్ ఫ్యాక్టరీని కేంద్రం నిర్మిస్తోందని..పనులు వేగంగా సాగుతున్నా యని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని.. ఆ కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రైల్వే మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ పనులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి ఆయన పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులు కేంద్ర మంత్రులకు వివరించారు.

భవిష్యత్తులో కాజీపేట ఫ్యాక్టరీలో మెట్రో కోచ్‌లు కూడా తయావుతాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. వరంగల్ ప్రజల కోరికను ప్రధాని నరేంద్ర మోదీ నెరవేర్చారని రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. కాజీపేట రైల్వేకోచ్ పరిశ్రమ అనేది వరంగల్ జిల్లా ప్రజల చిరకాల వాంఛ అని అన్నారు. కాజీపేట రైల్వే కోచ్ పరిశ్రమ అనేది 40 ఏళ్ల పోరాటమని, పివి నరసింహారావు కూడా కాజీపేట రైల్వేకోచ్ ఫ్యాక్టరీ కోసం ప్రయత్నించారని కిషన్ రెడ్డి అన్నారు. రైల్వే వ్యాగన్లు, కోచ్ లు, ఇంజిన్ల తయారీ పరిశ్రమను కాజీపేటకు ప్రధాని మంజూరు చేశారని, మోడీ ఏదైనా మాట ఇస్తే.. తప్పకుండా నెరవేరుస్తారని పేర్కొన్నారు.మోడీ గ్యారెంటీకి ప్రతిరూపమే కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అని కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని స్వయంగా భూమిపూజ చేశారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీతో 3 వేల మందికి నేరుగా ఉపాధి కల్పిస్తామని, తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను ఆధునికరిస్తున్నాం అని తెలియజేశారు. వరంగల్ కు ఎయిర్ పోర్టు కూడా ఇప్పటికే రావాల్సి ఉ ందని, ఎయిర్ పోర్టుకు భూములివ్వాలని గతంలో మాజీ సిఎం కెసిఆర్ ను కోరామని చెప్పారు. భూసేకరణ గురించి ఈ ప్రభుత్వాన్ని కూడా అడుగుతున్నామని, ఎంత త్వరగా భూములిస్తే.. అంత త్వరగా ఎయిర్ పోర్టు పూర్తవుతుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాజీపేట మానుఫ్యాక్చరింగ్ యూనిట్ తెలంగాణ ప్రజల చాలా ఏళ్ల కల అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.



# సాగర్ క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీక్

మొదటిపేజీ తరువాయి..

కాంక్రీట్ మిక్స్‌డ్ డిజైన్ ప్రకారం సిలికా ప్యూమ్, స్టీల్‌వైర్ ఫైబర్‌తో గుంతలను పూడ్చారు. ఆ ప్రాంతాల్లో ఎక్కడో ఒకచోట మినహాయిస్తే స్పిల్‌వే ఇంతవరకూ దెబ్బతినలేదు. మళ్లీ కొత్త ప్రాంతాల్లో గుంతలు పడినచోట అదే పద్ధతిలో మరమ్మతులు చేస్తే డ్యామ్‌కు భద్రత చేకూరుతుంది. 2012 లో స్పిల్‌వే భారీగా దెబ్బతింది. డ్యాం స్పిల్‌వేకు ఎం 60 కాంక్రీట్ వాడినప్పటికీ ఫలితం లేకపోయింది. ఏటా మరమ్మతులు చేస్తున్న పరిస్థితులు మెరుగుపడటం లేదు. ఆ తర్వాత 2013, 2020, 2021 సంవత్సరాల్లో వచ్చిన వరదలకు స్పిల్‌వేపై సుమారు 30 మీటర్ల లోపు భారీగుంతలు ఏర్పడ్డాయి. స్పిల్ వే మరమ్మతులకు నిధులు విడుదల చేయాలని ఇంజనీర్లు పలుమార్లు అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలకు నివేదికలు పంపించారు.గుంతల పరిమాణం పెరగడంతో రాష్ట్ర ప్రభుత్వం 2022లో రూ.20 కోట్లు- మంజూరు చేసింది. నాగార్జునసాగర్ జలాశయానికి రోజుకు 5 నుంచి 7 లక్షల క్యూసెక్కుల మేర నీరు రావడంతో అధికారులు అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేశారు.


కోట్లాది రూపాయలు వెచ్చించి సాగర్‌కు ఏటా మరమ్మతులు చేస్తున్నా పరిస్థితులు మెరుగుపడటం లేదు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు స్పిల్ వే మరమ్మతు పనులకు సంబంధించి రూపకల్పనలో భాగంగా రూ.20 కోట్ల వ్యయంతో 2023 మార్చిలో మొదటి దశ పనులు ప్రారంభించి చివరి దశ పనులు 2023 అక్టోబర్‌లో పూర్తి చేశారు. అయితే ఈ పనులను చేపట్టిన స్వప్న కంస్ట్రక్షన్ గ్రూప్ కంపెనీ గతంలో ప్రాజెక్టు క్రస్ట్ గేట్ల నుంచి నీటి విడుదల ద్వారా వరద ఉధృతికి ఏర్పడిన సుమారు 10 అడుగుల లోతు గుంతలను ఆధునిక పద్ధతుల ద్వారా పూడ్చామని, రాబోయే వరద ఉధృతికి ఈ భారీ గుంతలకు వేసిన కాంక్రీట్ చెదిరిపోకుండా ఉ ండడానికి విదేశాల నుంచి ప్రత్యేకంగా తెప్పించిన 'ఎం 60 గ్రేడ్ సిలికాన్ ఫైబర్ రీ ఇన్ఫోర్స్ డ్ కాంక్రీట్'ను ఉపయోగించామని తెలిపారు. గుత్తేదార్లు చేపట్టిన మరమ్మతుల్లో నాణ్యత లేకపోవడంతో వరదల్లో మళ్లీ గుంతలు ఏర్పడ్డాయి. నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది. గుత్తేదార్లు నిర్మాణంలో నాణ్యత లోపాలు సాగునీటి ప్రాజెక్టుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రతి ఏటా ప్రవాహ ఉధృతికి అవి పెద్దవై పోతున్నాయి. వీటిని ఉపేక్షిస్తే సాగర్ భద్రతకు ముప్పు అని ఇంజినీర్లు చెబుతున్నారు. తాజాగా ప్రాజెక్టులోని నాలుగు క్రస్ట్ గేట్ల నుంచి నీరు లీకవుతోంది. సాగర్ ప్రాజెక్టుకు మొత్తం 26 క్రస్ట్ గేట్లు- ఉ న్నాయి. వాటిలో 8, 23, 24, 25వ నంబర్ క్రస్ట్ గేట్ల నుంచి వరద బయటకు వస్తోంది. నాలుగు గేట్లకు రబ్బర్ సీల్ నీరు కిందికి వెళ్తోంది. ఇలా ప్రతిరోజూ 70 క్యూసెక్కుల నీరు లీకవుతున్నట్లు- తెలుస్తోంది. అయితే మేలోనే ఆ గేట్లకు అధికారులు మరమ్మతులు చేశారు. అయినప్పటికీ నీరు లీకవుతుండటం పట్ల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# నగరంలోని కాలుష్యకారక పరిశ్రమల తరలింపు

మొదటిపేజీ తరువాయి..

తరలింపు కేలండర్ ను రూపొందించాలని, తరలింపు ప్రక్రియకు తుది గడువును ఖరారు చేయాలని సబ్ కమిటీ- సభ్యులు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఉ న్న రాజీవ్ స్వగృహ పథకం కింద వివిధ దశల్లో ఉ న్న ఇల్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఉన్న ఖాళీ స్థలాల విక్రయాలకు సంబంధించి సమావేశంలో సమీక్ష నిర్వహించారు. హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో కొనసాగే బహిరంగ వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సబ్ కమిటీ- సభ్యులు సూచించారు.సామాన్యులు, మధ్య తరగతి వర్గాలకు ఇల్లు అందుబాటులో ఉండేలా హౌసింగ్ బోర్డు అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. గత నెల రోజుల వ్యవధిలో వివిధ శాఖల ఆదాయాల పెరుగుదలపై ఆయా శాఖలో ఉన్న అధికారులు సమావేశంలో నివేదిక సమర్పించారు. కమర్షియల్ టాక్స్ శాఖలో 1.8 శాతం, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ శాఖలో 3.6 శాతం, గనుల శాఖలో 7శాతం ఆదాయం పెరుగుదల ఉన్నట్టు- అధికారులు మంత్రులకు నివేదించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రదీప్ కుమార్ సుల్తానియా, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్, గనుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, మెట్రోపాలిటన్ ఏరియా నగర అభివృద్ధి శాఖ సెక్రటరీ,ఇలంబర్తి, హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్, గనుల శాఖ కమిషనర్ శశాంక, కలెక్టర్లు హరిచందన, నారాయణరెడ్డి, టిజిటిడిసి మేనేజింగ్ డైరెక్టర్ వల్లూరు క్రాంతి, డిప్యూటీ- సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# హైకోర్టు సీజేగా జస్టిస్ ఆపరేశ్ కుమార్ ప్రమాణం

మొదటిపేజీ తరువాయి..

జస్టిస్ సుజయ్ పాల్ కోల్ కతా హైకోర్టుకు బదిలీ అయ్యారు. జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ 1965 జులై 7న జన్మించారు. ఆయన ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్ బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు ఉత్తర ప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా పని చేశారు. 2001 లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012 జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ- ఎగ్జిక్యూటివ్ చైర్మన్ గా 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పని చేశారు. 2023 ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు సీజేగా పదోన్నది పొందగా తాజాగా ఆయనను తెలంగాణ హైకోర్టుకు సీజేగా నియమిస్తూ కొలీజియం సిఫార్సు చేసింది. ఈ సిఫార్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించారు.

## భారత్, పాక్ వార్‌లో కూలిన 5 జెట్లు


మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. ఇప్పటికే పలుమార్లు ఇవే వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ యుద్ధ విరమణ విషయంలో స్పష్టత వచ్చాక కూడా అదే వ్యాఖ్యలు మళ్లీ చేస్తున్నారు. 'మేం చాలా యుద్ధాలను ఆపాం. అవి చిన్నవేం కావు. ఇండియా పాకిస్థాన్ మధ్య కొనసాగుతున్న ఘర్షణ కూడా చాలా తీవ్రమైంది. ఆ సమయంలో విమానాలను కూల్చివేశారు. ఐదు జెట్‌లు కూలిపోయాయని నేను అనుకుంటున్నా. ఇవి అణ్వాయుధ సామర్థ్యం గల దేశాలు. ఒకదానిపై ఒకటి దాడులు చేస్తున్నాయి. ఇది ఒక కొత్త రకం యుద్ధంలా అనిపించింది. మీరు ఇటీవల ఇరాన్‌లో ఏం జరిగిందో చూశారు కదా. మేం వాళ్ల అణ్వాయుధ సామర్థ్యాన్ని పూర్తిగా ధ్వంసం చేశాం. కానీ భారత్-పాక్ మధ్య తలెత్తిన ఘర్షణ తీవ్రంగా మారుతూ వస్తోంది. ఇరుదేశాలు పరస్పరం దాడులు చేసుకుంటూ ఉన్నారు. అయితే మేం ట్రేడ్ ద్వారా సమస్యను పరిష్కరించగలిగాం. మేం స్పష్టంగా చెప్పాం. మీరు ట్రేడ్ ఒప్పందం కావాలనుకుంటే, ఆయుధాలు (అణ్వాయుధాలు కూడా) ప్రయోగించడాన్ని ఆపాలి. ఎందుకంటే మీరు ఇద్దరూ అణ్వాయుధ సామర్థ్యం గల దేశాలు' అని ట్రంప్ తెలిపారు.పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్- పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతను తానే ఆపినట్లు జులై 14న ట్రంప్ అన్నారు. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్టేతో జరిగిన సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'మేం యుద్ధాలను పరిష్కారించడంలో చాలా విజయవంతం అయ్యాం. భారత్ పాకిస్థాన్ విషయానికొస్తే మరో వారం ఆలస్యం అయితే అణ్వాయుధ యుద్ధం జరిగేది. పరిస్థితులు చాలా దారుణంగా మారేది. అలా జరగకుండా ట్రేడ్ డీల్ ఉపయోగించాం. ఈ సమస్యను పరిష్కరించకపోతే ట్రేడ్ గురించి మీతో మాట్లాడబోమని చెప్పా. చివరకు వాళ్లు కాల్పుల విరమణకు వచ్చారు' అని ట్రంప్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత మే 10న ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి. ట్రంప్ వాదనను భారత్ మొదటి నుంచి వ్యతిరేకిస్తోంది. రెండు దేశాల సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్స్ (డీజీఎంఓ) మధ్య నేరుగా జరిగిన చర్చల ద్వారానే ఈ విరమణ ఒప్పందం జరిగినట్లు స్పష్టం చేస్తోంది. గత వారం ట్రంప్‌తో జరిగిన 35 నిమిషాల ఫోన్ సంభాషణలో కూడా ప్రధాని నరేంద్ర మోదీ ఇదే విషయాన్ని చెప్పారు. భారత్ ఎప్పుడూ మధ్యవర్తిత్వాన్ని అంగీకరించలేదని, భవిష్యత్తులో కూడా అంగీకరించబోదని నొక్కి చెప్పారు.

## తిరుమల శ్రీవాణి తరహాలో గరుడ టిక్కెట్

మొదటిపేజీ తరువాయి..

అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నామని యాదగిరిగుట్ట ఆలయ ఈవో వెంకట్రావు వెల్లడించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. లక్ష్మీ నరసింహ స్వామి భక్తులు త్వరగా స్వామి వారిని దర్శనం చేసుకోవడం కోసం గరుడ టికెట్ ను తీసుకొస్తామని.. ఈ టికెట్ ధర రూ.5 వేలు ఉ ంటుందని తెలిపారు. గరుడ టికెట్‌పై ఒక భక్తుడికి ఉదయం సుప్రభాతం నుంచి రాత్రి స్వామి వారి పవళింపు సేవ వరకు ఏ సమయంలోనైనా సాధారణ భక్తులకు అంతరాయం కలగకుండా దర్శనం కల్పిస్తామని చెప్పారు. అలాగే ఐదు లడ్డులు, కిలో పులిహోర అందించి అర్చకులతో ఆశీర్వచనం ఇప్పిస్తామన్నారు. అలాగే, యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ భక్తుల్లో ఆధ్యాత్మికత పెంపొందించడానికి హిందు ధర్మ వ్యాప్తి కోసం త్వరలోనే వైటీడీ పబ్లికేషన్స్ ద్వారా యాదగిరి ఆధ్యాత్మిక మాసపత్రికను అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. మాసపత్రిక మొదటగా తెలుగులో తీసుకువస్తామని, రానున్న రోజుల్లో మిగితా భాషలకు విస్తరిస్తామని చెప్పారు. యాదగిరిగుట్టలో ప్రతి సంవత్సరం రూ.3 నుంచి 4 కోట్లు విద్యుత్ చార్జీ అవుతున్న నేపథ్యంలో ఆలయంలో గ్రీన్ ఎనర్జీ కాన్సెప్ట్‌ని డెవలప్ చేస్తున్నామని తెలిపారు. ఇందుకు నాలుగు మెగా వాట్ల బ్యాటరీ ఎనర్జీ, సోలార్ సిస్టమ్‌ను తీసుకువస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో యాదగిరి టీవీ ఛానల్ పెట్టాలనే ఆలోచలో ఉ న్నామని తెలిపారు.



## హుజూరాబాద్ అనేక త్యాగాలకు అడ్డా

మొదటిపేజీ తరువాయి..


చేశామన్నారు. కొందరు సామాజిక మధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. భారత రాష్ట్ర సమితి నుంచి బయటికి రావడానికి అనేక కారణాలు ఉన్నాయని చెప్పారు. తాను పదవుల కోసం పార్టీ మారలేదని చెప్పారు. హైదరాబాద్‌లోని శామీర్‌పేటలో హుజూరాబాద్ భాజపా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్‌కు నా నిర్ణయాలు మొహమాటం లేకుండా చెప్పాను. గతంలో హుజూరాబాద్ ఉపఎన్నికల్లో ప్రజల ఆత్మగౌరవం గెలిచింది. నేను అధికారంలో ఉన్నా.. ప్రతిపక్షంలో ఉన్నా.. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశా. గతంలో హుజూరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో నా ఓటమికి చాలా మంది కుట్రలు చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నా అడుగు పడని గ్రామాలు లేవు. నేను పోరాటాలు చేస్తే కరీంనగర్ ప్రజలు అండగా ఉండేవారు. హుజూరాబాద్ గడ్డలో ప్రతి గ్రామంలోని వార్డు సభ్యుడిని గెలిపిస్తామని ఈటల తెలిపారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, వారిని కడుపులో పెట్టుకుని కాపాడు కుంటానని అన్నారు. ఇదే సందర్భంలో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌కి పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. హుజురాబాద్‌లో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శామీర్‌పేట్‌లోని ఈటెల రాజేందర్ ఇంటికి శనివారం కార్యకర్తలు భారీగా చేరుకున్నారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి రాజేందర్ మాట్లాడారు. హుజురాబాద్ తెలంగాణ ప్రతీకకు అడ్డా అని ఉద్ఘాటించారు. ఇక నుంచి అక్కడ స్టేట్ ఫైట్ ఉంటుందని.. స్ట్రీట్ ఫైట్ మాత్రం ఉండదని స్పష్టం చేశారు. రాజకీయాల్లో అవమానాలు, అవహేళనలను దాటి తాను ముందుకు వచ్చానని చెప్పుకొచ్చారు. అప్పుడు కేసీఆర్ తన విషయంలో చేసింది అదేనని గుర్తుచేశారు. అయినా హుజురాబాద్ బిడ్డలు తనను కాపాడుకున్నారని ఉద్ఘాటించారు. తాను అలాగే వారిని కాపాడుకుంటానని మాటిచ్చారు. దక్షిణ



భారతదేశంలో తన నియోజకవర్గానికి నేరుగా వచ్చి ప్రధానమంత్రి నరేంద్రమోదీ సమావేశం పెట్టారని ఎంపీ ఈటెల రాజేందర్ గుర్తుచేశారు. శత్రువుతో కొట్లాడవచ్చు కానీ కడుపులో కత్తులు పెట్టుకొనే వారితో పోరాటం చేయలేమని విమర్శించారు. భారతీయ జనతా పార్టీలో అన్నిరకాల అంశాలని పరిగణనలోకి తీసుకుంటారనే ఈ పార్టీలో చేరానని చెప్పుకొచ్చారు. తెలంగాణలో తాను తొక్కని ఇంటి గడప లేదని.. తనకు తెలియని వారు లేరని... బీసీ బిడ్డగా తాను మంత్రి పదవులు పొందానని గుర్తుచేశారు. వీరుడు ఎక్కడ భయపడడు. హుజురాబాద్ గడ్డ మీద తన ప్రతి అనుచరుడు ఉంటారని వెల్లడించారు. తన సర్పంచులు, ఎంపీటీసీలు, తన వార్డ్ మెంబర్లు కూడా ఉంటారని తెలిపారు. దేశ ప్రధాని వ్యక్తుల కోసం కాకుండా వ్యవస్థ నిర్మాణం కోసం పని చేస్తున్నారని చెప్పారు. మనమంతా దేశ ధర్మం కోసం కట్టుబడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాజకీయాల్లో కొంతమంది ఉంటారని.. ఇతరులను ఎదగనివ్వకుండా చేయడమే వాళ్ల పని విమర్శించారు. కచ్చితంగా హుజురాబాద్ వస్తా.. మీ వెంట ఉంటానని హామీ ఇచ్చారు. తనను ఏడుసార్లు గెలిపించారని... ఎవరికీ భయపడేది లేదని రాజేందర్ స్పష్టం చేశారు. రాజకీయాల్లో చిన్న మనస్కులు, కురుస మనస్తత్వం ఉన్న వాళ్లు ఉంటారని తెలిపారు. వాళ్లు కడుపులో కత్తులు పెట్టుకొని ఉంటారుని.. అలాంటిది వారితో యుద్ధం చేయడం కష్టమే కానీ ఎదురెళ్లి నిలబడాలని చెప్పుకొచ్చారు. ఇక నుంచి హుజురాబాద్‌లో ప్రతి మండలానికి ఒక కార్యాలయం ఉంటుందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ,కేసీఆర్ లాంటి వాళ్లతో తాను కొట్లాడానని గుర్తుచేశారు. సముద్రంలో తుఫాన్ వచ్చే ముందు సైలెంట్‌గా ఉంటదని చెప్పుకొచ్చారు. తన లాంటి వాళ్లు మాట్లాడితే సమాజం రియాక్ట్ అవుతుందని.. తాను ప్రజల నుంచి వచ్చిన వాడినని, ప్రజలే తనకు న్యాయ నిర్ణేతలని ఈటెల స్పష్టం చేశారు.

## నీలగిరి కొండల్ల అరుదైన నల్ల చిరుత ప్రత్యక్షం

చెన్నై,జూలై19(సాక్ష్యం): తమిళనాడులోని నీలగిరి కొండల్లో అరుదైన నల్ల చిరుత ప్రత్యక్షం అయింది. రెండు సాధారణ చిరుతలతో పాటు– నల్ల చిరుత కనిపించింది. వాటితో కలిసి తాపీగా నడుచుకుంటూ వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డ్ అయ్యాయి. తమిళనాడు రాష్ట్రం నీలగిరి అడవుల్లో ఓ రహదారిపై రెండు చిరుతలతో కలిసి బ్లాక్ పాంథర్ వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి.



రహదారిపై దర్జాగా నైట్ వాక్ చేస్తూ వెళ్లాయి. నల్ల చిరుతకు బాడీ గార్డులుగా మరో రెండు సాధారణ చిరుతలు వెళ్లడం కనిపించాయి. ప్రపంచంలో పలు దేశాల్లో మాత్రమే నల్ల చిరుత అరుదుగా దర్శనమిస్తోంది. అంతేకాకుండా సాధారణ చిరుతలు, నల్ల చిరుతల మధ్య తీవ్రమైన వైరం ఉంటు–ంది. అలాంటిది సాధారణ చిరుతలతో కలిసి నల్ల చిరుత కలిసి నడవం వన్యప్రాణుల సంరక్షణ నిపుణులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## చిగురుటాకులా వణికిపోయిన
# హైదరాబాద్

మొదటిపేజీ తరువాయి..

ప్రారంభమైంది. సాయంత్రం 7 గంటల వరకు వర్షం పడింది. దీంతో ఎక్కడికక్కడ నిలిచిపోయింది. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రహదారులు జలమయం అయ్యాయి. జవహర్‌నగర్‌లో రోడ్లపై భారీగా వరద ప్రవహిస్తోంది. శ్రీవేంకటేశ్వర కాలనీని వరద నీరు ముంచెత్తింది. దీంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు వెళ్లలేక ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో మరోసారి కుండపోతగా వర్షం కురిసింది. జీడిమెట్ల, కొంపల్లి, సుచిత్ర, బాలానగర్, బోయినపల్లి, ఆల్వాల్, మల్కాజ్‌గిరి, మౌలాలి, బేగంపేట్, మలక్‌పేట్, చార్మినార్, ముషీరాబాద్, అబిడ్స్, కోటి, హిమాయత్ నగర్, కాచిగూడ, లక్డీకాపూల్, ఖైరతాబాద్, అమీర్ పేట్, అశోక్ నగర్, సికింద్రాబాద్, ఉప్పల్, ముషీరాబాద్, బంజారాహిల్స్, ఓయూ, తార్నాక, నాచారం, మల్లాపూర్, హబ్సిగూడ, కొత్తపేట, హయత్ నగర్, వనస్థలిపురం, ఎల్‌బీ నగర్, దిల్‌సుఖ్‌నగర్, చంపాపేట, సరూర్‌నగర్, గాజుల రామారం, కుత్బుల్లాపూర్, నిజాంపేట్, మియాపూర్, లింగంపల్లి, బాచుపల్లి, హఫీజ్‌పేట్, ఈసీఐఎల్, కప్రా, నేరేడ్‌మెట్, విద్యానగర్, నల్లకుంట తదితర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. తీవ్ర వర్షం కారణంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. ఆఫీసు నుంచి ఇళ్లకు వెళ్లే –టైమ్ కావడంతో పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు–న్నారు. రానున్న రెండు గంటల్లో నగరంలో పలు చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కురిసే అవకాశముందని ఏఐఈ పేర్కొంది. ప్రజలు ఇళ్ల నుంచి బయటకురాకూడదని.. ముఖ్యంగా వరదనీటితో నిండిన ప్రాంతాల్లో తిరగకూడదని హెచ్చరించింది. వర్షాల కారణంగా ఏమైన సమస్యలు తలెత్తితే వెంటనే 040–29555500, 9000113667 టోల్ ఫ్రీ నెంబర్లు కాల్ చేయాలని సూచించింది. హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, వికారాబాద్, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలకు భారీ వర్ష సూచనతో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆదిలాబాద్, మంచిర్యాల,నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, పెద్దపల్లి రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట జిల్లాలలో తేలికపాటి నుంచి ఉరుములతో కూడిన వర్షాలు వచ్చే అవకాశం వుంది. గంటకు 40 కి.మీ వేగంతో గాలులతో ఉరుములతో కూడిన వర్షాలు కురవనున్నాయి. నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. నేడు తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాలలో ఆదివారం సైతం అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది.



దేశంలోని వివిధ రాష్ట్రాలను భారీ వర్షాలు వణికిస్తున్నాయి. గత 24 గంటల్లో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలోని పలు ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురిశాయి. కొన్ని చోట్ల 21 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. రాజస్థాన్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాల్లో పలుచోట్ల 7 నుంచి 20 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. మిజోరం, అసోం, అరుణాచల్ ప్రదేశ్, గోవా, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో పలుచోట్ల 7 నుంచి 11 సెంటీమీటర్ల వర్షం కురిసింది. భారీ వర్షానికి రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ఉన్న జవహర్‌లాల్ నెహ్రూ ఆస్పత్రిలోకి వరదనీరు ప్రవేశించింది. వర్షాల కారణంగా బిహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో గంగా, దాని ఉప నదుల నీటిమట్టాలు వేగంగా పెరుగుతున్నాయి. ఉత్తర ప్రదేశ్‌లోని బలియాలో గంగానది నీటిమట్టం ప్రమాదకర స్థాయిని మించిపోయింది. వర్షాల కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లోని 250కిపైగా రోడ్లు మూతపడ్డాయి. ఈ నేపథ్యంలో కిన్నౌర్ మీదుగా కైలాసానికి వెళ్తున్న యాత్రికులను శుక్రవారం రోజు తాత్కాలికంగా ఆపేశారు. వర్షాలు తగ్గాక దాదాపు 260 మంది యాత్రికులను కైలాస యాత్ర కోసం అధికారులు అనుమతించనున్నారు. కిన్నౌర్ కైలాశ్ అనే పర్వతంపైకి యాత్రికులు వెళ్తారు. దాన్నే ఆ రాష్ట్రంలో కైలాశ్ యాత్ర అని పిలుస్తారు.బిహార్‌లో ఖగరియా, ముజఫర్ పుర్, భాగల్‌పుర్‌లలోని కోసి, బాగ్మతి, కున్ కున్, బుర్హి గండక్ నదుల నీటిమట్టాలు బాగా పెరిగాయి. దీంతో వాటి పరిసర ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉంది. బిహార్‌లో గత 48 గంటల్లో పిడుగుపాటు బారినపడి 34 మంది ప్రాణాలు కోల్పోయారు. నలంద, వైశాలి జిల్లాల్లో ఆరుగురు చొప్పున, షేక్ పురాలో ఐదుగురు, పాట్నా, ఔరంగాబాద్‌లలో ముగ్గురు చొప్పున, నవాదా, మాకా ప్రాంతాల్లో ఇద్దరు చొప్పున చనిపోయారు. ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు బిహార్‌లో వేర్వేరు పిడుగుపాటు ఘటనల్లో 90 మందికిపైగా చనిపోయారు.

రుతు పవనాల ప్రభావంతో దేశవ్యాప్తంగా పలుచోట్ల విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈనేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలకు భారత వాతావరణ విభాగం (ఐఎండీ) కీలక అలర్ట్‌ను జారీ చేసింది. జులై 19 నుంచి 23 వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ప్రత్యేకించి కేరళకు అతి భారీ వర్ష సూచన ఉందని తెలిపింది. జులై 19 నుంచి 20 వరకు ఆ రాష్ట్రంలో గరిష్ఠంగా 21 సెంటీమీటర్ల వర్షపాతం కురవొచ్చని ఐఎండీ అంచనా వేసింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా ప్రాంతం, దక్షిణ కర్ణాటక, లక్షద్వీప్‌లలోనూ అతిభారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నట్లు పేర్కొంది. రాబోయే ఐదు రోజుల పాటు దక్షిణాది రాష్ట్రాల్లోని తీర ప్రాంతాల్లో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ విభాగం తెలిపింది. జులై 20 నుంచి 23 మధ్య మహారాష్ట్ర, గోవాలలో భారీ వర్షాలు కురవొచ్చని అంచనా వేసింది. వరద ముంపునకు గురయ్యే అవకాశమున్న ప్రాంతాల్లో ముందుజాగ్రత్త చర్యలను చేపట్టాలని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఐఎండీ సూచించింది.

## పవర్ లేకపోయేసరికి ఉండలేక పోతున్న కేటీఆర్

### కేటీఆర్‌ను సిరిసిల్లలో తరిమి కొట్టడం ఖాయం
### మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ నేత మైనంపల్లి విమర్శలు

హైదరాబాద్,జూలై19(సాక్ష్యం): పవర్ లేకపోతే కేటీఆర్, బీఆర్ఎస్ నేతలు బతకలేక పోతున్నారని కాంగ్రెస్ నేత మైనంపల్లి హన్మంతరావు దెప్పిపొడిచారు. కేటీఆర్ తన కంటే



జూనియర్, బచ్చాగాడని ఎద్దేవా చేశారు. కేటీఆర్‌ను సిరిసిల్లాలో చెప్పుతో కొట్టే రోజులు వస్తాయని హెచ్చరించారు. కేటీఆర్ తన జీవితంలో ఏనాడూ ముఖ్యమంత్రి కాలేరని విమర్శించారు. శనివారం గాంధీభవన్‌లో మైనంపల్లి హన్మంత రావు మీడియాతో మాట్లాడుతూ కెటిఆర్ తీరుపై మండిపడ్డారు. కేటీఆర్ బాసన్లు తోముకోవాల్సిందేనని ఎద్దేవా చేశారు. మా జోలికి వస్తే మీ బావపై ఎటాక్ చేస్తామని హెచ్చరించారు.ఏం చేయడానికి భారత రాష్ట్ర సమితి పెట్టారని నిలదీశారు. డ్రగ్స్ తీసుకోవడం వల్ల కేటీఆర్ మైండ్ పనిచేయడం లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే కేటీఆర్, హరీష్‌రావు ఇళ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. బావ, బామ్మర్దుల బట్టలు విప్పుతానని మైనంపల్లి హన్మంతరావు వార్నింగ్ ఇచ్చారు. కేటీఆర్ రెడ్‌బుక్ పెట్టుకొని ఏం చేస్తారని ప్రశ్నించారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను కేటీఆర్ బద్నాం చేశారని విమర్శించారు. సెటిలర్స్‌ను కాపుడుకుంటానని కేసీఆర్ అనలేదా అని ప్రశ్నించారు. గ్రేటర్‌లో బీఆర్ఎస్‌కి 24 సీట్లు ఇచ్చిన సెటిలర్స్‌పై కేటీఆర్‌కి అంత కోపం ఎందుకని నిలదీశారు. లోకల్, నాన్ లోకల్ అనే ఫీలింగ్ ఎందుకు తెస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కేటీ–ఆర్ షాడో ముఖ్యమంత్రిగా పనిచేశారని ఆరోపించారు. కేటీ–ఆర్ ది నరం లేని నాలుక అని ఆక్షేపించారు. జర్నలిస్ట్ స్వేచ్ఛ చనిపోవడానికి కారణం కేటీఆర్. ఆయన ప్రవర్తనలో మార్పు లేదు.. ఇప్పటికీ అలాగే మాట్లాడుతున్నాడు. కేటీఆర్ అరాచకాలపై పుస్తకం రాస్తాను. గడపగడపకి నేను రాసే పుస్తకాన్ని ఇచ్చే బాధ్యత నాదే. భార్య, భర్తలను కేటీఆర్ విడదీశాడని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. లా అండ్ ఆర్డర్ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్‌కి లేదు. ఏపీలో వైసీపీ నేతలు భయపడి విదేశాలకు, వేరే రాష్ట్రాలకు పారిపోయారు. మూసీ చుట్టూ ఉన్న అక్రమ ఇళ్లు కూలగొడుతాం.. అడ్డు రావద్దని కేటీ–ఆర్ చెప్పాడు. పైసలు తీసుకొని పదవులు ఇస్తామని బీఆర్ఎస్ నాయకులు మోసం చేశారు. కేటీ–ఆర్ జైలు ఊచలు లెక్కపెట్టే రోజులు వస్తాయి. హరీష్‌రావు, కేటీ–ఆర్‌లను అరెస్ట్ చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఎందుకు ఆలస్యం చేస్తున్నారో అర్థం కావట్లేదు. కేటీఆర్‌కి ఆయన భాషలో చెబితేనే అర్థం అవుతుంది. కాంగ్రెస్ హై కమాండ్ పిలుపునిస్తే లక్షలాది మంది శ్రేణులు రోడ్లపైకి వస్తారని మైనంపల్లి హన్మంతరావు హెచ్చరించారు.

## సిపిఐ నేత చందు కేసులో పురోగతి

### రియల్ గొడవలతోనే హత్య జరిగింది
### మీడియాతో సౌత్ ఈస్ట్‌జోన్ డీసీపీ చైతన్య రెడ్డి

హైదరాబాద్,జూలై19(సాక్ష్యం): సీపీఐ నేత కేతావత్ చందునాయక్ హత్య కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఈ ఘటనలో ఐదుగురిని అరెస్ట్ చేశారు. రియల్ గొడవలతో తనను వెన్నంటి ఉన్న వ్యక్తి ఈ హత్యకు పాల్పడ్డట్లు గుర్తించారు. ఈనెల 15న మలక్‌పేట పరిధిలోని శాలివాహననగర్ పార్కులో చందునాయక్‌ను దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఐదుగురిని ఇవాళ అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సౌత్ ఈస్ట్‌జోన్ డీసీపీ చైతన్య రెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ నెల 15న మలక్‌పేటలో ఉదయం 7.30 గంటల సమయంలో పార్కు వద్ద చందునాయక్‌పై తుపాకీతో కాల్పులు జరిపారు. కారం చల్లి, కాల్పులు జరిపి నిందితులు పరారయ్యారు. చందునాయక్ సీపీఐ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు. ఈ కేసులో మొత్తం ఆరుగురి ప్రమేయం ఉంది. దొంతి రాజేశ్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తించాం. కాల్పులకు ముందురోజు నిందితులు రెక్కీ



కూడా నిర్వహించారు. చందునాయక్‌కు రాజేశ్‌తో విభేదాలున్నాయి. ఇద్దరూ భూదాన్ భూముల్లో సీపీఐ తరఫున పేదలతో గుడిసెలు వేయించారు. ఆ తర్వాత వారికి పట్టాలు ఇప్పించాలని నిర్ణయించుకున్నారు. రాజేశ్ కూడా తన తరఫున కొందరితో గుడిసెలు వేయించాలని భావించాడు. గుడిసెలు వేయించేందుకు రాజేశ్ 1300 మంది నుంచి డబ్బులు వసూలు చేశాడు. ఈ విషయంలో చందునాయక్, రాజేశ్ మధ్య విభేదాలు తలెత్తాయి. వాళ్లిద్దరూ కలిసి కొన్ని స్థిరాస్తి వివాదాలు కూడా సెటిల్ చేశారు. ఒక బిల్డర్ వద్ద రూ.12 లక్షలు వసూలు చేశారు. సెటిల్‌మెంట్ ద్వారా వచ్చిన డబ్బు ఇవ్వలేదని, పార్టీకి దూరం చేశాడని కూడా రాజేశ్ కోపం పెంచుకున్నాడు. ఈ క్రమంలో చందునాయక్ హత్యకు ఏపీకి చెందిన కొందరు నేరగాళ్లతో ప్లాన్ చేశాడు. రాజేశ్, ఐదుగురు ముఠా సభ్యులు కలిసి మలక్‌పేట పార్కు వద్దకు చేరుకున్నారు. తుపాకులతో పాటు– కారం, కత్తులు కూడా కారులో పెట్టుకొని వచ్చారు. తుపాకులు విఫలమైతే కత్తులతో నరికేయాలని ఏర్పాట్లు–చేసుకున్నారు. కాల్పుల తర్వాత ఉప్పల్ భగాయత్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి కోదాడకు వెళ్లారు. రాత్రి కావలి చెక్‌పోస్టు వద్ద కొందరు నిందితులను పట్టు–కున్నాం. మరికొందరు నిందితులను జనగామ చెక్‌పోస్టు వద్ద అదుపులోకి తీసుకున్నాం. నిందితుల నుంచి 2 నాటు– తుపాకులు, బంగారం, నగదు స్వాధీనం చేసుకున్నమని డీసీపీ వెల్లడించారు.


**ICICI Home Finance** | కార్పొరేట్ ఆఫీస్: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ICICI HFC టవర్, అంధేరి - కుర్లా రోడ్, అంధేరి (ఈస్ట్), ముంబై- 400059, ఇండియా

బ్రాంచ్ ఆఫీస్: మొదటి అంతస్తు, యూనిట్ నం.5, శ్రీధర్స్ కృష్ణ టవర్స్, డి.నం. 26-15-27, ఎఫ్ఎఫ్ 5-6 ఇస్కాన్ సిటీ, నెల్లూరు సిటీ-524004

**[రూల్ 8(6)కి సంబంధించిన నిబంధనను చూడండి] స్థిరాస్తుల అమ్మకపు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 అనుసరించి స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
దిగువ వివరించిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖాగా/ఛార్జ్ చేయబడిందని సాధారణ ప్రజలకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కి దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది, ఐసిఐసిఐ హెూమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి స్వాధీనం చేసుకోవడం జరిగింది, ఇవ్వబడిన సంక్షిప్త వివరాల ప్రకారం, **"ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** అనే వాటిపై విక్రయించబడతాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు/ హామీదారులు/ చట్టపరమైన వారసుల పేరు లోన్ అకౌంట్ నం. | సెక్యూర్డ్ అసెట్(లు)కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్, ఇంకా ఏవైనా | మొత్తం బకాయి | రిజర్వ్ ధర / ఎర్నెస్ట్ మని డిపాజిట్ | ప్రాపర్టీ తనిఖీ తేదీ మరియు సమయం | వేలం తేదీ & సమయం | వేలం తేదీకి ఒక రోజు ముందు | SARFAESI స్టేజి |
|---|---|---|---|---|---|---|---|---|
| (ఎ) | (బి) | (సి) | (డి) | (ఇ) | (ఎఫ్) | (జి) | (హెచ్) | (ఐ) |
| 1. | పూసపాటి శేఖర్‌బాబు (రుణగ్రహీత) పూసపాటి రాణి (సహ-రుణగ్రహీతలు) LAN No. LHNEL00001312384 | కొత్త ఎస్.నం.67, పాత ఎస్.నం.66/1 66/2, తూర్పు ప్లాట్ నం.16 మరియు 17 మనుమసిద్ధి నగర్, ఏరియా నెల్లూరు బిట్ 1 నెల్లూరు-524001 | రూ. 58,17, 626.00 జులై 14, 2025 | రూ. 1,13,71, 500/- / రూ. 11,37, 150/- | ఆగస్టు 13, 2025 ఉ॥ 11:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 20, 2025 మ॥ 02:00 గం॥ల నుండి మ॥ 03:00 గం॥ల వరకు | ఆగస్టు 19, 2025 సా॥ 05:00 గం॥ల లోపు | సింబాలిక్ స్వాధీనం |

ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ వాల్యూట్రస్ట్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (URL Link-https://BidDeal.in) లో నిర్వహించబడుతుంది. తనఖాదారులు/ నోటీసుకు ఆగస్టు 19, 2025 సాయంత్రం 05:00 గంటలలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించడానికి చివరి అవకాశం ఇవ్వబడింది. లేనట్లయితే ఈ సెక్యూర్డ్ అసెట్స్ పై షెడ్యూల్ ప్రకారం విక్రయించబడతాయి.
కాబోయే బిడ్డర్(లు) ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో ఆగస్టు 19, 2025 సా॥ 4:00 గం॥లలోపు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (EMD) RTGS/డిమాండ్ డ్రాఫ్ట్ (DD) (కాలమ్ ఇ ని చూడండి) సమర్పించాలి. కాబోయే బిడ్డర్(లు) తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఫారమ్ & బిడ్ నిబంధనలు మరియు షరతుల ఫారమ్ యొక్క సంతకం కాపీని కూడా ఆర్టికల్ పైన పేర్కొన్న ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ బ్రాంచ్ ఆఫీస్ చిరునామాలో ఆగస్టు 19, 2025న సాయంత్రం 05:00 గంటలలోపు సమర్పించాలి. ఆర్టికల్ పైన పేర్కొన్న బ్రాంచ్ ఆఫీస్ అడ్రస్‌లో చెల్లించవలసిన "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్. - వేలం"కు అనుకూలంగా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ డిమాండ్ డ్రాఫ్ట్ (DD) ఉండాలి.
తనిఖీ, వేలం లేదా టెండర్ల సమర్పణ యొక్క నిబంధనలు మరియు షరతులకు సంబంధించి ఏవైనా మరిన్ని వివరణల కోసం, దయచేసి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ని 9920807300లో సంప్రదించండి.
అధీకృత అధికారికి ఇతర కారణాలను అందించకుండా ఏదైనా లేదా అన్ని బిడ్‌లను తిరస్కరించే హక్కు ఉంది. విక్రయానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి https://www.icicihfc.comని సందర్శించండి.

తేదీ : జులై 20, 2025
ప్రదేశం : నెల్లూరు

**అధీకృత అధికారి, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
CIN Number:- U65922MH1999PLC120106



**FEDBANK** FINANCIAL SERVICES LIMITED — **FEDBANK FINANCIAL SERVICES LTD.** — **స్వాధీనతా ప్రకటన**

**రిజిస్టర్డ్ ఆఫీస్: యూనిట్ నం. 1101, 11వ అంతస్తు, సిగ్నస్, ప్లాట్ నం. 71 ఎ, పోవై, పాస్పోలి, ముంబై 400087**

ఇందుమూలంగా రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత, హామీదారు మరియు సాధారణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12) రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారిగా రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీత(లు): **(1) మెస్సర్స్ శ్రీ రామ సీడ్స్ ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ (రుణగ్రహీత), (2) శ్రీ నోముల మారుతి (సహ-రుణగ్రహీత), (3) నోముల లహరి (సహ-రుణగ్రహీత) (4) నోముల అనంత రెడ్డి** లను నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని 21.02.2025 నాటికి **రూ. 21,39,576.00/- (రూపాయలు ఇరవై ఒక లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల డెబ్బై ఆరు మాత్రమే) లోన్ అకౌంట్** నం. **FEDKNMSTL0503863** క్రింద దానిపై భవిష్యత్తు వడ్డీతో పాటు అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు యాదృచ్ఛిక ఖర్చులు మొదలైనవి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించాల్సిందిగా 21.02.2025న డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది. పైన పేర్కొన్న రుణగ్రహీత, తనఖాదారుడు మరియు సహ-రుణగ్రహీతలు నిర్దిష్ట వ్యవధిలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, **SARFAESI** చట్టంలోని సెక్షన్ 13(4) మరియు 2002లోని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ యొక్క రూల్ 8 కింద తనకు ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, దిగువ సంతకందారు అధీకృత అధికారిగా క్రింద వివరించిన ఆస్తిని **జూలై 18 2025న** సింబాలిక్ స్వాధీనం చేసుకోవడం జరిగింది.
పైన పేర్కొన్న రుణగ్రహీత, తనఖాదారు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారు మరియు సాధారణ ప్రజలు ఈ క్రింది ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఈ క్రింది ఆస్తితో ఏవైనా లావాదేవీలు ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క **21.02.2025** నాటికి **రూ. 21,39,576.00/- (రూపాయలు ఇరవై ఒక లక్షల ముప్పై తొమ్మిది వేల ఐదు వందల డెబ్బై ఆరు మాత్రమే) లోన్ అకౌంట్ నం. FEDKNMSTL0503863** క్రింద దానిపై ఒప్పంద రేటు ప్రకారం అదనపు వడ్డీతో పాటు అన్ని ఖర్చులు మరియు యాదృచ్ఛిక ఖర్చులు మొదలైన ఛార్జీకి లోబడి ఉంటాయి. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, రుణగ్రహీత చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్(8) దృష్టి సారించాల్సిందిగా కోరుతున్నాము.

**షెడ్యూల్ I తనఖా ఆస్తి వివరణ కరీంనగర్ జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ మెట్‌పల్లి క్రింద జగిత్యాల జిల్లా, మెట్‌పల్లి మండలం, సత్తక్కపల్లి జిపి లిమిట్స్ లోపల, సత్తక్కపల్లి హెచ్/ఓ. బండలింగాపూర్ వద్ద ఏరియా విస్తీర్ణం 172.66 చ.గజాలు, గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 784 చ.అడుగులు కలిగిన డోర్ నం.1-75/3/బి ఆర్‌సిసి ఇంటి యొక్క యావత్తు. సరిహద్దుగా: తూర్పు: భీమనవేని మహేష్ యొక్క ఓపెన్ ప్లేస్. పడమర: పెరుమాండ్ల నారాయణ ఓపెన్ ప్లేస్, ఉత్తరం: 15 ఫీట్ వైడ్ రోడ్. దక్షిణం: 4 ఫీట్ వైడ్ రోడ్ మరియు నోముల అనంతరెడ్డి యొక్క ఇల్లు.**

**తేదీ: 20.07.2025. ప్రదేశం: జగిత్యాల** — **సం/- అధీకృత అధికారి - ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**



LIC HFL — LIC HOUSING FINANCE LTD — With you, for your dream home

**ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
**ఫ్లాట్ 201, 2వ అంతస్తు, క్రిషే సఫైర్, ఇమేజ్ హాస్పిటల్ దగ్గర, మాదాపూర్, హైటెక్ సిటీ మెయిన్ రోడ్, హైదరాబాద్ బ్రాంచ్**

**స్వాధీన నోటీసు (నియమం 8(1) కింద స్థిరాస్తి కోసం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (2) మరియు రూల్ 3 కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ హైదరాబాద్‌లోని ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క దిగువ సంతకందారు అధీకృత అధికారిగా ఈ నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోపు వారి పేర్లపై పేర్కొన్న మొత్తాన్ని అదనపు వడ్డీ / ఖర్చులు మొదలైన వాటితో తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

**1. రుణగ్రహీత/ల పేరు:1) శ్రీమతి కుమ్మరి స్వాతి (ప్రాథమిక దరఖాస్తుదారు)**
**A/c నం. 712900000747; డిమాండ్ నోటీసు తేదీ: 09.04.2025.**
**సింబాలిక్ స్వాధీనం తేదీ: 15.07.2025. రుణ బకాయి మొత్తం: రూ.35,89,373.39**
09.04.2025 నాటికి (రూపాయలు ముప్పై ఐదు లక్షల ఎనభై తొమ్మిది వేల మూడు వందల డెబ్బై మూడు మరియు పైసలు ముప్పై తొమ్మిది మాత్రమే) వర్తించే యాదృచ్ఛిక ఛార్జీలు, ఖర్చులతో కలిపి.
**స్థిరాస్తి వివరణ:** శ్రీమతి కుమ్మరి స్వాతి, D/o శ్రీ కుమ్మరి శ్రీనివాసులు, & శ్రీ సూర్య వాసుదేవుడులకు చెందిన రిజిస్టర్డ్ వైడ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 7897/2021 తేదీ 10.06.2021 ప్రకారం రిజిస్ట్రేషన్ జిల్లా మహబూబ్ నగర్, సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా వనపర్తి, వనపర్తి మండలం, వనపర్తి పట్టణం, వనపర్తి మునిసిపాలిటీ, ప్లాట్ నెం. 58, సాయినగర్ కాలనీ, సర్వే నెం. 1152 & 1153లో, ప్లాట్ నెం. 58, సాయినగర్ కాలనీ, జి. ఉమేష్ ఇంటి పక్కన (దక్షిణ దిశ), జి. ఉమేష్ ఇంటి నెం. 42-29/10 దగ్గర సెమీ-ఫినిష్డ్ ఇల్లు. ఈ సెమీ-ఫినిష్డ్ ఇంటి భవనం పరిమాణం 771.34 S.F.T RCC. చెత్త డబ్బా, మొత్తం ప్లాట్ సైజు 50X30=1500 s.f.t. ఏరియా: 166.66 Sq. M 139.34. వార్డ్ నెం. 31, బ్లాక్ నెం. 42. మరియు సరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నెం. 59, దక్షిణం: ప్లాట్ నెం. 57 (జి. ఉమేష్ ఇల్లు), తూర్పు: 22 అడుగుల రోడ్డు, పశ్చిమం: 20 అడుగుల రోడ్డు.

పైన పేర్కొన్న రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న తేదీలలో పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13 (4) తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి పైన వివరించిన ఆస్తిని క్రింద సంతకందారు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు వారి పేర్లకు సంబంధించి పేర్కొన్న మొత్తాలకు ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి, దానిపై మరింత వడ్డీ మరియు ఖర్చులు ఉంటాయి. సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టి సారించాలని కోరడం జరుగుతుంది.

**తేదీ: 17-07-2025**
**ప్రదేశం: హైదరాబాద్**
**సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, మాదాపూర్**



Can Fin Homes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality

**కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్**
**బ్రాంచ్ ఆఫీస్: 12-13-416/1, మూడవ అంతస్తు మణి మాన్షన్, స్ట్రీట్ నం-1, తార్నాక హైదరాబాద్**
**ఫోన్ నం-27005553 వెబ్:www.canfinhomes.com ఇ-మెయిల్: taranaka@canfinhomes.com**
**CIN No. L85110KA1987PLC008699**

**స్వాధీన నోటీసు (స్థిరాస్తి కొరకు) [రూల్ 8 (1)]**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, **కెన్ ఫిన్ హోమ్స్ లి.** యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు కింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీతలు/హామీదారులు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు రియలైజేషన్ తేదీ వరకు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని ఒప్పంద రేట్ల ప్రకారం భవిష్యత్తు వడ్డీతో తిరిగి చెల్లించాల్సిందిగా క్రింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది.
రుణగ్రహీతలు పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడిన ఆ చట్టంలోని సెక్షన్ 13(4) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, ప్రతి రుణగ్రహీతకు సంబంధించి దిగువ సంతకందారు క్రింద వివరించిన ప్రాపర్టీని క్రింద పేర్కొన్న తేదీలలో స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

| క్ర. సం. | రుణగ్రహీతలు మరియు హామీదారుల పేరు | ప్రాపర్టీ వివరాలు | డిమాండ్ నోటీసు తేదీ | బకాయి మొత్తం | స్వాధీనం తేదీ |
|---|---|---|---|---|---|
| 1. | శ్రీ జెల్లి నగేష్ తండ్రి శ్రీ యాదగిరి జెల్లి (దరఖాస్తుదారు), శ్రీమతి జెల్లి మహాలక్ష్మి భర్త శ్రీ జెల్లి నగేష్ (సహ-దరఖాస్తుదారు) | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి మేడ్చల్-మల్కాజ్‌గిరి మండలం, బోడుప్పల్ గ్రామం & మునిసిపాలిటీ వద్ద ఉన్న సర్వే నెం. 70, 71 & 72లోని 110 చదరపు గజాలు లేదా 91.96 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నెం. 32 వెస్టన్ పార్ట్ యొక్క యావత్తు మరియు దీని సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 29 దక్షిణం: 25-0 ఫీట్ వైడ్ రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 32/తూర్పు భాగం పడమర: ప్లాట్ నెం. 31. | 09-05-2025 | రూ. 27,11,707/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల పదకొండు వేల ఏడు వందల ఏడు మాత్రమే) మరియు మున్ముందు వడ్డీ | 18 జులై 2025 |
| 2. | శ్రీ కత్రావత్ చందు తండ్రి శ్రీ కె.చిన్యా నాయక్ (దరఖాస్తుదారు), శ్రీమతి కత్రావత్ సోన భర్త కత్రావత్ చందు (సహ-దరఖాస్తుదారు) | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మునిసిపాలిటీ, ఊట్‌పల్లి గ్రామం, సదరన్ మెగా టౌన్‌షిప్ (జన సువిధ బ్లాక్) వద్ద సర్వే నెం. 46 & 47లో 130 చదరపు గజాలు లేదా 108.78 చదరపు మీటర్లు (320 చదరపు గజాలలోని) ఉన్న ప్లాట్ నెం. 280 వెస్టర్న్ పార్ట్‌లోని సెమీ ఫర్నిష్డ్ రెసిడెన్షియల్ హౌస్ మొత్తం, మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 279 దక్షిణం: 30-0 ఫీట్ వైడ్ రోడ్డు తూర్పు: ప్లాట్ నెం. 280/తూర్పు భాగం పడమర: ప్లాట్ నెం. 281. | 09-05-2025 | రూ. 30,75,037/- (రూపాయలు ముప్పై లక్షల డెబ్బై ఐదు వేల ముప్పై ఏడు మాత్రమే) మరియు మున్ముందు వడ్డీ | 18 జులై 2025 |
| 3. | శ్రీ వాసు రామ్ తండ్రి శ్రీ కల్యా ధరావత్ (దరఖాస్తుదారు), శ్రీమతి హేమ్‌లత భర్త శ్రీ వాసు రామ్ (సహ-దరఖాస్తుదారు) | తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మునిసిపాలిటీ, ఊట్‌పల్లి గ్రామం వద్ద సర్వే నెం. 46 & 47లో, 190 చదరపు గజాలు లేదా 158.99 చదరపు మీటర్లు (320 చదరపు గజాలలోని) సదరన్ మెగా టౌన్‌షిప్ (జన సువిధ బ్లాక్)లో ఉన్న ప్లాట్ నెం. 280 తూర్పు భాగంలో నివాస గృహం మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 279 దక్షిణం: 30-0 ఫీట్ వైడ్ రోడ్డు తూర్పు: ఇతరుల భూమి పడమర: ప్లాట్ నెం. 280/వెస్ట్‌పార్ట్ | 09-05-2025 | రూ. 41,07,725/- (రూపాయలు నలభై ఒక లక్షల ఏడు వేల ఏడు వందల ఇరవై ఐదు మాత్రమే) మరియు మున్ముందు వడ్డీ | 18 జులై 2025 |

సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి పొందేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలని గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ప్రతి ఆస్తిపై పేర్కొన్న మొత్తానికి CFHL ఛార్జీకి మరియు దానిపై తదుపరి వడ్డీకి లోబడి ఉంటాయి.

తేదీ: 19.07.2025
ప్రదేశం: హైదరాబాద్
సం/- అధీకృత అధికారి
కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్

## పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం..

### కోదాడ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్నేని వెంకటరత్నం బాబు

కోదాడ జులై 19 (సాక్ష్యం)

ఎస్ఎస్సి పరీక్షల్లో జిల్లాస్థాయి ప్రధాన ర్యాంకుతో పాటు త్రిబుల్ ఐటీ సీటు సాధించిన పేద విద్యార్థులకు కోదాడ కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎర్నేని వెంకటరత్నం బాబు ఆర్థిక సహాయం అందజేశారు. శనివారం పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి సలీం షరీఫ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన త్రిబుల్



ఐటీ సీట్లు సాధించిన విద్యార్థుల అభినందన సభలో పాల్గొని మాట్లాడారు. కాకతీయ కమ్మ సంక్షేమ సంఘం కోదాడ ఆధ్వర్యంలో గత ఎస్ఎస్సి పరీక్షలలో జిల్లా ప్రథమ ర్యాంకు సాధించి ట్రిపుల్ ఐటీ సీట్లు పొందిన తాళ్లూరి రేఖశ్రీ కి 5000 రూపాయలు, అలాగే త్రిబుల్ ఐటీ సీటు సాధించిన నరేంద్రకు 5000 రూపాయలు చొప్పున మొత్తం పదివేల రూపాయలను వారికి క్యాష్ బహుమతి అందించడం జరిగింది. జిల్లాస్థాయి ర్యాంకు , ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించటం కోసం కృషి చేసిన ఉపాధ్యాయ సిబ్బందిని సంఘ నాయకులు అభినందించారు. భవిష్యత్తులో వివిధ రంగాల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ముత్తవరపు రామారావు, ఎర్రవరం పిఏసిఎస్ చైర్మన్ నల్లజాల శ్రీనివాసరావు, రెడ్లకుంట మాజీ సర్పంచ్ సాదినేని అప్పారావు, మల్లెల పుల్లయ్య, సాతులూరు హనుమంతరావు, రావెళ్ళ కృష్ణారావు, వేమూరు విద్యాసాగర్, లైటింగ్ ప్రసాద్ వేమూరు రామయ్య ఉపాధ్ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్:ఇలా త్రిపాటి

### త్వరితగతిన ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేయాలి

నల్లగొండ, కనగల్ జులై 19(సాక్ష్యం):

మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లన్నీ గ్రౌండ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఐఏఎస్ ఆదేశించారు.శనివారం ఆమె నల్గొండ జిల్లా,కనగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లపై



గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు.మార్చి నెలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు ఇంకా ఇప్పటివరకు కొన్ని గ్రౌండ్ కాకపోవడంపై ఆమె పంచాయతీ కార్యదర్శులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారులు ఎవరైనా ఇల్లు నిర్మించుకునేందుకు ఆసక్తి చూపకపోతే వారి నుండి ఇష్టం లేనట్టుగా రాతపూర్వకంగా తీసుకోవాలని, అలాంటి వారి జాబితాను రూపొందించి పంపించాలని చెప్పారు. రెండు ,మూడు రోజుల్లో మంజూరైన అన్ని ఇండ్లు గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా గ్రామ పంచాయతీల వారీగా పంచాయతీ కార్యదర్శులతో వివిధ స్థాయిలలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్,ఇన్చార్జి ఎంపిడిఓ సుమలత,కనగల్ తహసిల్దార్ పద్మ, తదితరులున్నారు.

## వేగవంతంగా ఏరియా ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలి కలెక్టర్: ఇలా త్రిపాఠి

### ఆకస్మికంగా ఏరియా ఆసుపత్రి తనిఖీ

నల్లగొండ,నకిరేకల్ జులై 19(సాక్ష్యం):

నకిరేకల్ పట్టణంలో నూతన ఏరియా ఆసుపత్రి నిర్మాణాన్ని నవంబర్ నాటికి పూర్తిచేసి వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారులను, సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు.శనివారం ఆమె నల్గొండ జిల్లా,నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు.కాంట్రాక్టర్, వైద్యాధికారి శోభారాణి తో మాట్లాడుతూ త్వరితగతిన ఆసుపత్రి నిర్మాణ పనులను పూర్తి చేయాలని ,నవంబర్ లోగా నిర్మాణం పూర్తయితే నవంబర్ నుండి ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి అవకాశం ఉంటుందని చెప్పారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రస్తుత ఆస్పత్రి ద్వారా అందిస్తున్న వైద్య సేవలు, ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, ఆసుపత్రి వైద్యులు, అనస్తీసియా డాక్టర్, తదితరులున్నారు.



# రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ - ఎమ్మెల్సీ శంకర్ నాయక్

### రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెప్పుల పంపిణీ

నల్లగొండ, కనగల్ జూలై 19(సాక్ష్యం): రేషన్ కార్డుల పంపిణీ నిరంతర





ప్రక్రియ అని శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ అన్నారు.శనివారం ఆయన నల్గొండ ఆర్డీవో కార్యాలయంలో నల్గొండ నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కార్డులను పంపిణీ చేసి మాట్లాడారు.గత ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని, అలాంటిది తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన రేషన్ కార్డులను ఇస్తున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. రేషన్ కార్డులు రానివారు అధైర్య పడాల్సిన అవసరం లేదని, ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని చెప్పారు.అనంతరం రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటిసారిగా సన్నబియ్యాన్ని పంపిణీ చేసిన రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. సన్న బియ్యం దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రేషన్ కార్డులు రాని వారందరూ రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని, ఇది నిరంతరం కొనసాగుతుందని, అందువల్ల ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని తెలిపారు.కాగా నల్గొండ నియోజకవర్గం లో శనివారం వరకు 10,001 కొత్త రేషన్ కార్డులను ఇవ్వడం జరిగింది.అంతేకాక 12733 మందిని రేషన్ కార్డులలో నమోదు చేయడం జరిగింది. కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ పథకం కింద 204 మందికి చెక్కులను పంపిణీ చేశారు.అంతకుముందు వనమహోత్సవంలో బాగంగా ఎమ్మెల్సీ, రెవెన్యూ అదనపు కలెక్టర్, ఆర్డీవో, సిబ్బందితో సహా ఆర్ డి ఓ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, డిసిసి డైరెక్టర్ సంపత్ రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్ ని పూర్తి స్థాయిలో నింపాలి

**రిజర్వాయర్ కుడి ఎడమ కెనాల్స్ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి**

**దోమలపల్లి కి 10 రోజుల్లో సాగునీరు అందించే ఏర్పాట్లు చేయాలి**

**బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్లగొండ జులై 19(సాక్ష్యం):

బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్ కింద లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించడమే నా ధృఢ సంకల్పమని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం మంత్రి బ్రాహ్మణ వెల్లెంల రిజర్వాయర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రిజర్వాయర్ లో రెండు పంపుల ద్వారా ఇప్పటి వరకు లిఫ్ట్ చేసిన నీటి నిల్వలపై అధికారులను ఆరా తీశారు. ఉదయ సముద్రం నుండి ఇప్పటి వరకు 0.20టీఎంసీ నీటిని లిఫ్ట్ చేశామని అధికారులు మంత్రికి వివరించారు.నాగార్జున సాగర్ లో నీటిమట్టం పెరుగుతున్నందున రెండు పంపుల ద్వారా ఒక్కో పంపు 460 క్యూసెక్కుల కెపాసిటీ చొప్పున రోజుకు 920 క్యూసెక్కుల నీటిని ఉదయ సముద్రం నుండి లిఫ్ట్ చేసి రిజర్వాయర్ ఫుల్ లెవల్ 0.305టీఎంసీ వరకు నింపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. రిజర్వాయర్ కింద చెరువులు నింపి సాగు నీరు అందించేందుకు ఏర్పాటు చేసుకుంటున్న లెఫ్ట్,రైట్ కెనాల్ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. లెఫ్ట్ మెయిన్ కెనాల్ ద్వారా 30చెరువులు, రైట్ మెయిన్ కెనాల్ ద్వారా 20చెరువులు నింపేందుకు వీలుగా వర్క్ ఏజెన్సీలు యుద్ధ ప్రాతిపదికన కెనాల్ పనులు



పూర్తి చేయాలన్నారు. రైతుల పంట పొలాలకు సాగు నీరు అందించే ఫీడర్ చానెల్ కెనాల్ తవ్వకానికి ఎస్టిమేట్స్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు.నల్గొండ మండలం దోమలపల్లి గ్రామ చెరువు అతి త్వరలో.. సుమారుగా 10రోజుల్లో నింపి సాగు నీరు అందించేందుకు నిర్విరామంగా పని చేయాలని కెనాల్స్ ఫినిషింగ్ వర్క్స్ వెంటనే పూర్తి చేయాలన్నారు.ప్రాజెక్ట్ కింద భూసేకరణ ద్వారా భూమి కోల్పోయిన రైతుల ఖాతాల్లో వెంటనే పరిహారం డబ్బులు జమ చేయాలని ఆర్డీవో,అడిషనల్ కలెక్టర్ ను ఫోన్లో ఆదేశించారు.గత డిసెంబర్ లో ప్రారంభించుకున్న ఈ రిజర్వాయర్ ద్వారా ఇప్పటి వరకు 15వేల ఎకరాలకు సాగు నీరు అందించామని,లక్ష ఎకరాలకు సాగునీరు అందించడమే తన ధృఢ సంకల్పమని మంత్రి పునరుద్ఘాటించారు.మంత్రి ఆకస్మిక తనిఖీ కి వెళ్లినప్పుడు ఫీల్డ్ విజిట్ లో ఉన్న ఇరిగేషన్ ఇంజనీర్లను ఈ సందర్భంగా అభినందించారు. రైతు పట్ల ప్రతి ఒక్కరూ కమిట్మెంట్ తో పనిచేయాలని వారికి సూచించారు. మంత్రి వెంట నల్గొండ ఇరిగేష్ ఈ.ఈ శ్రీనివాస్ రెడ్డి, డి.ఈ విఠలేశ్వర్,డిప్యూటీ డి.ఈ పిచ్చయ్య, ఏ.ఈఈలు రాజశేఖర్,నవీన్,జితేందర్ తదితరులున్నారు.

## జులై 29న జరిగే సిపిఎం పార్టీ జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చేయండి

### - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి

చౌటుప్పల్ జులై 19 (సాక్ష్యం ) చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెస్



ఫంక్షన్ హాల్ లో జూలై 29న జరిగే సిపిఎం పార్టీ జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కామ్రేడ్ కందాల రంగారెడ్డి స్మారక భవనంలో వర్క్ షాప్ కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. అర్హులైన వారందరికీ వృద్ధాప్య, వితంతు, ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం



అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పి 20 నెలలు గడుస్తున్న అతి గతి లేదని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ పార్టీ వర్క్ షాప్ లో భవిష్యత్తు ఉద్యమాలపై ,సమస్యలపై, జిల్లా వ్యాప్తంగా కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, అవ్వారి రామేశ్వరి, నాయకులు బండారు నరసింహ, చీర్క సంజీవరెడ్డి, బత్తుల దాసు, చీరక అలివేలు, ఆకుల ధర్మయ్య, బోయ యాదయ్య, పొట్ట శ్రీను, చికూరి ఈ దయ, తూర్పునూరి మల్లేశం, జంగయ్య, కొండే శ్రీశైలం, సిహెచ్ పాండు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడవాలి

### - మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి

చౌటుప్పల్ జూలై 19 (సాక్ష్యం)

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడవాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి అన్నారు. శనివారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో మహిళ సంఘాల సభ్యులు స్ట్రీట్ వెండర్ ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్





వెంకట రామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘాల సభ్యులు వారు తయారు చేసిన అనేక రకాల హోమ్ ఫుడ్స్ ఐటమ్స్, వారు తయారు చేసిన ఉత్పత్తుల ను ప్రదర్శన చేయటం జరిగింది. ఈ కార్యక్రమం ఉద్దేశించి మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ..మహిళలు ఆర్థికంగా అభివృద్ధి పథంలో నడవాలని, స్వయంగా తయారు చేసిన ఉత్పత్తులు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రదర్శించడంతో ఎక్కువ పబ్లిసిటీ దొరకడంతోపాటు, ప్రజలు ఉత్పత్తులు కొనుగోలు చేయడానికి సహాయపడుతుందని తెలిపారు. తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదుగుతారని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి , టిఎంసి కవిత , ఆఫీస్ స్టాఫ్, ఆర్పీలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## రేగుంట గ్రామ విద్యా వ్యవస్థను కాపాడండి మహాప్రభో

### టీచర్ బదిలీతో రోడ్డు పై బైటాయించి ధర్నా

మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)

ఉపాధ్యాయుల సర్దుబాటులో భాగంగా రేగుంట ప్రాతమిక పాఠశాలలో 123 మంది విద్యార్థులు ప్రీ ప్రైమరి విద్యార్థులు 20 మంది మొత్తం 143 మంది విద్యార్తులుండగా 5 ఉపాధ్యాయులలో ఒక టీచర్ ని బదిలీ చేయగా విద్యార్థుల తల్లీ తండ్రులు, యూత్ సభ్యులు




గ్రామస్తులు రెండు రోజుల క్రితం నిరసన తెలుపగా మీ టీచర్ ని మీ పాఠశాలలోనే ఉంచుతామని అధికారులు మభ్యపెట్టి విద్యార్థుల తల్లీ తండ్రులకు తెలియకుండా బదిలీ చేయడంతో విద్యార్థుల తల్లీ తండ్రులు యూత్ సభ్యులు గ్రామస్తులు రోడ్డు బైటాయించి ధర్నా చేశారు.. డి ఈ ఒ,, ఏం ఈ ఒ స్పందించి న్యాయం చేసే వరకు పోరాటం చేస్తామని విద్యార్థుల తల్లీ తండ్రులు, ఆల్ అసోసియేషన్ %డ%స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గణవేణి మల్లేష్ యాదవ్ మాజీ సర్పంచ్ కుందేళ్ల నర్సయ్య, నరహరి యూత్ సభ్యులు గ్రామస్తులు అన్నారు.. సత్వరమే డి ఈ ఒ., ఏం ఈ ఒ సంబంధిత అధికారులు స్పందించి న్యాయం చేయని యెడల సంబంధిత అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని అన్నారు ట్రాఫిక్ జామ్ కావడంతో మల్లాపూర్ ఎస్సై రాజు వచ్చి విద్యార్థుల తల్లీ తండ్రులకు నచ్చ చెప్పి ధర్నా ను విరమింప చేశారు.. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లీ తండ్రులు, యూత్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫిష్ వెంకట్ మరణం బాధాకరం

### కంతి హరికుమార్

మెట్ పల్లి( సాక్ష్యం న్యూస్):



తెలుగు సినీ ప్రేక్షకులను తన ప్రత్యేకమైన హాస్య శైలి తో అలరించిన ప్రముఖ నటుడు ఫిష్ వెంకట్ మృతి వార్త తమను, ఈ ప్రాంత గంగపుత్రులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రె స్ కమిటీ ఫిషరీస్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు కంతి హరికుమార్ అన్నారు. ఈ మేరకు శనివారం మెట్పల్లి లోని స్థానిక విలేకరులతో మాట్లాడిన ఆయన.. తమ గంగపుత్ర సామాజిక వర్గానికి చెందిన ఫిష్ వెంకట్ సినీ రంగంలోకి రాకముందు చేపల వృత్తిపై ఆధారపడి జీవించేవారని, దివంగత నటుడు శ్రీహరి ప్రోత్బలంతో సిని రంగంలో ప్రవేశించిన ఆయన.. అనంతరం సినిమాల్లో అంచలంచెలుగా ఎదిగి తనదైన కామెడీ, టైమింగ్, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల మనసు దోచుకున్నారని అన్నారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు శాంతిని, మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నారు.

## మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను పరామర్శించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి జూలై 19 (సాక్ష్యం న్యూస్)
జులై 15వ తేదీ మంగళవారంనాడు అల్వాల్ శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బోనాల పండుగను పురస్కరించుకొని చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ పాటించకుండా కాంగ్రెస్ గూండా గిరి చేసి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను గాయపరచగా, క్షతగాత్రులైన చిన్న యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సోషల్ వర్కర్ మండలి రాధాకృష్ణ యాదవ్, జేఏసీ వెంకన్న, మేకల రాము యాదవ్, నివాసములకు వెళ్ళి కుటుంబాలను పరామర్శించిన మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి



రాజశేఖర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆఫీస్ లో ప్రెస్ మీట్ కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ స్పీకర్ మధుసూదన చారి, మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, మాజీ మంత్రి జోగు రామన్న, గంగుల కమలాకర్, రాజ్య సభ ఏం.పి వద్దిరాజు రవి చంద్ర, ఎమ్మెల్సీ దాసోజు శ్రావణ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ , అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, క్యామా మల్లేష్ మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు మేకల సునీత రాము యాదవ్, సబితా అనిల్ కిషోర్ గౌడ్, హేమ, శ్యామల, మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మురుగేష్, నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, జీకే హనుమంతరావు, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, భాగ్యనంద్, ఉస్మాన్, వంశీ, లక్ష్మణ్ యాదవ్, శివ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, కార్యకర్తలు మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నారాయణఖేడ్ మున్సిపాలిటీలో వేతనాలు అమలు చేయాలి

నారాయణఖేడ్ జూలై 19 ( సాక్ష్యం న్యూస్ ):
మున్సిపల్ డ్రైవర్స్ వాటర్ మెన్ లకు ఆపరేటర్లకు జీతాలు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు






ధర్నా చేసి ఎమ్మార్వో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు నారాయణఖే డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలో వాటర్ మెన్ లు డ్రైవర్స్ మరియు ఆపరేటర్లు పనిచేస్తు గత కొన్ని సంవత్సరాల నుండి సేవలందిస్తున్నారు. తక్కువ వేతనంతో పనిచేస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరల వలన కుటుంబాలు గడవడం కష్టంగా ఉంది. జీవో 60,63 ప్రకారం డ్రైవర్స్, వాటర్ మెన్ లకు ఆపరేటర్లకు, ఇతర మున్సిపాలిటీలో ఇస్తున్న వేతనాలు నారాయణఖేడ్ మున్సిపాలిటీలో అమలు చేయాలని అన్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీ జనాభాను దృష్టిలో పెట్టుకొని కార్మికుల సంఖ్యను పెంచి కార్మికులపై పని భారం దించాలని అన్నారు అలాగే సబ్బులు సరుపులు బెల్లం లాంటి కాస్మోటిక్ కూడా డ్రైవర్లకు వాటర్ మెన్ కార్మికులకు ఇవ్వాలని అన్నారు కార్మికులు జీతాలు పెంచమని వాళ్ళ హక్కుల కోసం పోరాటాలు చేస్తుంటే అధికారులు టార్గెట్ చేస్తున్నారని ఇలాంటి చర్యలకు అధికారులు పాల్పడరాదని ఆయన అన్నారు ఇప్పటికైనా ఇతర మున్సిపాలిటీలో అమలైతున్న వేతనాలు నారాయణఖేడ్ మున్సిపాలిటీలో అమలు చేయాలని లేని ఏడల ఉద్యమాలు ఉదృతం చేస్తామని తెలిపారు.. సిఐటియు మున్సిపాల్ యూనియన్ నాయకులు రవి నాగయ్య కుమార్ నారాయణ ఆదాం ప్రవీణ్ అంబయ్య దిలీప్ సంఘయ్య తుక్కారాం తదితరులున్నారు.

## మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

**తాజా మాజీ జెడ్పిటిసి పబ్బా మహేష్ గుప్తా!!**

సాక్ష్యం న్యూస్, శివంపేట:
శివంపేట మండల కేంద్రంలోని చండి గ్రామానికి చెందిన సింగంశెట్టి స్రవంతి రెండు నెలల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త అనారోగ్యంతో బాధపడుతున్న బాధితు రాలికి చికిత్స నిమిత్తం 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయించారు. ఈ కార్యక్రమంలో చండి



బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఈ ముత్యం రెడ్డి మరియు బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఇంచార్ల సత్యనారాయణ కుమార్ బొబ్బిలి యాదిరెడ్డి కమ్మరి నర్సింలు పుల్లగుల్ల వెంకటరెడ్డి కమ్మరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మనిషి ఆహారానికి వృక్షమే మూలం...

### హరిత నిధి.. మనిషి విధి

సాక్ష్యం బ్యూరో ఇంచార్జ్ :
చెట్టు ముందా,విత్తు ముందా అన్న ప్రశ్న ఎడతెగనిది.కానీ మనిషి ముందా,చెట్టు ముందా అంటే మాత్రం స్పష్టమైన జవాబు వినిపిస్తుంది. భూమ్మీద చెట్టు పుట్టాకే..మనిషి మనుగడకు అనువైన వాతావరణం ఏర్పడింది.మనం పీల్చే ప్రాణవాయువు చెట్టు చలవే.ప్రత్యక్షంగా, పరోక్షంగా మన ఆహారానికి వృక్షమే మూలం. చెట్టు జాడలేని నేలను,చెట్టు నీడ లేని జీవితాన్నీ ఊహించుకోలేం.ఏండ్లు గడుస్తున్న కొద్దీ పచ్చదనం తగ్గుతున్నది,అడవులు కోతకు గురవుతున్నాయి.కాలుష్యం పెరిగిపోతున్నది. ఈ ప్రమాదం నుంచి తప్పించుకోవడానికి ఒకటే మార్గం. పెద్దలు చెప్పిన పచ్చని వాక్కును గుర్తుచేసుకోవడమే..! ఆ మార్గంలో అడుగు ముందుకు వేయడమే.హా

మనిషి ఆయుః ప్రమాణం చెట్లతో ముడిపడి ఉన్నది.చెట్లు ఎక్కువగా ఉన్నచోట మనిషి ఎక్కువకాలం జీవిస్తున్నాడు.ఒక్క ఆయుః ప్రమాణమే కాదు,యావత్ ప్రపంచాన్నే వణికించిన్న కరోనా వ్యాధికి,గాలి కాలుష్యానికి దగ్గరి సంబంధం ఉన్నది.ప్రపంచవ్యాప్తంగా సంభవించిన కరోనా మరణాల్లో 78 శాతం అధిక కాలుష్యం ఉన్న ప్రాంతాల్లోనే జరిగాయని 'సైన్స్ ఆఫ్ ది టోటల్ ఎన్విరాన్మెంట్ జర్నల్' పేర్కొన్నది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో " జన్మభూమి 2 " ద్వారా చెట్లు,అడవుల పెంపకాన్ని ఒక ఉద్యమంగా చేపట్టాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమాజానికి పిలుపునివ్వడం అభినందించదగిన విషయం.

అడవుల్లో పోడు వ్యవసాయం గిరిజన



జీవనవిధానంలో అంతర్భాగం.గిరిజనులను ప్రకృతి రక్షకులుగా భావిస్తాం.దోపిడిదారులు చెట్లను నరకకుండా అడవిని రక్షించడమే ధ్యేయంగా ఉత్తరాఖండ్‌లో గ్రామీణులు చెట్లను అలుముకొని అడ్డుకున్నారు.ఇది ప్రముఖ పర్యావరణ ఉద్యమం చిప్కోకు దారితీసింది. రాష్ట్రంలో ప్రభుత్వమే పర్యావరణ పరిరక్షణకు పూనుకోవడం అభినందనీయం.

అత్యంత కలుషిత దేశాల్లో మనం టాప్-10లో ఉన్నాం.భారతదేశ విస్తీర్ణంలో అడవులు 21.67 శాతం కాగా మనిషి సగటు జీవితకాలం 69 ఏండ్లు. అభివృద్ధి చెందిన అమెరికాలో అడవులు 36 శాతం కాగా మనిషి జీవితకాలం 78 ఏండ్లు.కెనడాలో 34.8 శాతం,82 ఏండ్లు.జపాన్‌లో 67 శాతం,84 ఏండ్లు. బ్రిటన్‌లో అడవులు 43 శాతం ఉంటే,మనిషి సగటుగా 81 ఏండ్ల పాటు జీవిస్తున్నాడు." క్లైమేట్ రియాలిటీ " అనే సంస్థ ప్రపంచవ్యాప్తంగా చేసిన సర్వేలో కెనడాలో సగటున ఒక మనిషికి 8,953 చెట్లు ఉండగా,రష్యాలో 4,461,అమెరికాలో 716, చైనాలో 102,ప్రపంచవ్యాప్తంగా సగటున ఒక మనిషికి 422 చెట్లున్నాయి.కానీ మనదేశంలో 28 చెట్లు మాత్రమే ఉన్నాయి.గాలి కాలుష్యానికి, కరోనా మహమ్మారికి దగ్గరి సంబంధం ఉన్నది.గాలిలో ఒక మైక్రోగ్రాం / క్యూబిక్ మీటర్ కలుషిత వాయువులు పెరిగితే 11 శాతం కరోనా మరణాలు పెరిగే ప్రమాదం ఉన్నదని హార్వర్డ్ యూనివర్సిటీ పరిశోధనలో తేలింది.అంటే కరోనా తీవ్రతను తగ్గించడానికి కాలుష్య నివారణ ఒక దివ్యౌషధం.మొక్కలు పెంచడం ద్వారా పర్యావరణాన్ని సమతుల్యం చేయవచ్చని ఐక్యరాజ్య సమితి చెప్తున్నది.ప్రపంచ దేశాలతో అనేక సదస్సులు నిర్వహించిన తర్వాత 2015 పారిస్ పర్యావరణ ఒప్పంద సదస్సులో 2030 నాటికి 33 శాతం మేర అడవులు పెంచాలని నిర్ణయించింది.కానీ 2015 -19 మధ్య మన దేశంలో సగటుగా 0.30శాతం మాత్రమే అటవీ విస్తీర్ణం పెరిగింది.

ప్రకృతిని మానవుడు విధ్వంసం చేస్తే..ఆ ప్రకృతి కోపానికి మానవాళి బలైన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.పెరుగుతున్న జనాభాకు వారి అవసరాల కోసం అడవులను కూడా నేలమట్టం చేసి నివాసాలుగా మార్చేస్తున్నారు.పచ్చని చెట్లను కూకటివేళ్లతో పెకిలించి మరీ ప్రజలు తమ అవసరాలకు ఉపయోగించుకుంటున్నారు. దీంతో ఎన్నో దట్టమైన అడవులు చాలా వరకు కనుమరుగవుతున్నాయి.ప్రకృతిని విధ్వంసం చేస్తే ఆ పరిణామాలు ఎలా ఉంటాయో అని మానవాళికి ప్రకృతి పలు రకాలుగా హెచ్చరికలు చేస్తూనే ఉంది.సునామీలు,భూకంపాలు ఇలా ఎన్నో రకాలుగా ప్రకృతి మనకు అనేక రకాలుగా హెచ్చరికలు ఇస్తూనే ఉంటుంది.ఇప్పటికైనా పచ్చదనం ఓ నిరంతర ప్రక్రియ కావాలి.ప్రతి రోజూ,ప్రతి నిమిషం..ఎక్కడో ఓ చోట ఎవరో ఒకరు ఏదో ఓ మొక్కను నాటుతూనే ఉండాలి. కాబట్టే హరిత ఉద్యమాన్ని సమష్టి బాధ్యతగా ప్రతి ఒక్కరూ అంతఃకరణ శుద్ధితో ప్రకృతి ప్రేమికుడిగా అలుపెరగని పోరాటం కొనసాగించాలంటూ కోరుతూ......



**మీ శ్రేయోభిలాషి**
**కంచర్ల నాగేశ్వరరావు గౌడ్**
**(పర్యావరణ ప్రేమికుడు)**
**ప్రకాశం జిల్లా,ఆంధ్ర ప్రదేశ్**
**సెల్ :- 7386805364**

## తారా కళాశాలలో డిజిటల్ ఈక్విటీపై అవగాహన కార్యక్రమం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో డిజిటల్ ఈక్విటీ అనే




స్వచ్ఛంద సంస్థ సహకారంతో డిజిటల్ ఈక్విటీ అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రమేష్ తెలిపినారు.
ఈ కార్యక్రమంలో భాగంగా తారా ప్రభుత్వ కళాశాల, మాస్టర్స్ డిగ్రీ కళాశాల, మరియు సెయింట్ ఆంటోనీ డిగ్రీ కళాశాల లకు చెందిన 20 మంది విద్యార్థులకు డిజిటల్ ఈక్విటీ పై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని తెలిపినారు. ఈ విధంగా శిక్షణ పొందిన విద్యార్థులు సంగారెడ్డి లోని వివిధ పాఠశాలల్లో ఉన్న ఎనిమిది మరియు తొమ్మిదవ తరగతి విద్యార్థులకు విద్యాబోధనలో డిజిటల్ ఈక్విటీ ప్రాధాన్యత, అదేవిధంగా ప్రాచీన మరియు ఆధునిక స్పోర్ట్స్, గేమ్స్ ను పరిచయం చేయడము విద్యార్థులకు విద్యతో పాటు సహ పాఠ్య కార్యక్రమాలలో వాళ్లు పాల్గొనేటట్లు చేయడము ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం.
ఇందులో శిక్షణ పొందిన పై కళాశాలల విద్యార్థులకు ఈ కార్యక్రమంలో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందడమే కాకుండా, వారు భవిష్యత్తులో ఎదుర్కొనబోయే ఇంటర్వ్యూలను ధైర్యంగా ఎదుర్కోవడము, రెస్యూమ్ ఏ విధంగా తయారు చేసి ఇంటర్వ్యూలలో అటెండ్ అవుతారో వాటికి సంబంధించిన మెలకువలను నేర్చుకోవడం వంటివి విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమ నిర్వహణకు కావలసిన ఆర్థిక వనరులను ఎస్పిపి ఇండియా పి అండ్ జి సంస్థలు సమకూరుస్తాయని డిజిటల్ ఈక్విటీ అధికారులు తెలిపినారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ ఎన్ఎస్ఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదుర్గ భవాని మాత ఆశీర్వాదం పొందిన శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి

సాక్ష్యం న్యూస్ సదాశివపేట:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో శ్రీ దుర్గా భవాని మాత ఆశీస్సులు పొందడం ఎంతో ఆనందదాయకం- న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్. ఆషాఢ మాసం పునస్కరించుకొని శ్రీ దుర్గా భవాని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా ప్రతి సంవత్సరం 140 కులాల వారిని కలుపుకొని నిర్వహిస్తారు. ఇట్టి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జయప్రకాశ్ రెడ్డి ప్రతి సంవత్సరం దుర్గ భవాని అమ్మవారి జాతరలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొంది అన్ని కులాల వారితో మమేకమై ఉత్సవ జాతర కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఇట్టి తరుణంలో సదాశివపేట పట్టణ మరియు మండల ప్రజలు ఎంతో ఆనందదాయకంగా తూర్పు జయప్రకాశ్ రెడ్డి గారితో కలిసి దుర్గా భవాని జాతర సంబరాలు జరుపుకుంటారు. ఈ యొక్క దుర్గా భవాని జాతర కార్యక్రమంలో భాగంగా న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ తూర్పు జయప్రకాష్ రెడ్డి గారితో కలిసి శ్రీ దుర్గా భవాని జాతర వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందదాయకంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా అనాది కాలం నుండి, పూర్వీకుల నుండి మహిమగల అమ్మగా పేరుపొందిన శ్రీ దుర్గా భవాని



మాత భక్తుల కోరికలు తీర్చటం మరియు అమ్మను నమ్ముకున్న భక్తులను కాపాడుకోవడం, సుఖ సంతోషాలుగా ఉండే విధంగా చూడడం సదాశివపేట పట్టణ శ్రీ దుర్గా భవాని మాత ఆలయం యొక్క ప్రత్యేకత అని కొనియాడారు.ఈ యొక్క కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ నాయకులు సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ సాడాకుల కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరు చిరంజీవి కోవూరి శంకర్ గౌడ్కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ అరుణ్ కుమార్ మాజీ కౌన్సిలర్ నాగరాజు గౌడ్ మాజీ కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథంమాజీ కౌన్సిలర్ గుండ్ల రవి సదాశివపేట పట్టణ మరియు మండల నాయకులు సిద్ధన్న రాములు గౌడ్ విష్ణువర్ధన్ రెడ్డి మోట్లకుంట రవి రాఘవేందర్ శ్రీకాంత్ గౌడ్ బిట్ల ప్రేమ్ కుమార్ తుకారం ఎండి లతీఫ్ మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూలై 23న విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయండి

### వామపక్ష విద్యార్థి సంఘాలు

నారాయణఖేడ్ జూలై 19( సాక్ష్యం న్యూస్ )
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు,కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థిసంఘాల ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ఐబి లో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ ఏఐఎఫ్ డియస్ జిల్లా కార్యదర్శి కుమార్ ఏఐఎస్ఎఫ్ జిల్లా కో- కన్వీనర్ అశోక్ లు మాట్లాడుతూ ప్రయివేటు,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని ప్రభుత్వం విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి.ఖాళీగా ఉన్న టీచర్,నాన్ టీచింగ్ పోస్టులు ఎం ఈ ఓ,డి ఈ ఓ ఈ ఓ పోస్టులను భర్తీ చెయ్యాలి.ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలి.పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి.అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 30% నిధులు కేటాయించాలి.బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలి. విద్యార్థులకు అర్ టీ సి లో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి.నీ ఈ యఫ్ 2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని వారు డిమాండ్ చేశారు పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్లో రెండు నుండి 4000 వరకు మెంటైనర్స్ కింద డబ్బులు తీసుకోవడం జరుగుతుంది ఈ హాస్టళ్లకు స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ గా మార్చి నడపాలని డిమాండ్ చేశారు ఈనెల 23 నాడు ఈ అంశాలపైరాష్ట్ర




వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నిర్వహించడం జరుగుతుంది కావున విద్యార్థులు తల్లిదండ్రులు విద్యాసంస్థల యాజమాన్యాలు బందుకు సహకరించి విద్యా సంస్థల ఇబ్బంది విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘ ల కమిటీ నాయకులు సుధాకర్. వినయ్. రాఘవులు. సురేష్. సునీల్. ప్రదీప్. రాహుల్. రమేష్. తదితరులు పాల్గొన్నారు

## మద్యం కేసులో సిట్ విచారణకు మిథున్ రెడ్డి

### తనను అరెస్ట్ చేసి ఆనదించాలన్నదే వారి అభిమతం

### ఈ కేసుల న్యాయస్థానంలో నిలువదని వ్యాఖ్య

విజయవాడ,జూలై19(సాక్ష్యం): ఏపీ మద్యం కుంభకోణం కేసులో భాగంగా వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి విజయవాడలో సిట్ ఎదుట విచారణకు హాజరయ్యారు. ఢిల్లీ నుంచి విజయవాడ చేరుకున్న ఆయన శనివారం నేరుగా సిట్ కార్యాలయానికి చేరుకున్నారు. ఆయన ఈ కేసులో ఏ4గా ఉన్నారు. ఇప్పటికే మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. శుక్రవారం సుప్రీంకోర్టు కూడా ఆయన పిటిషన్‌ను తోసిపుచ్చింది. మిథున్‌రెడ్డి రాక నేపథ్యంలో సిట్ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు- చేశారు. వాహనాల రాకపోకలను పోలీసులు నియంత్రించారు. మిథున్‌రెడ్డి ఏ క్షణమైనా అరెస్టయ్యే అవకాశం కనిపిస్తోంది. హైకోర్టు, సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టేయడంతో ఆయనపై అరెస్టు వారంట్ జారీ కోసం సిట్ అధికారులు శుక్రవారం విజయవాడ ఏసీబీ కోర్టులో మెమో వేశారు. అయితే హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలకు సంబంధించి పూర్తి వివరాల్ని దానికి అనుబంధంగా సమర్పించాలని ఆదేశిస్తూ న్యాయాధికారి ఆ మెమో రిటర్న్ చేయటంతో.. వాటిని ఆగమేఘాలపై సమర్పించారు. ఇదిలావుంటే లిక్కర్ కేసులో తనను అనవసరంగా ఇరికించారని, ఇది చెల్లదని మిథున్ రెడ్డి అన్నారు. కావాలనే వారు తనను అప్రతిష్ట చేయాలని చూస్తున్నారని అన్నారు. ఈ కేసులో న్యాయపరంగా పోరాడుతానని అన్నారు. తనను అరెస్ట్ చేసి ఆనందం పొందాలని చూస్తున్నారని కూడా వ్యాఖ్యానించారు.

## ఇంద్రకీలాద్రిపై 25నుంచి శ్రావణ సందడి

### నెలరోజుల పాటు శ్రావణ ఉత్సవాలు

### ఆగస్ట్ 8న వరలక్ష్మి వ్రత వేడుకలు

విజయవాడ,జూలై19(సాక్ష్యం): ఇంద్రకీలాద్రిపై త్వరలో శ్రావణ మాస సందడి మొదలుకానుంది. ఇందుకోసం ఆలయంలో ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టారు. శ్రీదుర్గామల్లేశ్వరస్వామివార్ల ఆలయంలో ఈ నెల 25 నుండి శ్రావణమాస ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని నెలరోజుల పాటు- విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఏడాదిలో శ్రావణ మాసం సందర్భంగా ఆలయంలో నిర్వహించనున్న ప్రత్యేక పూజలు, పవిత్రోత్సవాలకు సంబంధించిన తేదీలను ఆలయ అధికారులు విడుదల చేశారు. 25 నుంచి మొదలుకుని ఆగస్టు 23 వరకూ 'శ్రావణ' ఉత్సవాలు జరగనున్నాయి. శ్రావణమాసం రెండో వారం ఆగస్టు 8న వరలక్ష్మి వ్రతం వేడుకలు జరుగనున్నాయి. ఈ రోజున దుర్గమ్మ వరలక్ష్మీదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనుంది. ఆగస్టు 8వ తేదీ నుంచి శ్రావణ శుద్ధ చతుర్ధశి శుక్రవారం ఆగస్టు 10వ తేదీ వరకు మూడురోజులపాటు- పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు జరిగే 3 రోజులూ శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్లకు నిర్వహించే అన్ని ప్రత్యక్ష, పరోక్ష సేవలను నిలిపివేస్తారు. 11వ తేదీ నుంచి యథావిధిగా అన్ని ఆర్జిత సేవలు కొనసాగుతాయి. ఆగస్టు 16వ తేదీన కృష్ణాష్టమిని పురస్కరించుకుని దుర్గమ్మ సన్నిధిలో ప్రత్యేక వేడుకలు నిర్వహిస్తారు. ఆగస్ట్ 23వ తేదీన ఆలయ ప్రాంగణంలో ఉచిత సామూహిక వరలక్ష్మి వ్రతాలు జరుగుతాయని ఆలయ వైదిక కమిటీ- వెల్లడించింది. ఈ వ్రతాలకు సంబంధించిన దరఖాస్తులను ఆలయ ప్రాంగణంలో రెండు, మూడు రోజుల పాటు- భక్తులకు అందజేస్తారు.

## మద్యం కుంభకోణంపై సిట్ ఛార్జ్‌షీట్

### 5గంటలపాటు మిథున్ రెడ్డి విచారణ

విజయవాడ,జూలై19(సాక్ష్యం): వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణంపై సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. 300 పేజీలతో ప్రిలిమినరీ ఛార్జ్‌షీట్‌ను సిట్ అధికారులు కోర్టుకు సమర్పించారు. దీనితో పాటు- వందకు పైగా ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలు, ఎలక్ట్రానిక్ పరికరాలను జతచేశారు. మొత్తం రూ.62 కోట్లు సీజ్ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. 268 మంది సాక్షులను విచారించినట్లు- ఛార్జ్‌షీట్‌లో వెల్లడించారు. 11 మంది వాంగ్మూలాలు, రిమాండ్ రిపోర్టులు, ఇతర పత్రాలను దీనికి జతచేశారు. వివిధ బ్యాంకులు, ఆస్పత్రులు, బంగారం



షాపులు, రియల్ ఎస్టేట్ కంపెనీల్లో పెట్టుబడుల వివరాలకు సంబంధించిన స్టేట్‌మెంట్‌లను కూడా స్వాధీనం చేసుకుని ఛార్జ్‌షీట్‌లో సిట్ పొందుపరిచింది. వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి పేరు దీనిలో ఉన్నప్పటికీ ఆయన పాత్రను అధికారులు పేర్కొనలేదు. మద్యం ముడుపులు షెల్ కంపెనీల ద్వారా రావడం, బ్లాక్‌ను వైట్‌గా మార్చడం తదితర అంశాలను వెల్లడించింది. 20 రోజుల్లో మరో ఛార్జ్‌షీట్ దాఖలు చేస్తామని సిట్ తెలిపింది. దర్యాప్తు కీలక దశలో ఉందని.. త్వరలో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఇకపోతే లిక్కర్ వ్యవహారం కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి విచారణ శనివారం సాయంత్రం ముగిసింది. ఐదు గంటలుగా ఎంపీ మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించారు. డొల్ల కంపెనీల నుంచి అంతిమ లబ్ధిదారునికి ముడుపులు చేర్చడంపై మిథున్ రెడ్డిని ఎక్కువగా ప్రశ్నలు అడిగినట్టు తెలుస్తోంది. మిథున్‌రెడ్డి విచారణ ఈ కేసులో కీలకంగా భావిస్తున్న పోలీసులు.. లిక్కర్ కేసు ప్రాథమిక చార్జ్‌షీట్లను కోర్టుకు తీసుకెళ్తున్నట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకూ 268 మంది సాక్షులను విచారించినట్టు సిట్ తెలిపినట్లు- తెలుస్తోంది.

## పనిచేసుకోమని మందలించిన తల్లి

### కోపంతో తల్లినే హతమార్చిన కొడుకు

తిరుపతి,జూలై19(సాక్ష్యం): ఏ తల్లి అయినా.. కొడుక్కి ఏం చెబుతుంది.. పద్ధతిగా ఉండు.. మంచిగా పని చేసుకుని బతుకు.. గాలి తిరుగుళ్లు తిరగొద్దు.. బాగా చదువుకో అనే కదా.. ఈ తల్లి కూడా అలాగే చెప్పింది కొడుక్కి.. ఆ కొడుకు ఏం చేశాడు మంచి మాటలు చెప్పిన తల్లినే చంపేశాడు..గాలి తిరుగుళ్లు తిరుగుతూ జులాయిగా మారాడు.. ఇటీవల మందు కొట్టటం.. గాలికి తిరగటం కూడా చేస్తున్నాడంట.. ఈ విషయం తెలిసిన తల్లి మందలించింది. అన్నీ బంద్ చేసి మంచిగా ఉండు అని చెప్పింది.. అంతే మనోడికి కోపం వచ్చింది.. తల్లినే చంపేశాడు. ఈ దారుణమైన ఘటన తిరుపతి పట్టణంలో జరిగింది.. జులాయిగా తిరుగుతున్నావ్.. ఏదైనా పనిచేసుకోవచ్చుగా అని మందలించినందుకు కొడుకు తల్లిని గొంతు నులిమి చంపిన ఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. తిరుపతిలోని ఓ షోరూమ్‌లో పనిచేస్తున్న శారద (45) అనే మహిళను ఆమె కుమారుడు ధనుష్ కుమార్ (22) మద్యం మత్తులో గొంతు నులిమి చంపినట్లు- అలిపిరి ఎస్ఐ తెలిపారు. జులాయిగా తిరుగుతున్న కొడుకుకు పని చేసుకోవాలని తల్లి మందలించడమే ఈ దారుణానికి దారితీసింది. గురువారం రాత్రి ఈ సంఘటన జరిగినట్లు- పోలీసులు వెల్లడించారు. ఇంటర్ మధ్యలోనే ఆపేసి ఆవారాగా తిరుగుతున్న ధనుష్‌ను తల్లి శారద ఏదైనా పని చేసుకోవాలని, బాధ్యతాయుతంగా బతకాలని కోరింది. అయితే తన తప్పును తెలుసుకోని ధనుష్, తల్లిపై కోపం పెంచుకున్నాడు. అంతేకాకుండా ఆమెపై వివాహేతర సంబంధం ఉందనే అనుమానంతో గొడవకు దిగాడు. ఈ క్రమంలో ధనుష్ కోపంతో శారద ముఖంపై బలంగా కొట్టాడు. దాంతో ఆమె కిందపడిపోగా ధనుష్ ఆమె గొంతు నులిమి చంపేశాడు. ఈ దారుణం జరిగిన తర్వాత ధనుష్ శుక్రవారం తన అమ్మమ్మకు ఈ విషయాన్ని తెలియజేశాడు. దాంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. పోలీసులు కేసు నమోదు చేసి ధనుష్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఏడాది క్రితం ధనుష్ తండ్రి కువైట్‌కు వెళ్లినట్లు- సమాచారం. ఈ ఘటనపై పోలీసులు మరింత లోతుగా విచారణ జరుపుతున్నారు.

# స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే.. స్వచ్ఛాంధ్రప్రదేశ్ కావాలి

- ఆగస్టు కల్లా సచివాలయంలో ప్లాస్టిక్ నిషేధం
- ప్రజలంతా ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలి
- నేరచరితులను చెత్తలాగా ఊడ్చేయాలి
- గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీతో విద్యుత్ ఉత్పత్తి
- క్వాంటమ్ వ్యాలీ కేంద్రంగా అమరావతి
- తిరుపతి స్వచ్ఛాంధ్రప్రదేశ్‌లో సిఎం చంద్రబాబు

తిరుపతి,జూలై19(సాక్ష్యం): రాష్ట్రాభివృద్ధికి ఒక్కో నెల ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం బాగుండాలంటే అందరూ స్వచ్ఛత పాటించాలని సీఎం పిలుపునిచ్చారు. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే ముందుగా స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మార్చాలని అన్నారు. జాతీయ స్థాయిలో ఏపీకి 5 స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తిరుపతిలో నిర్వహించిన తిరుపతిలో స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర ప్రజా వేదిక కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. తాను తిరుపతిలో చదువుకుంటూనే ఎమ్మెల్యేగా ఎదిగానని, అంచెలంచెలుగా ఎదిగి నాలుగోసారి సీఎం అయ్యానని ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీని నిర్మించి.. ఏఐని అభివృద్ధి చేస్తామని అన్నారు. క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుంది. ప్రఖ్యాత విద్యా సంస్థలు తిరుపతిలో ఏర్పాటు- చేశాం. విద్యుత్ ఉత్పత్తి కోసం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ తీసుకురాబోతున్నాం. కాలుష్యం లేకుండా గ్రీన్ హైడ్రోజన్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయొచ్చు.
వాతావరణ సమాచారం ముందుగా తెలిసేలా యాప్ తీసుకొస్తున్నాం. ఆగస్టు 15 నాటికి వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 700 ప్రభుత్వ సర్వీసులు అందిస్తామని వివరించారు. నేర చరిత్ర కలిగిన నేతలు రాజకీయాల్లోకి వచ్చారు. ఇంట్లో చెత్తను ఊడ్చినట్లు.. నేరచరిత్ర ఉన్న నేతలను ఊడ్చేయాలి. గత పాలకులు ప్రజల ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయ లేదు. ప్రజల భూములను లాక్కొనేందుకు యత్నించారు. మేం వచ్చాక ఫ్యాక్షనిజం, ముఠా కలహాలు, మతకలహాలు నివారించాం. నేరస్థుల గుండెల్లో నిద్ర పోతాం. వివేకానందరెడ్డి హత్య జరిగిన రోజే నాపై అసత్య ప్రచారం చేశారు. వైకాపా పాలనలో ఎవరికైనా స్వేచ్ఛ ఉండేనా అని చంద్రబాబు ప్రశ్నించారు. ముందుగా కార్యక్రమంలో పాల్గొని స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు- చేసిన స్టాల్స్ పరిశీలించారు. ప్లాస్టిక్ ఎక్కువగా వాడితే క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఎంతో



ప్రమాదకరమని చంద్రబాబు చెప్పారు. 120 మైక్రాన్ ఉన్న కవర్లను పూర్తిగా నిలిపేద్దామన్నారు. క్లాత్ బ్యాగ్ వెండింగ్ యంత్రాలను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పిన సీఎం.. ప్రపంచంలో ఏ వస్తువు నిరుపయోగం కాదని.. నిరుపయోగంగా ఉన్న వస్తువు నుంచి సంపద సృష్టించవచ్చని తెలిపారు. ప్రగతి పథంలో ముందుకెళ్తున్న మన రాష్ట్రానికి ఇప్పుడు నేర, హత్యా రాజకీయాలు చేసేవాళ్లు అవసరమా? అని సీఎం ప్రశ్నించారు. ఏపీలో పేరుకుపోయిన చెత్తను అక్టోబర్‌లోగా శుభ్రం చేస్తామన్న చంద్రబాబు.. ఏపీ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే స్వచ్ఛాంధ్ర ప్రదేశ్‌గా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఏపీ బాగుండా లంటే అందరూ స్వచ్ఛత పాటించాలని, ఆగస్టు నెలలోగా సచివాలయంలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధమని చంద్రబాబు తెలిపారు. డిసెంబర్‌లోగా ప్రభుత్వ ఆఫీసుల్లోనూ ప్లాస్టిక్ నిషేధం జరుగుతుందని చెప్పారు. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ నిర్మించి.. ఆఐని అభివృద్ధి చేస్తామని, క్వాంటమ్ వ్యాలీకి చిరునామాగా అమరావతి మారుతుందని చంద్రబాబు అన్నారు. ఒకప్పుడు ఐటీ-కి ప్రాధాన్యం.. ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీకి ప్రాధాన్యం ఉందని చంద్రబాబు అన్నారు. జీవితంలో ఎప్పుడూ హత్యా రాజకీయాలు లేవు. నక్సలిజం, ఫ్యాక్షన్, మతకలహాలపై పోరాడాను. నక్సలైట్లు- నన్ను చంపాలని చూస్తే వేంకటేశ్వరస్వామి కాపాడారు. గత ఐదేళ్లు ప్రజలకు స్వేచ్ఛ లేదు. హత్యా రాజకీయాలు చేయాలని చూస్తే ఎవరినీ వదిలిపెట్టను. నేరస్థుల గుండెల్లో నిద్రపోతా. వైసీపీ నేతలు వివేకా హత్యను గుండెపోటుగా చిత్రీకరించారు. నారాసుర రక్తచరిత్ర అని నాపై వివేకా హత్య నింద వేశారు. మామిడి రైతులకు టన్నుకు రూ.12వేలు ఇచ్చి ఆదుకుంటే, రోడ్డుపై మామిడి కాయలు పారబోసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పులివెందుల రాజకీయం చేశారని దుయ్యబట్టారు.

# ఎపి లిక్కర్ కేసులో కీలక పరిణామం

- ఎంపి మిథున్ రెడ్డిని అరెస్ట్ చేసిన సిట్
- ఏపీలో కక్షపూరిత రాజకీయాలు
- మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు
- రాజకీయ ఒత్తిళ్లతో కేసులు నమోదు
- వైసిపి ఎంపి మిథున్ రెడ్డి వెల్లడి

విజయవాడ,జూలై19(సాక్ష్యం): ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి అరెస్ట్ అయ్యారు. మిథున్‌రెడ్డికి నోటీసులు ఇచ్చి అరెస్ట్ చేశారు పోలీసులు. అరెస్ట్‌పై ఎంపీ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చిన సిట్ అధికారులు.. కోర్టుకు హాజరుపరిచే అంశంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో మిథున్‌రెడ్డి ఏ-4 నిందితుడిగా ఉన్నారు. కాగా, ఈ కేసుకు సంబంధించి సిట్ అధికారులు శనివారం మిథున్ రెడ్డిని విచారణకు పిలిచి దాదాపు ఐదు గంటలకు పైగా విచారించారు. డొల్ల కంపెనీల నుంచి అంతిమ లబ్ధిదారునికి ముడుపులు చేర్చడంపై మిథున్ రెడ్డిని ఎక్కువగా ప్రశ్నించినట్లు- తెలుస్తోంది. మిథున్‌రెడ్డి విచారణ ఈ కేసులో కీలకంగా భావిస్తున్న పోలీసులు.. లిక్కర్ కేసు ప్రాథమిక చార్జ్‌షీట్లను కోర్టుకు తీసుకెళ్లారు. 300 పేజీలతో కూడిన ఈ చార్జ్‌షీట్‌లో 100కు పైగా నివేదికలు పొందిపరిచినట్టు- సమాచారం. రూ.62 కోట్లు- సీజ్ చేసినట్టు- సిట్ అధికారులు చార్జ్‌షీట్‌లో పేర్కొన్నట్టు- తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఇప్పటివరకూ 268 మంది సాక్షులను సిట్ విచారించినట్లు- తెలుస్తోంది. ఇలా ఉండగా, ఆంధ్రప్రదేశ్




లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి, 2019-2024 మధ్య ÷ాఈ ప్రభుత్వ హయాంలో జరిగిన రూ. 3,200 కోట్ల అక్రమాలకు స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఎంపీ మిథున్ రెడ్డితో కలిపి ఇప్పటి వరకు 12 మంది అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకూ మొత్తం 33 మందిపై ఆరోపణలు ఉండగా, మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయి రెడ్డి వంటి వాళ్లు ఇంకా అరెస్ట్ కాలేదు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతున్నందున త్వరలో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉంది. ఏపీలో మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు.. రాజకీయ ఒత్తిడితోనే తనపై కేసు పెట్టారని వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్ రెడ్డి తెలిపారు. మద్యం కేసులో తన పాత్రపై ఆధారాలు ఉంటే చూపించాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్‌సీపీలో ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్‌గా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇదే సమయంలో సిట్ విచారణకు తాను హాజరు అవుతున్నట్టు మిథున్ రెడ్డి చెప్పారు. ఈ క్రమంలోనే మిథున్ రెడ్డి ఢిల్లీ నుంచి విజయవాడకు బయలు దేరేముందు మీడియాతో మాట్లాడారు. ఏపీలో కక్షపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని, మద్యం కేసులో ఎలాంటి ఆధారాలు లేవు. ఈ కేసులో ఎలాంటి సీజర్లు లేవు, సాక్ష్యాలు లేవని అందుకే కేసులకు భయపడే ప్రసక్తి లేదన్నారు. భయపడే వ్యక్తిని అయితే రాజకీయాల్లోనే ఉండను. వీటన్నిటిని ధైర్యంగా ఎదుర్కొంటాను. ఈ కేసుల నుంచి బయటపడతాను. నా పాత్రపై ఆధారాలు ఉంటే చూపించండి. నా ఫోన్లు మీకు ఇస్తా.. దర్యాప్తునకు సహకరిస్తాను. సిట్ వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. రాజకీయ ఒత్తిడితోనే నాపై కేసు పెట్టారు. ముందుగానే ఒక వ్యక్తిని జైల్లో వేయాలని నిర్ణయించుకుని.. ఆ తర్వాత దాని చుట్టూ కథ అల్లుతున్నారని మండుపడ్డారు. తమకు అనుకూలంగా ఉన్న వారిని నయానో.. భయానో ఒప్పించి స్టేట్‌మెంట్లు తీసుకుంటున్నారు. నోటి మాటలతో ప్రకటనలు ఇప్పించి కేసు నడుపుతున్నారు. ముఖ్యమైన నాయకులను జైల్లో పెట్టడమే టార్గెట్ గా కేసులు పెడుతున్నారు. మద్యం కేసు వారి టార్గెట్ కాదు. తమకు నచ్చని వారిని వేధించేందుకు రకరకాల కథలు అల్లుతున్నారు.. ఇదేమి కొత్తది కాదు. 2014-19 లోను నాపై తప్పుడు కేసులు పెట్టారు. నేనేదో దాడి చేశానని నాడు టీడీపీ హయాంలో కేసు పెట్టారు. నేను తప్పు చేయలేదని ఎంత చెప్పినా వినకుండా జైల్లో పెట్టారు. అప్పుడు తప్పుడు సాక్షాలు చెప్పిన వారంతా.. మళ్లీ కోర్టుకు వచ్చి అదంతా తప్పు అని చెప్పారు. దాంతో కోర్టు ఆ కేసును కొట్టివేసింది. మళ్లీ అదే తరహాలో ఇప్పుడు అరెస్టు చేస్తున్నారు. వీటన్నిటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. ఎవరినైనా అరెస్టు చేయాలనుకుంటే ముందుగా ఎల్లో మీడియాలో.. మాస్టర్ మైండ్ అని కట్టుకథలు అల్లుతున్నారు. గతంలో ఇతరులను మాస్టర్ మైండ్ అన్నారు.. ఇప్పుడు నన్ను మాస్టర్ మైండ్ అంటున్నారు.. రేపు ఇంకొకరిని పట్టుకొచ్చి అతన్ని మాస్టర్ మైండ్ అంటారు. ఏదోరకంగా మాపై బురద జల్లాలని చూస్తున్నారు. కొద్దిమంది అధికారులను తీసుకొచ్చి భయపెట్టి.. ఒప్పుకోకపోతే జైల్లో పెడతామని ప్రకటనలు తీసుకుంటున్నారు. మేము ఎక్కడ కలిశామో ఆధారాలు చూపండి. నోటి మాటతో కేసు పెడతారా?రేపు రాబోయే రోజుల్లో ఇదే అధికారులను బెదిరించి చెప్పించారని కోర్టులో చెబుతారు.. కేసు కొట్టివేస్తారు. గతంలో కూడా ఇలాగే నాపై తప్పుడు కేసు పెడితే కోర్టు కొట్టేసింది. ఈ కేసులో రేపు జరగబోయేది కూడా ఇదేనన్నారు. మద్యం కేసులో మొదట్లో 50వేల కోట్లు అన్నారు. ఆ తర్వాత 30,000 కోట్లు-.. అటు- తర్వాత 3000 కోట్లు- అని అంటున్నారు. 3000 కోట్లు ఎక్కడ అంటే.. ఎలక్షన్‌లో ఖర్చు పెట్టారని చెబుతున్నారు. సిట్ చెప్పే కట్టు కథలు నమ్మదగినవి కాదు. ఎక్కడైనా డబ్బును సీజ్ చేశారా?. పెట్టు-బడులు పెట్టారా?. ఇవన్నీ లేకుండా కేవలం నోటి మాటతో కథలు చెబుతున్నారు. అరెస్టు చేసి ఇబ్బంది పెట్టాలని లక్ష్యంతోనే ఈ కేసులు పెట్టారు.. ఈ కేసు ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. ఒక ఎంపీగా నా పాత్ర పార్లమెంటు- నియోజకవర్గం వరకే పరిమితం. మద్యం విధానాల్లో నేను జోక్యం చేసుకోలేదు. పార్లమెంటు-లో చట్టాల రూపకల్పనలో చర్చల్లో పాల్గొనడమే మా పని. మరెక్కడ కూడా నేను జోక్యం చేసుకోలేదు. కేవలం కక్ష సాధింపులో భాగంగానే కేసులు బనాయించారు. ఈ కేసులను ధైర్యంగా ఎదుర్కొంటాను. ఈ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి అన్నింటికీ మేము రెడీగా ఉన్నాం. తప్పు చేయనంతవరకు భయపడాల్సిన పనిలేదని మిథున్ రెడ్డి అన్నారు.

# ఎమ్మెల్యే భాను ప్రకాశ్ వ్యాఖ్యలు దారుణం

### మహిళా నేత రోజాపై ఇంత దారుణ వ్యాఖ్యలా

### ఎక్స్ వేదికగా మాజీ సిఎం జగన్ చర్యలకు డిమాండ్

అమరావతి,జూలై19(సాక్ష్యం): మాజీ మంత్రి రోజాపై టీడీపీ ఎమ్మెల్యే భాను ప్రకాష్ వ్యాఖ్యలపై వైకాపా అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఫైర్ అయ్యారు.. రోజాకు సంఘీభావం తెలుపుతూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. ఎమ్మెల్యే భానుప్రకాష్ ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.. మాజీ మంత్రి ఆర్‌కె రోజా సెల్వమణిపై టీడీపీ ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమని.. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయని విమర్శించారు. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక, నా సోదరి రెండుసార్లు ఎమ్మెల్యేగానూ, మంత్రిగానూ పని చేసిన ఆర్‌కె రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీలో దారుణంగా మారిన దుష్ట సంస్కృతికి ఆ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయి. ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపుతూ గట్టిగా మాట్లాడుతున్నందుకు, వాటిని ప్రశ్నిస్తున్నందుకూ ఓర్చుకోలేక రోజాను అత్యంత అసభ్యకరమైన పదజాలంతో దూషించారు. ఇది ఏదో యాదృచ్ఛికంగా జరిగింది కాదు. తమను విమర్శించే మహిళల గొంతు నొక్కడమే ధ్యేయంగా గుండాలను రక్షించేందుకు వారు ఏ స్థాయిలో తమ బాధ్యత, కర్తవ్యాన్ని మర్చి



వ్యవహరిస్తున్నారన్నది చూపుతున్నాయి. తెలుగుదేశం పార్టీలో ఒక తంతుగా మారిన అత్యంత హేయమైన సంస్కృతికి ఇది ఒక నిదర్శనం. వ్యక్తిత్వ హననం ద్వారానే చంద్రబాబునాయుడు తన రాజకీయ జీవితం కొనసాగిస్తున్నారు. గత ఏడాది కాలంగా అనేక మంది మహిళా నాయకురాళ్లను వారు దారుణంగా వేధించారు, అవమానించారు. తనపై ఒక ఎమ్మెల్యే చేసిన అత్యంత హేయమైన వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయడానికి ఆర్‌కె రోజా వెళ్లగా, వాస్తవాలు స్పష్టంగా కళ్లెదుటే కనిపిస్తున్నా పోలీసులు తిరిగి ఆమెపైనే సందేహాలు వ్యక్తం చేశారు. ఇది రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ ఎంత దారుణంగా మారింది. టీడీపీ నిజానికి ఒక్క రోజా విషయంలోనే కాదు. మాజీ మంత్రి విడదల రజని, కృష్ణా జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ ఉప్పాల హారికతో పాటు-, మా పార్టీకి చెందిన పలువురు నాయకుల కుటుంబ సభ్యుల విషయంలో కూడా చాలా అవమానకర ఘటనలు చోటు చేసుకున్నాయి. రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం వచ్చాక మహిళలకు ఏ మాత్రం రక్షణ లేకుండా పోయింది. వారికి కనీస గౌరవ, మర్యాదలు దక్కడం లేదు. రోజాను దారుణంగా అవమానించిన ఎమ్మెల్యే భానుప్రకాష్‌ను తక్షణమే అరెస్టు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జగన్ పేర్కొన్నారు.

## మోసం చేసిన వ్యక్తి హత్యకు ప్లాన్

### బెడిసి కొట్టడంతో పోలీసులకు దొరికి పోయిన మహిళ

అనకాపల్లి,జూలై19(సాక్ష్యం): వ్యక్తి హత్యకు ఓ మహిళ సుపారీ ఇచ్చి దొరికిపోయింది. ఈ ఘటన అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం తిమ్మాపురంలో చోటు-చేసుకుంది. ప్రియుడితో కలిసి నలుగురికి మహిళ సుపారీ ఇచ్చింది. సుపారీ బృందం మరో వ్యక్తిపై దాడి చేయడంతో ఈ బాగోతం బయటపడింది. మహిళ, ఆమె ప్రియుడితో పాటు మరో ముగ్గురిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈకేసుకు సంబంధించిన వివరాలను పోలీసులు మీడియాకు వెల్లడించారు. ఎస్.రాయవరానికి చెందిన మేడిశెట్టి నూకేశ్వరికి తునికి చెందిన వ్యక్తితో గతంలో వివాహమైంది. మూడేళ్ల క్రితం భర్తతో విడిపోయింది. అయినప్పటికీ తరచూ వాళ్లిద్దరి మధ్య గొడవలు జరిగేవి. దీంతో న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ క్రమంలో నూకేశ్వరికి ఓ ఛానల్‌లో పనిచేసే విలేకరి పోలీసుల ద్వారా సమస్య పరిష్కరిస్తానని నమ్మించి ఆమె వద్ద నుంచి రూ.లక్ష నగదు, 6.5 తులాల బంగారం తీసుకున్నాడు. తరువాత విలేకరితో నూకేశ్వరికి గొడవ జరిగింది. బంగారం, నగదు వెనక్కి ఇవ్వాలని కోరగా.. ఆయన ఇవ్వకపోవడంతో అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పాటు- నూకేశ్వరికి పైడిరాజు అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఉందని అతడి భార్యకు విలేకరి చెప్పాడు. దీంతో రెండు కుటుంబాల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవలకు కారణమైన విలేకరిని హత్య చేయించాలని నూకేశ్వరి, పైడిరాజు పన్నాగం పన్నారు. తుని ప్రాంతానికి చెందిన కిరాయి రౌడీలతో రూ.లక్షకు ఒప్పందం చేసుకున్నారు. ఈ నెల 11న ముగ్గురు కిరాయి రౌడీలకు విలేకరి ఇంటిని నూకేశ్వరి, పైడిరాజు చూపించారు. రౌడీలు అదే రోజు రాత్రి మద్యం సేవించి విలేకరి ఇంటి పక్కన ఉన్న నాగేశ్వరరావు అనే వ్యక్తిపై రాడ్డుతో దాడి చేశారు. ఈ ఘటనలో నాగేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే నిందితులు అక్కడి నుంచి పారిపోయారు. పని పూర్తి చేశామని.. డబ్బు ఇవ్వాలని నూకేశ్వరిని రౌడీలు కోరారు. తాము చెప్పిన వ్యక్తిని కాకుండా మరో వ్యక్తిపై దాడి చేశారని.. డబ్బులు ఇవ్వబోమని ఆమె చెప్పారు. రెండోరోజు ఆ పని పూర్తిచేస్తామని విలేకరి ఇంటికి వెళ్లేందుకు సిద్ధమవుతున్న నిందితులను పోలీసులు పట్టుకున్నారు. వారిని విచారించగా కిరాయి హత్య గురించి తెలిపారు. దీంతో నూకేశ్వరి, పైడిరాజుతో పాటు- కిరాయి రౌడీలను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## ఐటిసి గోడౌన్‌లో మంటలు

విశాఖపట్నం,జూలై19(సాక్ష్యం): రామవరంలో శనివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆనందపురం మండలం రామవరం ఐటీసీ గోడౌన్‌లో మంటలు అంటుకున్నాయి. భారీగా మంటలు వ్యాపించాయి. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

### చిట్యాల లారీ ఓనర్స్
## అసోసియేషన్ అధ్యక్షునిగా పాటి దివాకర్ రెడ్డి



**చిట్యాల జూలై 19(సాక్ష్యం)** చిట్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కమిటీని శనివారం నాడు ఎన్నుకోవడం నూతన అధ్యక్షుడిగా పాటి దివాకర్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు గా జగిని బిక్షంరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా అక్కెనపల్లి గణేష్,కోశాధికారిగా జంగయ్య,తదితరులు ఎన్నుకయ్యారు.అనంతరం మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని భవిష్యత్తులో అసోసియేషన్ ద్వారా సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య,శ్రీ కనకదుర్గ ఆలయం చైర్మన్ మారగోని ఆంజనేయులు,మాజీ ఎంపిటిసి ఎద్దులపురి కృష్ణ, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దేశపాక రాజేష్, కుక్కల మోహన్,ఏర్పుల పరమేష్,చిట్యాల లారీ ఓనర్స్ తదితరులు పాల్గొనారు

### ఉపాధి హామీ ఫీల్డ్
## అసిస్టెంట్లకు వెంటనే జీతాలు చెల్లించాలి



**చిట్యాల జులై19(సాక్ష్యం)** ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు వెంటనే జీతాలు అందజేయాలి అని ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ జిల్లా కార్యదర్శి చేకూరు మల్లేష్ అన్నారు. శనివారం నాడు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు నాలుగు నెలల నుండి వేతనాలు అందడం లేదని చిట్యాల ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి వినతి పత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు జీతాలు అందక కుటుంబ పోషన చాలా ఇబ్బందికరంగా మారిందని కనీసం పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేకపోతున్నామని వెంటనే బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు.చెల్లించని యెడల ఇకనుండి ఏ మీటింగ్ కు హాజరు కాకుండా బహిష్కరిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు మర్రి రమేష్,జోగు లింగస్వామి, నూనె శివ,వీరమల్ల ఉషారాణి, వడ్డగాని రాధా,రాచమల్ల స్వప్న, చాంద్ పాషా,మంజుల,అనిత, వరలక్ష్మి,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## సైకిల్ యాత్రను జయప్రదం చేయాలి



**చిట్యాల జులై 19(సాక్ష్యం)** సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ పిలుపునిచ్చారు.శనివారం నాడు సైకిల్ యాత్ర సంబంధించిన కరపత్రం ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ ఈనెల 24 నుండి ఆగస్టు02 వరకు మిర్యాలగూడ వరకు జరిగే సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని యువతను పట్టిపీడిస్తున్న గంజాయి,డ్రగ్స్ ఆన్లైన్ బెట్టింగ్ యాప్ లను అరికట్టి యువతను చైతన్యం చేయడానికి సైకిల్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వడ్డగాని మహేష్ ఉపాధ్యక్షులు కోనూరు గణేష్ బొడ్డుపల్లి శ్రీను గోలి సాయి కిరణ్ మేడి మనోజ్ నూతనకంటి లింగస్వామి ఆరూరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

### మోడల్ కళాశాలను సందర్శించిన
## బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు



**చౌటుప్పల్ జూలై 19 (సాక్ష్యం)** ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా వరుసగా గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు సంభవిస్తున్న నేపథ్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మోడల్ కళాశాలలో భీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న ఆహార వసతులపై సమగ్రంగా పరిశీలన చేపట్టి, మేనేజ్మెంట్‌కు కచ్చితంగా నాణ్యమైన మరియు ఆరోగ్యకరమైన భోజనమే అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. కళాశాల ప్రాంగణంలో పరిశుభ్రత లోపించడంతో చెట్లు, పొల్లు ఎక్కువగా పెరిగాయని, వాటిని తొలగించేందుకు, ముఖ్యంగా వంట గది నిర్మించేందుకు కావలసిన సౌకర్యాలను అందించేలా విద్యార్థి సంఘం తరఫున అధికారులకు సూచించాలని కళాశాల ప్రిన్సిపల్ కోరారు. వెంటనే స్పందించిన విద్యార్థి విభాగం ప్రతినిధులు తాము ఈ సమస్యలను సంబంధిత అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి, వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కళాశాలను సందర్శించిన వారిలో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం చౌటుప్పల్ మండల నాయకులు గంగాదేవి శివ, మున్సిపల్ నాయకులు ఊదరి రాకేష్. చింటు,సురేష్, అల్లి రేహన్, నాజర్ తదితరులు ఉన్నారు.

### బ్యాంక్ ఆఫ్ బరోడా
## (బీవోబీ)లో 118వ వ్యవస్థాపక వేడుకలు





**మెట్‌పల్లి (సాక్ష్యం న్యూస్ )** బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) 118వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మెట్ పల్లి బ్రాంచ్ లో గణంగానిర్వహించుకున్నారు, బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ మేనేజర్ రవికుమార్ మాట్లాడుతూ సంస్థని 1908 సంవత్సరంలో మహా రాజా సాయాజీ రావు గైక్వాడ్ 3 సంస్థని స్థాపించి వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ, అన్ని రంగాల వ్యాపార వర్గాల అభ్యున్నతిలో భాగస్వామిగా నిలిచేందుకు బ్యాంక్ ఎప్పుడు ముందుంటుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది మరియు వినియోగదారులకు పాల్గొన్నారు.

### నూతనంగా ఎంపిడిఓగా
## బాధ్యతలు చేపట్టిన పర్మి విజయ

**సాక్ష్యం న్యూస్ జులై 19 దంతాలపల్లి ప్రతినిధి** స్థానిక దంతాలపల్లి మండల కేంద్రంలో శనివారము నూతనంగా ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన పర్మి విజయ.వారు మరిపెడ మండల కేంద్రములో ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తూ బదిలీపై దంతాలపల్లి మండల కేంద్రములో ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టినారు.వారని స్థానిక మండల కార్యదర్శులు మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాతో సన్మానించినారు.ఈ కార్యక్రమములో ఎంపీఓ అప్సర్ పాషా, వేముల మల్లికార్జున్, ఆశబోయిన వెంకన్న, వీరబత్తిని నాగార్జున్, వెంకన్న, శ్రీకాంత్, సృజన, విజయ్, మధు తదితరులు పాల్గొన్నారు.



## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దు
### డీఎస్పీ శ్రీధర్ రెడ్డి





**కోదాడ జులై 19 (సాక్ష్యం)** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడవద్దు అని డీఎస్పీ శ్రీధర్ రెడ్డి తెలిపారు. కోదాడ పట్టణంలోని తొమ్మిదవ వార్డు సాలార్జంగ్ పేటలో టౌన్ సీఐ శివ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాటన్ సెర్చ్ లో పాల్గొని మాట్లాడారు. ఎస్పీ నరసింహం ఆదేశాల మేరకు కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు తెలిపారు.సరియైన పత్రాలు లేని 34 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలు స్వాధీనం చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దు అని తెలిపారు. పిల్లలపై ఖచ్చితంగా నిఘా ఉంచాలని తల్లిదండ్రులను ఉద్దేశించి తెలిపారు. కాలనీ ప్రజలకు దొంగతనాల , మాదగద్రవ్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో టౌన్ ఎస్సై లు సుధీర్ రెడ్డి, హనుమాన్ నాయక్, కాజా గౌడ్, మదర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు


### కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో
## చేరిన చిగురు సాయి ప్రసాద్ యాదవ్



**మల్కాజిగిరి జూలై 19 (సాక్ష్యం న్యూస్)** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సమక్షంలో మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ మల్లికార్జున్ నగర్ కు చెందిన చిగురు సాయిప్రసాద్ యాదవ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ నాయకత్వం పట్ల ఆకర్షితులై గతంలో తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిన విధానాలు నచ్చి పార్టీలో చేరినట్లు ప్రసాద్ యాదవ్ వెల్లడించారు. గౌతమ్ నగర్ డివిజన్ తో పాటు నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి స్థానిక నాయకత్వానికి సపోర్టుగా, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్లాలని కేటీఆర్ సూచించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, సురేష్, సాయి కృష్ణ, జై కృష్ణ, నిఖిల్, కార్తీక్, భాను, జాన్, సంజు తదితరులు పాల్గొన్నారు.

## అలనాటి పూర్వికులు నేతన్నలు

– ఆచరించిన పద్ధతి ప్రకారమే ప్రస్తుత పద్మశాలి కులబాంధవులు
– అమ్మవారికి పట్టు వస్త్రాలు







**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం నిజాంపూర్ గ్రామంలో తేది 19.7.2025 రోజు ఆషాఢ మాసం దుర్గా భవాని జాతర పురస్కరించుకొని గ్రామ పెద్దలు ప్రజలు నిర్ణయించినటువంటి వేడుక లో అలనాటి పూర్వికులు ఆచరించిన నేతన్నలు మగ్గం పనితో తయారు చేసినటువంటి పద్ధతి ప్రకారమే అమ్మవారి జాతరలో పద్మశాలి కుల బాంధవు లు నేతన్నల సంఘం ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి ఆలయం నుండి ప్రారంభమై అమ్మవారికి పట్టు వస్త్రాలు ఊరేగింపు తో వచ్చి సమర్పించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

### సోమవారం తసిల్దార్ కార్యలయం ముందు
## జరిగే ధర్నాను జయప్రదం చేయండి: సిపిఐ పిలుపు




**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లాసదాశివపేట పట్టణంలోని ఆరో వార్డు పరిధిలో సిద్ధపూర్ కాలనీలో గత ఏడు సంవత్సరాల క్రితం సిపిఐ ఆధ్వర్యంలో పూరి గుడిసెలు వేయడం జరిగింది వాటికి పట్టాలు ఇవ్వాలని సోమా వారం రోజు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు బుజ్జమ్మా పిలుపు నిచ్చారు అప్పటి బీ ర్ ఎస్ ప్రభుత్వానికి అనేక దఫాలుగా అర్జీలు వేడుకొన్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది ఇప్పుడు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది ప్రజాప్రభుత్వం ఏర్పడింది.కాబట్టి వేసుకున్న పూరి గుడిసెలకు పట్టాలు మంజూరు చేయాలని సోమవారం రోజునా తాసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ ఆధ్వర్యంలో దర్నా నిర్ణయించబడును ఇట్టి ధర్నాకు పార్టీ నాయకులు ప్రజా సంఘాల నాయకులు పూరి గుడిసె వాసులు అందరూ భారీగా విచ్చేసి సోమవారం జరిగే ధర్నాను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు ఇంకా ఈ కార్యక్రమంలో మునిపల్లి గంగమ్మ గొల్ల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

### గిరిజన తండాలో వీధి కుక్కల దాడిలో మృతి చెందిన
### బాలుని కుటుంబాని పరామర్శించి మనోధైర్యం తెలిపి
## ఆర్థిక సహాయం అందజేసిన సంఘ సేవకులు

తాజామాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త.!



**సాక్ష్యం న్యూస్ ,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని రూప్ల తండాలో జరుపుల ఓబ్య లావణ్య కుమారుడు నితిన్ వీధి కుక్కల దాడికి మృతిచెందగా ఆ బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం తెలిపి, సొంత నిధుల నుండిప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం నగదు 10000. వేల రూపాయల అందజేశారు. అలాగే ఆ చిన్నారి కుటుంబాని పరామర్శించిన తాజా మాజీ వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, వారి సొంత నిధుల నుండి 5000. వేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బుచ్చా నాయక్ మాలోత్ రూప్ల మాలోత్ రాము మాలోత్ వినోద్ మూడవత్ నర్సింగ్ జర్పుల రాజేందర్ తాండవాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



**చిట్యాల జూలై 19(సాక్ష్యం)** చిట్యాల ఏపూర్ గ్రామం డిఈసి కంపెనీ లో విద్యుత్ షాక్ తో అజిత్ బన్సాల్ మరణించడం జరిగింది.పోలీసుల వివరాల ప్రకారం మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మృతుడు తన భార్య పిల్లలతో కలిసి డిఈసి కంపెనీలో కూలి పనుల నిమిత్తం వచ్చి రెండు సంవత్సరముల నుండి కంపెనీ రూమ్ లోనే ఉ ంటూ పనులకు వెళ్తున్నారు శుక్రవారం నాడు వర్షం పడుతున్న సమయంలో తన నివాసం ఉంటున్న షెడ్డు పక్కన ఉన్న ఇనుపరాడును పట్టుకోగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ రావడంతో వెనువెంటనే నార్కట్పల్లి కామినేని ఆసుపత్రికి తరలించగా మార్గమధ్యంలోనే మరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు.మృతుని భార్య రాధాబన్సాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు మామిడి రవికుమార్ తెలిపారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి
సీఈవో ఎస్ ఎస్ రావు



**కోదాడ జులై 19 (సాక్ష్యం)** విద్యార్థులు నాలుగు సంవత్సరాలు క్రమశిక్షణతో చదివి ఫైనల్ ఇయర్ పరీక్షల కు సంసిద్ధమై ఉత్తమ ఫలితాలు సాధించాలని కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈవో ఎస్ఎస్ రావు అన్నారు. శనివారం పట్టణంలోని తేజ ఫార్మసీ కళాశాల 4 వ సంవత్సరం ప్రాజెక్ట్ వర్క్ పూర్తి చేసుకొని పరీక్షలకు సిద్ధంగా ఉన్న విద్యార్థుల ను అభినందిస్తూ మాట్లాడారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సన ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ గోపిరెడ్డి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### వెల్టూరు గ్రామంలో శ్రీ శివ
## పార్వతి పరమేశ్వర కళ్యాణ ఉత్సవాలు

**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం వెల్టూరు గ్రామంలో శ్రీ శివ పార్వతి పరమేశ్వర దేవస్థానం శివపార్వతుల కల్యాణోత్సవాలు లక్ష బిల్వ అర్చన కార్యక్రమం ఉ త్సవాలు

## అట్టహాసంగా బోనాల పండుగ







**నారాయణఖేడ్ జూలై 19( సాక్ష్యం న్యూస్ )** తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాముఖ్యమైన బోనాల పండుగను నారాయణఖేడ్ పట్టణంలోని విజేత హై స్కూల్లో శనివారం విద్యార్థులు, టీచర్లు కలిసి అట్టహాసంగా నిర్వహించారు. పిల్లల్లో సంస్కృతి సాంప్రదాయాల పట్ల ఆసక్తి పెంపొందించడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని అమ్మవారికి బోనాలు సమర్పించడం తెలంగాణ సంస్కృతి, హిందూ సనాతన సంస్కృతి సాంప్రదాయాలను చిన్నపిల్లలకు తెలియజేసేలా స్కూల్ విద్యార్థులకు అమ్మవారి సాంప్రదాయ దుస్తులను ధరించి వేపాకులతో మట్టి కుండలో బోనం వండి నైవేద్యం సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

### విన్నపాన్ని ఆచరణలో పెట్టిన
## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగరావు



**మెట్ పల్లి (సాక్ష్యం న్యూస్)** పట్టణం లోని పూసల కులస్తుల విన్నపాన్ని పరిశీలించి శనివారం రోజు నా 11వ వార్డులో గల పూసల కులస్తుల స్మశాన వాటిక స్థలాన్ని మరియు రాకపోకలకు గల ఇబ్బందులను స్వయంగా కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ రావు పరిశీలించి మున్సిపల్ కమిషనర్ మరియు డి ఈ లను ఆదేశించి తగు చర్యలు తీసుకొని స్మశాన వాటికకు రోడ్డు నిర్మాణం చేయాలని ఆదేశించి నారు ఇట్టి కార్యక్రమంలో 11 వార్డు ఇంచార్జ్ కొమిరెడ్డి లింగారెడ్డి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం 70 మంది పూసల సంఘం సభ్యులు మరియు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు , నియోజకవర్గ ఇన్చార్జ్ తో పాటు మాజీ ఎంపీటీసీ సుంకేట ఆనంద్ మెట్పల్లి మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి కుస్తాపూర్ సర్పంచ్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

### అంబర్ నగర్ బస్తీ కోసం
## ప్రమోద్ కుమార్ గుప్తా నాని నాగరాజు కెమెరాల అందజేత



**సికింద్రాబాద్, సాక్ష్యం జూలై 19** సికింద్రాబాద్ అసెంబ్లీ బౌద్ధ నగర్ డివిజన్ అంబర్ నగర్ వాసి ప్రమోద్ కుమార్ గుప్తా, నాని నాగరాజు కలిసి వారసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో వచ్చే అంబర్ నగర్ లో ప్రజలు సురక్షితంగా ఉండడానికి అలాగే ఎటువంటి హింసాత్మక ఘటనలు జరగకుండా నిఘా ఉండడానికి కెమెరాలను డీసీపీ అంజయ్య, ఏసీపి శశాంక్ రెడ్డి సమక్షంలో వారసిగూడ పోలీస్ స్టేషన్ సిఐ మధుసూదన్ రెడ్డి, ఎస్సై సునీత గార్లకు నిఘా కెమెరాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కందడి నాగేశ్వర్ రెడ్డి బౌద్ధ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ సాయి ప్రసాద్ గౌడ్, కె ఎస్ నరహరి, ఎం మహేష్ యాదవ్, పంపరి ఉపేందర్, వినయ్ గుప్తా పాల్గొన్నారు.

### వృద్ధ దంపతుల అనారోగ్య, ఆర్థిక పరిస్థితులపై
## మానవత్వ హృదయంతో స్పందించిన ఎస్సై నందికర్



**మల్దకల్ సాక్ష్యం జూలై 19 :** శనివారం మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన వృద్ధాప దంపతులు కర్రెన్న సవారమ్మ,వారి మనవరాలు విద్యార్థిని శృతి అనారోగ్య కారణంగా ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సందర్భాన్ని ఆశావర్కర్ ఎస్.కాంతమ్మ, జర్నలిస్ట్ ఎస్.తిరుమలేష్ ద్వారా తెలుసుకున్న మల్దకల్ ఎస్ఐ.నంధీకర్, బిజ్వారం గ్రామంలోని కర్రెన్న,సవారమ్మ నివాసానికి చేరుకొని మానవత్వంతో స్పందించి నెల రోజులపాటు అవసరమయ్యే నిత్యవసర సరుకులను అందించి వీరి ఆస్పత్రుల ఖర్చుల నిమిత్తమై 10 వేల రూపాయలను నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ.నంధీకర్ మాట్లాడుతూ, కర్రెన్న, సవారమ్మ దంపతులు వారి మనవరాలు శృతి అనారోగ్యం,ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న విషయాన్ని మీడియా ద్వారా తెలుసుకొని నా వంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశామని అన్నారు. సమాజంలో ఇలాంటి నిరుపేదరికంలో ఉన్నవారికి మన వంతుగా సహాయం అందిస్తే మనోధైర్యంతో పాటు గొప్ప భరోసా ఇచ్చిన వాళ్ళం అవుతామని అన్నారు. ఈ సందర్భంలో కానిస్టేబుల్ తిప్పారెడ్డి, లక్ష్మన్న, హోంగార్డు మురళి,సామాజిక కార్యకర్తలు బిజ్వారం ఎస్.తిమ్మోతి, ఎస్.కర్రెన్న, ఎస్.యువరాజ్ తదితరులు ఉన్నారు.

## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

- మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్
- ట్రాక్టర్ డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి
- పగడ్బందీగా ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక రవాణా



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సాక్ష్యం జూలై 19** నారాయణపేట జిల్లా ఉమ్మడి మద్దూరు మండలంలోని లింగల్ చేడ్ వాగు నుంచి ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక రవాణా జరుగుతుంది. ఈ సందర్భంగా ఎస్సై ఇసుక ట్రాక్టర్లను అపి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మద్దూరు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని పేరొన్నారు. ఇసుక రీచ్‌ల నుంచి ఇసుక తెచ్చేవారు అనుమతి పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు పేరుపైన వచ్చిన ఇసుకను ప్రైవేటు వ్యక్తులకు అమ్మినట్లయితే అలాంటి వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇసుకను ఆన్‌లైన్‌లో ఎవరి పేరు మీద బుక్ చేసుకుంటే అకడే సరఫరా చేయాలని ఆదేశించారు. ట్రాక్టర్ నడిపే డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ కచ్చితంగా ఉండాలని మరియు ట్రాక్టర్ యొక్క పత్రాలు కూడా ఉండాలని ఆదేశించారు. ఇసుక ట్రాక్టర్లను రోడ్లపై ఆపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, అలాంటి వారిపై ట్రాఫిక్ నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేయబడుతాయని తెలిపారు. అక్రమ ఇసుక రవాణా జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.

## నేడు నర్వ మండల బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

- ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

**నరువ సాక్ష్యం జూలై 19** నారాయణపేట జిల్లా నర్వ మండలం పరిధిలోని రాయికోడు గ్రామ శివారులో పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ పొలం వద్ద ఆదివారం ఉదయం 10 గంటలకు టిఆర్ఎస్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు, ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, సుచరిత మేడం పాల్గొంటారని తెలిపారు,. ఈ విస్తృత స్థాయి సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాల టిఆర్ఎస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు ప్రతినిధులు మాజీ సర్పంచ్లు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, ఉదయం 10 గంటలకు ఆయా గ్రామాల టిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు వేదిక వద్దకు వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలి

- దంతాలపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం పల్లా వేణు మాధవరెడ్డి





**సాక్ష్యం న్యూస్ జులై 19 దంతాలపల్లి ప్రతినిధి** దంతాలపల్లి మండలం వాల్య తండా ప్రాథమిక పాఠశాలలో శనివారము టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ పి లక్ష్మీనరసింహారావు జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఉపాధ్యాయులు చింతల మానస,సురేష్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు సుమారు 6000 రూపాయల విలువగల టై,బెల్టు,నోటుబుక్స్,స్టేషనరీ వస్తువులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి.వేణుమాధవరెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన దంతాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పల్లా వేణుమాధవ్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చింతల మానస సురేష్ ఆర్థిక సహకారంతో టై, బెల్ట్,నోటుబుక్స్,స్టేషనరీ వస్తువులు అందించడం అభినందనీయమని, చిన్నారులు విద్యలో రాణించి, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సదుపాయాలను కల్పిస్తుందని,గ్రామీణ ప్రాంతంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గుచూపి తమ పిల్లలను సర్కారు పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది. టీచర్స్ క్లబ్ అధ్యక్షులు ఎద్దు వెంకన్న మాట్లాడుతూ.. టీచర్స్ క్లబ్ సేవే మార్గం సేవే లక్ష్యంతో పనిచేస్తుందని,ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో వారికి అవసరమైన సామాగ్రిని అందిస్తున్నామని,విద్యార్థులకు సామాగ్రి అందించిన చింతల సురేష్ మానస అభినందించడం జరిగింది. పూర్వ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని,నేటి బాలలే రేపటి పౌరులని,విద్యార్థి దశలో ఉన్న విద్యార్థులంతా ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చక్కటి విద్యను అభ్యసించడం వల్ల వారి భవిష్యత్ బాగుంటుందని, మంచి ఆదర్శవంతమైన పౌరులుగా పాఠశాల వారిని తీర్చిదిద్దుతుందని అన్నారు. వాల్య తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రియాంక మాట్లాడుతూ టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మా పాఠశాల విద్యార్థులకు టై బెల్టు నోటుబుక్స్ అతిథి భోజనం అందించడం అభినందనీయమని టీచర్స్ క్లబ్ ధన్యవాదాలు తెలిపారు. వాల్య తండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు చింతల మానస మాట్లాడుతూ తన పుట్టినరోజు విద్యార్థుల మధ్య జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ క్లబ్ కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్, కోశాధికారి తోట రమేష్,ఫాస్ట్ ప్రెసిడెంట్ రాయపెల్లి యాకయ్య, బిరుశెట్టి గూడెం ప్రధానోపాధ్యాయులు డి నగేష్, ఉపాధ్యాయులు బి.విజయ్,అంగన్వాడి సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా శక్తితో ఆర్థిక చేయూత ఎంఎల్ఏ పర్ణిక రెడ్డి



**మహబూబ్ నగర్ సాక్ష్యం జూలై 19 :** మహిళలను ఆర్థికంగా చేయూత నందించేందుకు మహిళా శక్తి ద్వారా పలు కార్యక్రమాలు ప్రభుత్వం అమలు చేస్తుందని నారాయణ పేట ఎమ్మెల్యే డా. పర్ణికా రెడ్డి అన్నారు. ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలకు పెద్ద సంఖ్యలో కోయిలకొండ మండల మహిళలు హాజరవడం సంతోషంగా ఉందని అన్నారు. శనివారం కోయిలకొండ మండలం లోని ఆచార్యపురం వీరభద్ర స్వామి ఆలయం వద్ద నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి సంబరాలలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత బి.అర్.ఎస్ ప్రభుత్వం మహిళా సోదరీమణులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదని, ప్రజా పాలన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క ఆలోచనతో వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అంద చేస్తున్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయక సంఘాల లో మహిళలు సభ్యులుగా చేరి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలలక కమిటీలకు మహిళా సంఘాల నుండి అధ్యక్షులు గా నియమించినట్లు. పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టు పనులు హిళా సంఘాలకే అప్పగించడం జరిగిందని తెలిపారు మొబైల్ ఫిష్ యూనిట్, ఆర్టీసీ అద్దె బస్సుల ద్వారా ఆదాయం, మహిళలకి లోన్ బీమా, ప్రమాద బీమా అంద చేస్తున్నట్లు తెలిపారు నియోజకవర్గంలో ఐదు మందికి ప్రమాద బీమా అంద చేసినట్లు నారాయణపేట నియోజకవర్గంలో జిల్లా మహిళా సమాఖ్య ద్వారా నారాయణ పేటలో పెట్రోల్ బంక్ ముఖ్యమంత్రి చే ఫిబ్రవరి నెలలో ప్రారంభించడం జరిగింది, సోలార్ విద్యుత్ ప్లాంట్ లు మహిళా సోదరిమణులు ద్వారా నిర్వహించేందుకు ఒప్పందాలు చేసుకొని ఇప్పుడు ట్రయల్ బేసిస్ మీద నియజకవర్గానికి ఒకటి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోయిలకొండ మండలంలో 94 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసినట్లు, ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో ఇన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించింది అంటే అది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కోయిలకొండ మండలంలో కరెంట్ సమస్యలు లేకుండా రామ్ పూర్, కోయిలకొండ, అంకిలంలో దాదాపు 10 కోట్లతో మూడు సబ్ స్టేషన్లు మంజూరు చేసుకొని సబ్ స్టేషన్లకు శంఖుస్థాపన చేసుకున్నామని తెలిపారు ఇందిరా మహిళా శక్తి భవన్ నారాయణ పేటనియోజకవర్గంలో 5 కోట్లతో మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు,రెండు లక్షల లోపు రుణ మాఫీ, 200 యూనిట్ ల లోపు ఉచిత కరెంట్, కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గంలో కోయిలకొండ వద్ద ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం సంతోషంగా ఉందని, పెద్ద సంఖ్యలో మహిళలు హాజరవడం. సంతోషించాల్సినా విషయమని, మహిళా శక్తి కార్యక్రమం ద్వారా ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గేదెలు, పౌల్ట్రీ ఫామ్ లు, చిన్న వ్యాపారాలు ఇలాంటి చాలా కార్యక్రమాలకు రుణాలు అందించినట్లు తెలిపారు. .ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, ముఖ్యమంత్రి మహిళల ద్వారా చేసే కార్యక్రమాలు విజయవంతం అయ్యాయని తెలిపారు. స్కూల్ యూనిఫాం లు మహిళ సంఘాల ద్వారా కుట్టడం, మహిళ సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోలు నిర్వహించడం జరిగింది. ఇందిరమ్మ ఇళ్ల మహిళలకు ఇవ్వడం, సోలార్ పవర్ యూనిట్ లను మహిళలను పారిశ్రామిక వేత్తలు గా తీర్చిదిద్దబోతున్నామని, గో డౌన్ ల నిర్వహణ, పెట్రోల్ బంకులు నిర్వహించడం వంటివి మహిళ ల జరిగేలా చూస్తున్నామని. మహిళలకు ఆదాయం వస్తే కుటుంబం బాగు పడుతుందని. ఊరు బాగాపడేందుకు మహిళలు కలిసి పనిచేయాలని, మహిళలు సంఘాలలో చేరాలని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డి.అర్.డి. ఓ నరసింహులు, అడిషనల్ డిఆర్డిఓ శారద, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగల ఇందిరా మహిళ శక్తి సంబరాలు









**గద్వాల సాక్ష్యం జూలై 19** ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని, మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలని గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం గట్టు మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ,మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే నియోజకవర్గం అన్ని రంగాలలో ముందుకు వెళుతుందన్నారు. గట్టు మండల అభివృద్ధి కోసం 780 ఇద్దరమ్మా గృహాలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గట్టు మండలం గతం కంటే అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చెందుతుందని,మండలం వ్యవసాయంపై ఆధారపడినందును వ్యవసాయానికి అవసరమైన ఇరిగేషన్ నీటి కాలువలు,త్రాగునీటి సదుపాయంతో పాటు రోడ్ల నిర్మాణం,విద్యాభివృద్ధికి విశేష కృషి చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయడం జరుగుతుందని ఎవరు కూడా నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు ప్రత్యేక పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం సోలార్ విద్యుత్ ప్లాంట్ లు, పెట్రోల్ బంకులు,మహిళా శక్తి క్యాంటీన్లు, బస్సులకు యజమానులుగా చేస్తుందని అన్నారు. గోనుపాడు, అలంపూర్ లలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అలాగే పెట్రోల్ బంక్ ఏర్పాటుకు ప్రభుత్వ స్థలం కేటాయించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళల కోసం ప్రభుత్వం కొత్తగా గట్టు మండలానికి 1,700 రేషన్ కార్డులు అందించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు పనులను వేగవంతం చేసి నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసుకోవాలని కోరారు. అంతేగాక 2,030 కోట్ల రూపాయల రుణాలను మహిళా సంఘాలకు మంజూరు చేయడం జరిగిందని,ఏప్రిల్ మాసం నుండి సెప్టెంబర్ మాసం వరకు ఐదు కోట్ల రుణ మాఫీ చేయడం జరిగిందని తెలియజేశారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందే విధంగా ప్రభుత్వం చర్య చేపట్టినందున ఇట్టి అవకాశాన్ని సదివినయోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘం సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షలను బీమా పథకం క్రింద వారి కుటుంబానికి అందజేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని మహిళలు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించి చదివించాలన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించాలని కోరారు. గట్టు మండలంలో ప్రస్తుతం 50 శాతం అక్షరాస్యత ఉందని,రాబోవు రోజులలో ఆడపిల్లలను బాగా చదివించి అక్షరాస్యతను 100 శాతానికి పెంచాలని ఆకాంక్షించారు. కేంద్ర ప్రభుత్వం గట్టు మండల అభివృద్ధికి కోటి రూపాయలను మంజూరు చేయడం జరిగిందని, ఇట్టి నిధులతో గట్టు మండలంలో అభివృద్ధి పనులు చేపడతామని అన్నారు. మహిళా సంఘాల అభివృద్ధితో పాటు అక్షరాస్యతను పెంపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు రూ. 7.25 కోట్ల బ్యాంకు రుణాల చెక్కు,రూ. 47.96లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ తో కలిసి శాసనసభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు,సెర్ప్ డైరెక్టర్ జమున,మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల హనుమంతు,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రభావతి,మహిళా సంఘాల సభ్యులు,మహిళలు,స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఆసియా కప్ 2025 నుంచి వైదొలగాలని భారత్ నిర్ణయం?

మరికొద్ది నెలల్లో జరగబోయే ఆసియా కప్‌పై ఉత్కంఠ నెలకొంది. జులై 24న బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరగనున్న ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశానికి వ్యతిరేకంగా బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. బంగ్లాలో నెలకొన్న రాజకీయ అనిశ్చితి పరిస్థితులు, ఆ దేశంతో భారత్ సంబంధాలు అంతత మాత్రంగా ఉన్న నేపథ్యంలో ఏసీసీ సమావేశం వేదికను మార్చాలని బీసీసీఐ డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. ఒకవేళ ఏసీసీ సమావేశ వేదికను ఢాకా నుంచి మార్చకపోతే ఆ మీటింగ్‌లో ఆమోదించిన ఏ తీర్మానాన్ని అయినా బహిష్కరిస్తామని భారత క్రికెట్ బోర్డు స్పష్టం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో ఆసియా కప్ జరగడంపై సందిగ్ధం నెలకొంది. బంగ్లాదేశ్‌లోని ఢాకాలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) వార్షిక సర్వసభ్య సమావేశం జులై 24 న జరగనుంది. అక్కడ జరగబోయే ఏసీసీ మీటింగ్ హాజరుకామని ఇదివరకే భారత్ సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇప్పటికే బంగ్లాదేశ్‌తో




భారత్ వన్డే, టీ20 సిరీస్‌లను బీసీసీఐ వాయిదా వేసింది. 2026 సెప్టెంబర్ నాటికి పోస్ట్‌పోన్ చేసింది. అంతర్జాతీయ షెడ్యూల్ కఠినంగా ఉండటంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. కానీ బంగ్లాలో రాజకీయ అనిశ్చితి కారణంగా ఆటగాళ్ల భద్రత కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కాగా, ఆసియా క్రికెట్ కౌన్సిల్‌కి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్, ఆ దేశ మంత్రి మొహ్సిన్ నఖ్వీ నేతృత్వం వహిస్తున్నారు. ఆ ఏసీసీ సమావేశం విషయంలో భారత్ పై ఒత్తిడి తీసుకురావడానికి మొహ్సిన్ నఖ్వీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఏసీసీ వేదికను మార్చమని బీసీసీఐ కోరిందని, ఇంకా ఆయన స్పందన రాలేదని సమాచారం."ఏసీసీ సమావేశ వేదిక ఢాకా నుంచి మారితేనే ఆసియా కప్ జరుగుతుంది. ఏసీసీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ సమావేశం కోసం భారత్‌పై అనవసరమైన ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. వేదికను మార్చమని ఇప్పటికే కోరాం. కానీ ఎటువంటి స్పందన రాలేదు. మొహ్సిన్ నఖ్వీ ఢాకాలో సమావేశాన్ని కొనసాగిస్తే అందులో తీసుకున్న ఏ నిర్ణయాన్నైనా బీసీసీఐ బహిష్కరిస్తుంది" అని బీసీసీఐ వర్గాలు పేర్కొన్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈ ఏడాది సెప్టెంబర్లో ఆసియా కప్ జరగాల్సి ఉంది. ఈ టోర్నీ నిర్వహించే హక్కులు భారత్‌కు దక్కాయి. ఏసీసీ ఇంకా టోర్నమెంట్ షెడ్యూల్ లేదా వేదికను ప్రకటించలేదు. 2023లో పాక్‌లో ఆసియా కప్ ఆడేందుకు భారత్ వెళ్లలేదు. అప్పుడు భారత్ ఆడే మ్యాచ్‌లు తటస్థ వేదికైన శ్రీలంకలో జరిగాయి. ఈ ఏడాది ప్రారంభంలో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ కూడా తటస్థ వేదికైన దుబాయ్‌లో జరిగింది. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌తో భారత్, పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న క్రమంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆసియా కప్ టోర్నీ నుంచి వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు వార్తలు వచ్చాయి. బీసీసీఐ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా సంస్థలు కథనాలు పేర్కొన్నాయి. దీనిపై ఇప్పటికే ఆసియా క్రికెట్ మండలి (ఏసీసీ)కి భారత బోర్డు సమాచారం ఇచ్చినట్లు సదరు కథనాలు వెల్లడించాయి. తద్వారా ఈ ఏడాది సెప్టెంబరులో జరిగే పురుషుల ఆసియా కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ అయిన భారత జట్టు ఆడే అవకాశాలు లేనట్లు స్పష్టం చేశాయి. ఇక, మహిళల ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్ నుంచి కూడా వైదొలగాలని బీసీసీఐ నిర్ణయించినట్లు కథనాలు వచ్చాయి. ఈ క్రమంలో ఈ వార్తలపై బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వివరణ ఇచ్చారు. ఈ ఊహాగానాలను ఖండించారు. ఆసియా కప్, ఉమెన్స్ ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్‌లో పాల్గొనకూడదని బీసీసీఐ నిర్ణయించినట్లు కొన్ని వార్తా నివేదికలు తమ దృష్టికి వచ్చాయన్నారు. అలాంటి వార్తల్లో ఎలాంటి నిజం లేదని తెలిపారు. ఏసీసీ ఈవెంట్‌లకు సంబంధించి బీసీసీఐ ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ఈ వార్తా కథనాలను ఊహాజనితమైనవిగా కొట్టిపారేశారు.

# జడేజా రాణించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది

ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మూడవ టెస్ట్ మ్యాచ్ లార్డ్స్‌లో జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు 22 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు భారత్ గెలవడానికి 193 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కానీ ప్రతిస్పందనగా భారత జట్టు 170 పరుగులు చేసి ఆలౌట్ అయింది. రెండవ ఇన్నింగ్స్‌లో టీం ఇండియా బ్యాట్స్‌మెన్ ఎవరూ క్రీజులో ఉండి బ్యాటింగ్ చేయలేకపోయారు. దీంతో చివరికి ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని ఇంగ్లాండ్ నిర్ణయించుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 387 పరుగులు చేయగలిగింది. ఇంగ్లాండ్ తరపున జో రూట్ తొలి ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 104 పరుగులు చేశాడు. అతనితో పాటు, జేమీ స్మిత్ 51 పరుగులు, బ్రైడాన్ కార్స్ 56 పరుగులు అందించారు. దీనికి ప్రతిస్పందనగా, టీం ఇండియా కూడా తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులు చేయగలిగింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ తరఫున కెఎల్ రాహుల్ సెంచరీ సాధించగా, అతనితో పాటు రిషబ్ పంత్ 74 పరుగులు, రవీంద్ర జడేజా 72 పరుగులు చేశారు. ఇంగ్లాండ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు, వారి బ్యాట్స్‌మెన్ అక్కడ కూడా ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో, ఇంగ్లీష్ జట్టు వరుసగా వికెట్లు కోల్పోతూనే ఉంది. అక్కడ కూడా జో రూట్ జట్టు తరఫున అత్యధికంగా 40 పరుగులు చేశాడు. అతనితో పాటు కెప్టెన్ బెన్ స్టోక్స్ 33 పరుగులు, హ్యారీ బ్రూక్ 23 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ తరపున వాషింగ్టన్ సుందర్ అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు. జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లాండ్ జట్టు 192 పరుగులు చేయగలిగింది. ఈ టెస్ట్ సిరీస్‌లో టీం ఇండియా బ్యాట్స్‌మెన్ ప్రదర్శన చూస్తుంటే.. 193 పరుగుల లక్ష్యాన్ని భారత్ చాలా సులభంగా చేరుకుంటుందని అంతా భావించారు. కానీ టెస్ట్ మ్యాచ్‌లో నాల్గవ ఇన్నింగ్స్ ఒత్తిడి వేరే స్థాయిలో ఉంటుంది. భారత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కూడా ఇలాంటిదే కనిపించింది. నాల్గవ ఇన్నింగ్స్‌లో, భారత బ్యాట్స్‌మెన్ ఒత్తిడికి లోనయ్యారు. యశస్వి జైస్వాల్ అయినా, శుభ్‌మాన్ గిల్ అయినా, కరుణ్ నాయర్ అయినా, ఎవరూ క్రీజులో ఉండి బ్యాటింగ్ లో రాణించలేకపోయారు. టాప్ ఆర్డర్‌లో కెఎల్ రాహుల్, లోయర్ ఆర్డర్‌లో రవీంద్ర జడేజా జట్టును గెలిపించడానికి తీవ్రంగా శ్రమించారు. కానీ వారికి మరే ఇతర బ్యాట్స్‌మన్ నుండి సపోర్ట్ లేకుండా పోయింది. చివరికి మొత్తం భారత జట్టు 170 పరుగులకే పరిమితమైంది. ఇంగ్లాండ్ తరపున ఆర్చర్ రెండవ ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టగా.. బెన్ స్టోక్స్, బ్రైడాన్ కార్స్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. ఈ ఇన్నింగ్స్‌లో జడేజా హీరోగా నిలిచారు. 181 బంతుల్లో 61 పరుగులు చేసి అజేయంగా తిరిగి వచ్చాడు.

# మరో రికార్డుపై రూట్ గురి!




ఇంగ్లాండ్ వెటరన్ బ్యాటర్ జో రూట్ మరో అరుదైన ఘనత ముందు నిలిచాడు. ఈనెల 23 నుంచి జరిగే నాలుగో టెస్టులోనే ఈ మైలురాయిని అందుకోవాలని అతని అభిమానులు కోరుకుంటున్నారు. ప్రస్తుతం టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో రూట్ ఐదో స్థానంలో ఉన్నాడు. తను ఇప్పటివరకు 156 టెస్టుల్లో 285 ఇన్నింగ్స్ ఆడి 13,259 పరుగులు చేశాడు. మరో 120 పరుగులు చేస్తే, ఈ జాబితాలో ఏకంగా తను రెండో స్థానానికి ఎగబాకుతాడు. ఈక్రమంలో మాంచెస్టర్ టెస్టులోనే తను ఈ ఘనత సాధించాలని కోరుకుంటున్నాడు. ఇక ఐదు టెస్టుల అండర్సన్–టెండూల్కర్ సిరీస్ లో ఇప్పటి వరకు 258 పరుగులు చేసిన రూట్.. ఎనిమిదో స్థానంలో నిలిచాడు. ఇందులో ఒక సెంచరీ, ఒక అర్ధ సెంచరీ ఉన్నాయి. నాలుగో టెస్టు వేదికైన మాంచెస్టర్ లో రూట్ కి తిరుగులేని రికార్డు ఉంది. ఈ వేదికపై అత్యధిక టెస్టు పరుగులు చేసిన బ్యాటర్ గా రికార్డు నెలకొల్పాడు. ఇప్పటివరకు 11 టెస్టులాడిన రూట్.. 19 ఇన్నింగ్స్ ల్లో 978 పరుగులు చేశాడు. సగటు 65.20 కావడం విశేషం. ఇందులో ఒక సెంచరీ, ఏడు ఫిఫ్టీలు ఉన్నాయి. అత్యధిక స్కోరు 254 కావడం విశేషం. ఇక అత్యధిక పరుగులు చేసిన జాబితాలో భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ టాప్ ప్లేస్ లో నిలిచాడు. తను 200 టెస్టులలో 329 ఇన్నింగ్స్ ఆడి 15, 921 పరుగులు చేశాడు. ఇందులో 51 సెంచరీలు, 68 ఫిఫ్టీలు ఉన్నాయి. సగటు 53.78 కాగా, అత్యధిక స్కోరు 248 నాటౌట్. ఇక లీడింగ్ రన్ స్కోరర్స్ లో రూట్ కంటే ముందు.. నాలుగో స్థానంలో భారత మాజీ కోచ్, దిగ్గజం రాహుల్ ద్రవిడ్ ఉన్నాడు. తను 164 టెస్టుల్లో 13, 288 పరుగులు చేశాడు. అతని తర్వాత మూడో స్థానంలో జాక్వస్ కలిస్ (166 టెస్టుల్లో 13,289 పరుగులు),రెండో స్థానంలో ఆస్ట్రేలియన్ గ్రేట్ రికీ పాంటింగ్ (168 టెస్టుల్లో 13,378 పరుగులు) ఉన్నాడు. తొలుత 31 పరుగులు చేస్తే కలిస్ ను రూట్ దాటేస్తాడు. ఆ తర్వాత మరో 90 పరుగులు చేస్తే పాంటింగ్ ను కూడా రూట్ దాటేయగలడు. అప్పుడు లీడింగ్ రన్ స్కోరర్ లిస్టులో రూట్ రెండో స్థానానికి ఎగబాకుతాడు. అన్నీ అనుకున్నట్లు జరిగి, మాంచెస్టర్ టెస్టులోనే ఈ ఘనత సాధించాలని రూట్ అభిమానులు కోరుకుంటున్నారు. ఇక రూట్ టెస్టు కెరీర్ విషయానికొస్తే ఇప్పటివరకు 156 టెస్టులాడిన ఈ ఇంగ్లీష్ బ్యాటర్.. 285 ఇన్నింగ్స్ లో 13,259 పరుగులు సాధించాడు. ఇందులో 37 సెంచరీలు, 66 ఫిఫ్టీలు ఉన్నాయి. సగటు 50.80 కాగా, అత్యధిక స్కోరు 262 కావడం విశేషం.

# యార్క్‌షైర్ కౌంటీ క్రికెట్ క్లబ్‌తో రుతురాజ్ గైక్వాడ్ ఒప్పందం రద్దు



భారత క్రికెటర్, చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ వ్యక్తిగత కారణాలతో యార్క్‌షైర్ కౌంటీ క్రికెట్ క్లబ్‌తో తన ఒప్పందం నుంచి వైదొలిగాడు. ఈ వార్తను యార్క్‌షైర్ క్రికెట్ క్లబ్ శుక్రవారం (జులై 18న) అధికారికంగా ప్రకటించింది. ఇండియా 'ఏ' జట్టు మాజీ కెప్టెన్ రుతురాజ్, జులై 22న సర్రే జట్టుతో జరగనున్న తన మొదటి కౌంటీ మ్యాచ్‌లో బరిలోకి దిగుతాడని చాలా మంది ఆశించారు. అయితే రుతురాజ్ గైక్వాడ్ ఇంగ్లాండ్‌కు రాలేదని యార్క్‌షైర్ కౌంటీ ధ్రువీకరించింది. వ్యక్తిగత కారణాల వల్ల రుతురాజ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రుతురాజ్ గైక్వాడ్ ఆకస్మికంగా వైదొలగడానికి గల సరైన కారణం ఇప్పటివరకు వెల్లడి కాలేదు. రుతురాజ్ గైక్వాడ్ వైదొలగడంపై యార్క్‌షైర్ జట్టు ప్రధాన కోచ్ ఆంథోనీ మెక్‌గ్రా తన నిరాశను వ్యక్తం చేశాడు. ప్రధాన కోచ్ ఆంథోనీ మెక్‌గ్రా మాట్లాడుతూ, "దురదృష్టవశాత్తు రుతురాజ్ గైక్వాడ్ వ్యక్తిగత కారణాలతో ప్రస్తుతం రావడం లేదు. ఈ సీజన్‌లో రుతురాజ్ మా జట్టులో ఉండడకపోవడం నిరాశ కలిగిస్తుంది. అతను వైదొలగడానికి గల కారణాన్ని నేను చెప్పలేను. కానీ అంతా సవ్యంగా జరుగుతుందని ఆశిస్తున్నాము. రుతురాజ్ బదులుగా ప్రత్యామ్నాయ ఆటగాడిని బరిలోకి దింపగలమా అనేది పరిశీలిస్తున్నాం. కానీ మ్యాచ్‌కు ఇంకా రెండు లేదా మూడు రోజులు మాత్రమే మిగిలి ఉన్నందున ప్రత్యామ్నాయ ఆటగాడిని ఎంచుకోవడం కష్టం." అని వెల్లడించాడు. రుతురాజ్ గైక్వాడ్ యార్క్‌షైర్ జట్టు తరపున ఐదు ఫస్ట్–క్లాస్ మ్యాచ్‌లలో, లిస్ట్ 'ఏ' మ్యాచ్‌లలో ఆడటానికి ఒప్పందం చేసుకున్నాడు. అంతకుముందు ఐపీఎల్ 2025 టోర్నమెంట్ ప్రారంభంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు నాయకత్వం వహించిన రుతురాజ్.. మోచేతి గాయం కారణంగా టోర్నమెంట్ మధ్యలో వైదొలిగాడు. ఏప్రిల్ 8 తర్వాత అతను ఏ అధికారిక మ్యాచ్‌లోనూ ఆడలేదని గమనార్హం. ఇటీవల భారత 'ఏ' జట్టుతో ఇంగ్లాండ్‌కు పయనమైన రుతురాజ్ గైక్వాడ్ అక్కడ ప్రాక్టీస్ మ్యాచ్‌లలో పాల్గొన్నాడు. అయినప్పటికీ, అనధికారిక టెస్ట్ సిరీస్‌లలో అతను బరిలోకి దిగలేదు. అతని కౌంటీ మ్యాచ్‌లో పాల్గొనడం అతని క్రికెట్ జీవితంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా మారుతుందని ఆశించగా, ఈ ఆకస్మిక వైదొలగడం అతని అభిమానులలో తీవ్ర నిరాశను కలిగించింది.

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో 'జాతీయ క్రీడా పాలన బిల్లు

## పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు

**సోమవారం నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టనున్న జాతీయ క్రీడా పాలన బిల్లు, భారత్ క్రీడా రంగంలో కొత్త శకానికి నాంది పలుకుతుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఇదొక చారిత్రాత్మకమైన బిల్లుగా అభివర్ణించారు.'ఇప్పుడు ఈ బిల్లు ఆమోదం సజావుగా జరుగుతుందని ఆశిస్తున్నా. ఇంకా రెండు అంశాలు ఉన్నాయి. ఖేలో భారత్ నీతి, యాంటీ డోపింగ్ సవరణ బిల్లు. ఈ రెండు బిల్లులతో కలిపి పార్లమెంట్‌లో చర్చించనున్నాం. సభ్యులంతా కచ్చితంగా చురుకుగా పాల్గొంటారని అనుకుంటున్నా. కొత్త బిల్లు ఆమోదం పొందిన తర్వాత, దేశంలో ఒక కొత్త క్రీడా సంస్కృతికి నాంది పలుకుతుంది. ఇప్పటికే ఖేలో ఇండియా కార్యక్రమం క్రీడలపై అవగాహనను పెంచింది' అని కిరణ్ రిజిజు అన్నారు.**

2019 నుంచి 2021 వరకు రెండు సంవత్సరాలు పాటు కిరెణ్ రిజిజు కేంద్ర క్రీడల మంత్రిగా ఉన్నారు. ఇక ఈ బిల్లు జాతీయ క్రీడా సమాఖ్యలు, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్‌లో సుపరిపాలన కోసం స్పష్టమైన చట్రాన్ని రూపొందించడానికి ప్రయత్నిస్తోంది. ఎన్ఎస్ఎఫ్‌లు గుర్తింపు



ఇవ్వడం, నిధులు మంజూరు చేయడం వంటి అంశాలు ఈ బిల్లులో ఉంటాయి. అంతేకాకుకండా క్రీడా నిర్వహణదారుల కోసం రెగ్యులేటరీ బోర్డును ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. పరిపాలనా, ఆర్థిక, నైతిక ప్రమాణాల అమలును ఈ నియంత్రణ బోర్డు పర్యవేక్షించనుంది. ఈ బిల్లులో భాగంగా నియంత్రణ బోర్డుతో పాటు నైతిక, వివాద పరిష్కార సంఘాలు ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. ఇవి పరిపాలనలో పాదర్శకతను తీసుకురావడమే కాకుండా, క్రీడాకారులు, నిర్వహకుల మధ్య ఎన్నికలు, ఎంపికలు వంటి అంశాలపై తలెత్తే వివాదలను తగ్గించనున్నాయి. అయితే ఈ బిల్లును ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ తీవ్ర వ్యతిరేకతను వ్యక్తం చేసింది. ఎన్ఎస్ఎఫ్‌లకు నోడల్ బాడీగా నియంత్రణ బోర్డు ఏర్పడితే తమ హెూదాను దెబ్బతీస్తుందని భావిస్తోంది. ప్రభుత్వ జోక్యం కోసం భారత్‌పై అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ సస్పెండ్ చేసే ప్రమాదం ఉందని ఐఓఏ ప్రస్తుత అధ్యక్షురాలు పీటీ ఉషా సూచించారు. అయితే అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీతో సంప్రదింపులు జరిపిన తర్వాతే బిల్లును రూపొందించినట్లు కేంద్రం తెలిపింది. 2036లో ఒలింపిక్స్ నిర్వహణ కోసం భారత్ బిడ్ వేయాలని చూస్తున్న నేపథ్యంలో ఐఓసీ ఉండటం చాలా కీలకమని కేంద్రం భావిస్తోంది.

# మాంచెస్టర్‌లో చెత్త రికార్డును టీమిండియా చెరివేస్తుందా?

భారత్, ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో ప్రస్తుతానికి ఆతిథ్య జట్టు 2–1తో ఆధిక్యంలో ఉంది. ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో నాల్గవ మ్యాచ్ జూలై 23 న ప్రారంభమవుతుంది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ గ్రౌండ్‌లో ఈ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో భారత జట్టుకు ఇంగ్లాండ్ స్టార్ ఆల్ రౌండర్, కెప్టెన్ బెన్ స్టోక్స్ నుంచి ఇబ్బందులు ఎదురు కానున్నాయి. అతడు ఈ స్టేడియంలో అటు బంతితో పాటు బ్యాట్‌తో కూడా అద్భుతంగా రాణించాడు. మాంచెస్టర్ వేదికగా బెన్ స్టోక్స్ ఆడిన కేవలం 8 మ్యాచ్‌లలోనే 2 సెంచరీలు, 3 హాఫ్ సెంచరీలు సాధించాడు. ప్రపంచంలోని అత్యుత్తమ ఆల్ రౌండర్లలో స్టోక్స్ ఒకడు. బెన్ స్టోక్స్ ఇప్పటివరకు భారత్‌తో జరిగిన సిరీస్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడకపోయినా, తన బౌలింగ్‌తో టీమిండియా బ్యాటర్లను చాలా ఇబ్బంది పెట్టాడు. సిరీస్ లో భారత్‌కు కీలకమైన మాంచెస్టర్ టెస్టులో స్టోక్స్ తలనొప్పిగా మారే అవకాశం ఉంది. ఇది అతడికి అచ్చొచ్చిన మైదానం. మాంచెస్టర్ వేదికగా ఆడిన టెస్టుల్లో బ్యాట్, బంతితో మెరుగ్గా రాణించి రికార్డులు తన పేరిట లిఖించుకున్నాడు. మాంచెస్టర్ మైదానంలో ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ మొత్తం 8 మ్యాచ్‌లు ఆడాడు. స్టోక్స్ 579 పరుగులు చేశాడు. మాంచెస్టర్‌లో అతడు దాదాపు 54 సగటుతో పరుగులు సాధించాడు. 2 మైదానంలో బెన్ స్టోక్స్ రెండు శతకాలు, మూడు అర్ధ సెంచరీలు చేయడంతో భారత జట్టుకు మరో ప్లేయర్ నుంచి వచ్చే టెస్టులో ఇబ్బందులు తలెత్తనున్నాయి. బౌలింగ్ లో ఇక్కడ తక్కువ వికెట్లు తీసినా నిలకడగా బౌలింగ్ చేస్తూ బ్యాటర్లను కట్టడి చేయగలగే సత్తా ఉంది. ఈ సిరీస్‌లో బంతితో రాణించిన స్టోక్స్ మాంచెస్టర్‌లో బ్యాట్, బాల్ రెండింటితోనూ టీమిండియాకు ప్రమాదకారిగా మారే అవకాశం ఉందని మాజీ క్రికెటర్లు, విశ్లేషకులు భావిస్తున్నారు. భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య ఇప్పటివరకు 3 మ్యాచ్‌లు జరగగా... సిరీస్‌లో ఆతిథ్య జట్టు 2–1తో ఆధిక్యంలో ఉంది. నాల్గవ మ్యాచ్ జులై 23న మాంచెస్టర్‌లో జరగనుంది. భారత జట్టు 89 సంవత్సరాలలో ఇక్కడ ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేదు. ఈ మైదానంలో టీమిండియా ఇప్పటివరకూ 9 మ్యాచ్‌లు ఆడింది. కానీ విజయాన్ని రుచి చూడలేదు. అదే సమయంలో ఇంగ్లండ్ ఈ వేదికగా 4 మ్యాచ్‌లు గెలిచింది. ఐదు మ్యాచ్‌లు డ్రాగా ముగించింది. మరోవైపు సిరీస్ కోల్పోకూడదంటే భారత్ ఈ మ్యాచ్ గెలవడం చాలా అవసరం. ఒకవేళ భారత్ మాంచెస్టర్ టెస్ట్ మ్యాచ్ ఓడిపోతే సిరీస్‌ను కూడా కోల్పోతుంది. చివరి టెస్టులో గెలిచినా ప్రయోజనం ఉండదు. కనుక శుభ్‌మన్ గిల్ సేన కీలకమైన నాలుగో టెస్టులో విజయం సాధించాలని పట్టుదలతో ఉంది. మొదటి మూడు టెస్టుల్లో విఫలమైన ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్ పై వేటు వేస్తారని ప్రచారం జరుగుతోంది. అదే కనుక జరిగితే ధ్రువ్ జురెల్ లేక సాయి సుదర్శన్ లలో ఒకరు జట్టులోకి వస్తారు.



# బ్యూటిఫుల్ హీరోయిన్స్ డింపుల్ హయతి, రాశీ సింగ్ చేతుల మీదుగా ఘనంగా "రాజు గాని సవాల్" సినిమా ట్రైలర్ లాంఛ్

## ఆగస్టు 8న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తున్న మూవీ

లెలిజాల రవీందర్, రితికా చక్రవర్తి హీరో హీరోయిన్ లుగా నటిస్తున్న సినిమా "రాజు గాని సవాల్". ఈ చిత్రాన్ని లెలిజాల కమల ప్రజాపతి సమర్పణలో, ఎల్ ఆర్ ప్రొడక్షన్ బ్యానర్ పై లెలిజాల రవీందర్ నిర్మిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా రక్షా బంధన్ పండుగ సందర్భంగా ఆగస్టు 8న శ్రీ లక్ష్మి పిక్చర్స్ ద్వారా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. శుక్రవారం "రాజు గాని సవాల్" సినిమా ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హీరోయిన్స్ డింపుల్ హయతి, రాశీ సింగ్, తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షులు భారత్ భూషణ్, ప్రొడ్యూసర్స్ దామోదర ప్రసాద్, గీత రచయిత గోరటి వెంకన్న, నటుడు డా.భద్రం, ప్రసన్నకుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా

హీరోయిన్ డింపుల్ హయతి మాట్లాడుతూ – "రాజు గాని సవాల్" మూవీ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ కు గెస్ట్ గా రావడం హ్యాపీగా ఉంది. ఈ మూవీ ట్రైలర్, సాంగ్స్ చాలా బాగున్నాయి. నేను కెరీర్ ప్రారంభించిన కొత్తలో కలిసిన సినిమా మీద ప్రేమ ఉన్న ముగ్గురు వ్యక్తులు బాపిరాజు గారు, సునీల్ కుమార్ రెడ్డి గారు, రవీందర్ రెడ్డి గారు. ఈ అమ్మాయి బాగుంటుందని నాకు మొదటి సినిమా అవకాశం ఇచ్చారు ఈ ముగ్గురు. "రాజు గాని సవాల్" మూవీ ట్రైలర్ లాంఛ్ ఈవెంట్ కు మీరు వస్తారా అని బాపిరాజు గారు అడిగినప్పుడు తప్పకుండా వస్తా సార్ అని చెప్పాను. బాపిరాజు గారు సినిమాను సినిమాను రూపొందించడమే కాదు ప్రేక్షకుల దగ్గరకు రీచ్ అయ్యేలా చేస్తారు. "రాజు గాని సవాల్" సినిమా సినిమా టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్ చెబుతున్నా. ఈ మూవీ రిలీజ్ కోసం నేనూ ఎదురుచూస్తున్నా. అన్నారు.

అతిథిగా వచ్చిన ప్రముఖ నిర్మాత దామోదర ప్రసాద్ మాట్లాడుతూ – ఈ మధ్యే "రాజు గాని సవాల్" సినిమా టీజర్ చూశాం చాలా బాగుంది. ఇప్పుడు ట్రైలర్ కూడా ఆకట్టుకుంది. ఈ సినిమా బాగుంటుందని మేము నమ్మకంగా ఉన్నాం ఎందుకంటే బాపిరాజు సెలక్షన్ అలా ఉంటుంది. ఆయన బాగుంటే గానీ మూవీ రిలీజ్ చేయరు. బాపిరాజు గారికి ఆల్ ది బెస్ట్ చెబుతున్నా అలాగే ఈ సినిమాతో హీరో హీరోయిన్స్ తో పాటు మొత్తం టీమ్ అందరికీ మంచి గుర్తింపు విజయం దక్కాలని కోరుకుంటున్నా. అన్నారు.

అతిథిగా వచ్చిన ప్రముఖ నిర్మాత ప్రసన్నకుమార్ మాట్లాడుతూ – "రాజు గాని సవాల్" టైటిల్ చాలా పవర్ ఫుల్ గా ఉంది. కవాడిగూడ ఏరియాలో జరిగే కల్చరల్ ఈవెంట్స్ నేపథ్యంతో సాగే చిత్రమిది. ట్రైలర్ చూస్తే మంచి కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నట్లు తెలుస్తోంది. రవీందర్ తనే దర్శకుడిగా, నిర్మాతగా, హీరోగా ఈ మూవీ చేశాడు. ఆయన వెనక ఎంతో అనుభవం ఉన్న బాపిరాజు గారు ఉన్నారు. ఈ చిత్రానికి సపోర్ట్ చేసేందుకు హీరోయిన్స్



డింపుల్ హయతి, రాశీ సింగ్ రావడం సంతోషకరం. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. అన్నారు.

హీరోయిన్ రాశీ సింగ్ మాట్లాడుతూ – ఈ ఈవెంట్ కు వచ్చే ముందే "రాజు గాని సవాల్" సినిమా ట్రైలర్ చూశాను చాలా బాగుంది. ఇదొక ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా మూవీ. హీరో రవీందర్ గారితో పాటు రితిక, సంధ్య బాగా నటించారు. ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ వస్తున్న సందర్భంగా టీమ్ అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా. బాపిరాజు గారి నమ్మకాన్ని ఈ మూవీ నిలబెట్టాలి. "రాజు గాని సవాల్" సినిమా ఘన విజయాన్ని సాధిస్తుందని ఆశిస్తున్నా. అన్నారు.

నటుడు డాక్టర్ భద్రం మాట్లాడుతూ – "రాజు గాని సవాల్" సినిమాకు దర్శకత్వం, నిర్మాత, హీరోగా మూడు పాత్రలు పోషిస్తున్నారు రవీందర్ గారు. వీటిలో ఒక బాధ్యత నిర్వర్తించడమే కష్టం. ఈ సినిమాను బాపిరాజు గారు రిలీజ్ చేస్తున్నారంటే తప్పకుండా సక్సెస్ అయినట్లే. ఆయన ఈ మూవీ వెనక ఉండటమే ప్రధాన బలం. అందరితో స్నేహంగా ఉండే బాపిరాజు గారు లాంటి వ్యక్తం ఇండస్ట్రీలో ఉండటం మా అదృష్టం. ప్రేక్షకులంతా ఆగస్టు 8న థియేటర్స్ కు రావాలని, ఇలాంటి మంచి చిత్రాన్ని ఆదరించాలని కోరుతున్నా. అన్నారు.

నటి సంధ్య రాథోడ్ మాట్లాడుతూ – "రాజు గాని సవాల్" మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ కు వచ్చిన అందరికీ థ్యాంక్స్. ఇది మాకొక ప్రత్యేకమైన సందర్భం. ఆగస్టు 8వ మా మూవీ రిలీజ్ కు వస్తోంది. చాలా ఎగ్జైటింగ్ గా ఆ రోజు కోసం ఎదురుచూస్తున్నాం. ఈ చిత్రంలో నటించడం మా అందరికీ గ్రేట్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. ఈ చిత్రానికి వర్క్ చేసిన వాళ్లంతా కొత్తవాళ్లే. మాకు ఈ సినిమా మంచి విజయాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాం. అన్నారు.

హీరోయిన్ రితికా చక్రవర్తి మాట్లాడుతూ – "రాజు గాని సవాల్" మూవీని ప్రతి ఒక్కరూ రిలేట్ చేసుకుంటారు. ఈ చిత్రం కోసం మేమంతా ఫుల్ ఎఫర్ట్స్ పెట్టి పనిచేశాం. మా రవీందర్ గారు ఎంతో కష్టపడి ఈ మూవీ చేశారు. మేము మూవీ మీద భారీ అంచనాలు పెట్టుకోలేదు కానీ సినిమా తప్పకుండా అందరం హ్యాపీగా ఫీలయ్యే రిజల్ట్ ఇస్తుందని నమ్ముతున్నాం. ఆగస్టు 8న మా మూవీని థియేటర్స్ కు వెళ్లి చూడండి. మీ అందరి సపోర్ట్ మా మూవీకి ఉంటుందని నమ్ముతున్నాం. అన్నారు.

నటుడు రవీందర్ బొమ్మకంటి మాట్లాడుతూ – "రాజు గాని సవాల్" చిత్రంలో నేను విలన్ రోల్ చేశాను. ఈ సినిమాలో చాలా మంది కొత్తవాళ్లే నటించారు. వాళ్లకు ఈ చిత్రంతో మంచి బ్రేక్ వస్తుందని ఆశిస్తున్నా. ఈ సినిమాలో నటించే అవకాశం కల్పించిన హీరో రవీందర్ గారికి, బాపిరాజు గారికి థ్యాంక్స్. "రాజు గాని సవాల్" సినిమాను మీరంతా హిట్ చేస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

దర్శక నిర్మాత, హీరో లెలిజాల రవీందర్ మాట్లాడుతూ – మా "రాజు గాని సవాల్" మూవీ ట్రైలర్ లాంఛ్ కు వచ్చిన పెద్దలు అందరికీ థ్యాంక్స్. ఇలాంటి పెద్దల మధ్య నా మూవీ ఈవెంట్ జరుపుకోవాలని కొన్నేళ్లుగా కలగంటున్నాను. అది ఈ రోజు నెరవేరడం హ్యాపీగా ఉంది. మా జీవితాల్లో జరిగిన కొన్ని రియల్ ఇన్సిడెంట్స్ ను ఆధారంగా చేసుకుని రూపొందించిన చిత్రమిది. సహజంగా ఉండేందుకు కవాడిగూడ రియల్ లొకేషన్స్ లో షూటింగ్ చేశాం. మధ్య తరగతి వారి జీవితంలో ఎన్నో సవాళ్లు ఉంటాయి. అలాంటి సందర్భంలో ఒక పెద్ద సమస్య ఎదురైతే ఆ మిడిల్ క్లాస్ పర్సన్ ఎలా ఎదుర్కొన్నాడు అనేది ఈ చిత్రంలో చూస్తారు. ఫ్యామిలీ బాండింగ్స్, స్నేహితుల మధ్య ఉండే అనుబంధాలను ఆకట్టుకునేలా తెరకెక్కించాం. సినిమా టెక్నికల్ గా క్వాలిటీగా ఉండాలని టాప్ టెక్నీషియన్స్ ను పెట్టుకున్నాం. యశ్వంత్ నాగ్ గారి మ్యూజిక్ లో రామ్ మిరియాల, అనురాగ్ కులకర్ణి, గోరటి వెంకన్న వంటి సింగర్స్ మా మూవీలో సాంగ్స్ పాడారు. ఈ సినిమా చూశాక మా టీమ్ కు కెప్టెన్ వంటి బాపిరాజు గారు "రాజు గాని సవాల్" సినిమా క్లాసిక్ డ్రామాగా మ్యూజికల్ హిట్ అవుతుందని చెప్పారు. ఆయన మాట నిజం కావాలని ఆశిస్తున్నా. అన్నారు.

నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు మాట్లాడుతూ – మా "రాజు గాని సవాల్" మూవీ ట్రైలర్ లాంఛ్ కు వచ్చి సపోర్ట్ చేస్తున్న పెద్దలందరికీ కృతజ్ఞతలు. ప్రసన్న కుమార్ గారు, దామోదర ప్రసాద్ గారు, తెలుగు ఫిలించాంబర్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్ గారు, డింపుల్ హయతి, రాశీ సింగ్, భద్రం గారు...ఇలా వీళ్లంతా నా మీద అభిమానంతో ఫోన్ లో మాట్లాడి అడగగానే వచ్చారు. ఇంతమంది అభిమానంతో మా వెనక నిలబడ్డారు. వారి బ్లెస్సింగ్స్ తో మా "రాజు గాని సవాల్" సినిమా తప్పకుండా విజయం సాధిస్తుంది. ఘనంగా రిలీజ్ అయ్యి కాసుల వర్షం కురిపిస్తుందని నమ్ముతున్నాం. హీరో రవీందర్ గారు నా గురించి ఎంత చెప్పినా, ఆయన నాకు మూవీ ఇవ్వకుంటే ఈ రోజు ఈ వేదిక మీద నిలబడి మాట్లాడే అవకాశం వచ్చేది కాదు. రవీందర్ గారికి నా కృతజ్ఞతలు చెబుతున్నా. నా కెరీర్ ఈ స్థాయిలో ఉందంటే నా కుటుంబ సభ్యులైన మీడియా వారు కారణం. వాళ్లకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. అన్నారు.

గీత రచయిత గోరటి వెంకన్న మాట్లాడుతూ హీరో లెలిజాల రవీందర్ మంచి సంస్కారం ఉన్న వ్యక్తి. ఈ సినిమాలో పాటకు నేను రాసిన సాహిత్యం తగ్గట్టు పాడి సంగీతం ఇచ్చారు అద్భుతంగా వుంది. పాట పిక్చరైజేషన్ కూడా చాలా బాగుంది కమర్షియల్ అంశాలు ఈ సినిమాలో వున్నాయి. సినిమా సక్సెస్ కావాలి. ప్రజలు కూడా ఆశీర్వదించాలి అని అన్నారు.

నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ – "రాజు గాని సవాల్" సినిమాకు నిర్మాత, దర్శకుడే కాదు హీరోగా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్న లెలిజాల రవీందర్ ను అభినందిస్తున్నాను. ఎవరో అవకాశం ఇస్తారని ఎదురుచూడకుండా తనే ధైర్యం చేసి ఈ సినిమా రూపొందించాడు. మంచి సినిమా చేయడమే కాదు ఆ చిత్రాన్ని ప్రేక్షకుల దగ్గరకు రీచ్ చేయాలి. అలా మూవీని ప్రమోట్ చేసి డిస్ట్రిబ్యూట్ చేయగల బాపిరాజు గారు రవీందర్ కు తోడవడం హ్యాపీగా ఉంది. దాదాపు 30 ఏళ్లుగా డిస్ట్రిబ్యూషన్ రంగంలో ఉన్న బాపిరాజు గారు ఈ చిత్రాన్ని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా రిలీజ్ చేస్తున్నారు. "రాజు గాని సవాల్" సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా.

# ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయే గొప్ప చిత్రం 'హరి హర వీరమల్లు'

## ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం

**పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'హరి హర వీరమల్లు'. ధర్మం కోసం పోరాడే యోధుడి పాత్రలో పవన్ కళ్యాణ్ కనువిందు చేయనున్నారు.**

ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. నిధి అగర్వాల్, బాబీ డియోల్ ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు, పాటలకు విశేష స్పందన లభించింది. ముఖ్యంగా ఇటీవల విడుదలైన ట్రైలర్ తో సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. ఆ ఉత్సాహంతో ప్రచార కార్యక్రమాల్లో జోరు పెంచింది చిత్ర బృందం. జూలై 21న హైదరాబాద్ లోని శిల్పకళా వేదికలో ప్రీ రిలీజ్ వేడుక నిర్వహించబోతున్నారు. అలాగే తాజాగా పాత్రికేయులతో ముచ్చటించిన లెజెండరీ నిర్మాత ఎ.ఎం. రత్నం.. సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

**హరి హర వీరమల్లు సినిమా ఎలా ఉండబోతుంది?**

17వ శతాబ్దం నేపథ్యంలో జరిగే కథ ఇది. బయట ప్రచారం జరుగుతున్నట్టుగా ఇది నిజ జీవిత కథ కాదు. ఓ కల్పిత పాత్రను తీసుకొని, దాని చుట్టూ కథ అల్లుకోవడం జరిగింది. హరి హర వీరమల్లు పేరు పెట్టడానికి కారణం ఏంటంటే.. హరి హర అంటే విష్ణువు, శివుడు కలయిక. అలాగే వీరుడిని సూచించేలా వీరమల్లు అని పెట్టాము.



**హరి హర వీరమల్లు ప్రయాణం గురించి చెప్పండి?**

నేను 'భారతీయుడు' సహా ఎన్నో భారీ చిత్రాలను నిర్మించాను. అయితే నా సినీ జీవితంలో ఇంత సుదీర్ఘ ప్రయాణం చేసిన సినిమా ఇదే. దానికి ఎన్నో కారణాలు ఉన్నాయి. అయితే ఇది పవన్ కళ్యాణ్ గారు డేట్స్ ఇచ్చినంత మాత్రాన వెంటనే పూర్తి చేయగలిగే సాధారణ చిత్రం కాదు. అత్యంత భారీ చిత్రం. సెట్స్, గ్రాఫిక్స్ తో ముడిపడిన చారిత్రక కథ. అందుకే ఆలస్యమైంది. బాగా ఆలస్యమవవడంతో సినిమా ఎలా ఉంటుందోననే అనుమానాలు కొందరు వ్యక్తం చేశారు. అయితే ట్రైలర్ తో అందరి అనుమానాలు పటాపంచలు అయ్యాయి. నేను నిర్మించిన సినిమాల్లో 90 శాతానికి పైగా విజయం సాధించాయి. ఆ అనుభవంతో చెప్తున్నాను.. హరి హర వీరమల్లు ఘన విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది.

**సినిమాని రెండు భాగాలుగా తెరకెక్కించాలని ముందే అనుకున్నారా?**

మొదట రెండు భాగాలని అనుకోలేదు. సినిమా అనేది వినోదంతో పాటు, సందేశాన్ని అందించాలనేది నా భావన. నేను రూపొందించిన ఎక్కువ శాతం సినిమాలు అలాగే ఉంటాయి. వీరమల్లు అనేది చారిత్రక నేపథ్యమున్న కథ. ఇలాంటి గొప్ప కథలో సందేశం ఉంటే.. ఎక్కువమందికి చేరువ అవుతుందని భావించాము. అలా చర్చల్లో కథ స్పాన్ పెరిగింది.

**తెలుగు రాష్ట్రాల్లో ప్రీమియర్స్ వేస్తున్నారా?**

జూలై 24 తెల్లవారుజాము నుంచి షోలు వేయాలని మేము భావించాము. కానీ అభిమానులు ముందురోజు రాత్రి నుంచే షోలు వేయాలని కోరుతున్నారు. వారి కోరిక మేరకు జూలై 23 రాత్రి నుంచి షోలు వేసే ఆలోచనలో ఉన్నాము.

**పవన్ కళ్యాణ్ గారితో మీ అనుబంధం గురించి?**

ఖుషి, బంగారం తర్వాత పవన్ కళ్యాణ్ గారితో చేసిన మూడో చిత్రమిది. పేరుకి మూడు సినిమాలే కానీ.. మా మధ్య 25 సంవత్సరాల అనుబంధం ఉంది. పవన్ కళ్యాణ్ గారిని దగ్గర నుంచి చూసిన వ్యక్తిగా.. ఓ నటుడిగా కంటే కూడా మంచి ఆశయాలున్న మనిషిగా ఆయన నాకు ఎక్కువ ఇష్టం. సమాజం గురించి ఎక్కువగా ఆలోచిస్తుంటారు. ఖుషి సమయంలో ఆయన ఆలోచన విధానం చూసి ఆశ్చర్యపోయాను. అది ప్రేమ కథా చిత్రం అయినప్పటికీ.. ఓ సన్నివేశంలో రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, లాలా లజపత్ రాయ్ వంటి గొప్ప వ్యక్తుల పేర్లు చెప్పారు. అలాగే ఒక పాటలో దేశభక్తిని చాటుకున్నారు. సినిమాల్లో చూపించే ఇలాంటి విషయాలు ఎందరికో స్ఫూర్తిని కలిగిస్తాయి. హరి హర వీరమల్లు కూడా విజయవంతమైన చిత్రంగా నిలవడమే కాకుండా, ప్రేక్షకుల్లో ఆలోచన కలిగిస్తుంది.

పవన్ కళ్యాణ్ గారు జాతీయ నాయకుడిగా ఎదిగారు. ఆయన సినిమా వస్తుందంటే దేశవ్యాప్తంగా దృష్టి ఉంటుంది. ఆ ఒత్తిడి ఏమైనా మీపై ఉందా?

ఒత్తిడి ఖచ్చితంగా ఉంటుంది. అయితే ఆ ఒత్తిడిని మేము బాధ్యతగా భావించి, మరింత శ్రద్ధగా సినిమాని రూపొందించాము. పవన్ కళ్యాణ్ గారి గౌరవానికి తగ్గట్టుగా సినిమా ఉంటుంది. అలాగే పవన్ గారి అభిమానులతో పాటు, దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను.. ఈ సినిమా మెప్పిస్తుందనే నమ్మకం ఉంది.

**సినిమా ఆలస్యమైంది కదా.. పవన్ కళ్యాణ్ గారి సహకారం ఎలా ఉంది?**

పవన్ కళ్యాణ్ గారి సహకారం లేకుండా ఇంత భారీ చిత్రాన్ని రూపొందించడం సాధ్యం కాదు. పవన్ గారంటే నాకెంత ఇష్టమో.. అలాగే నేనంటే కూడా ఆయనకి ఇష్టం. మేకర్ గా నన్ను గౌరవిస్తారు. పవన్ గారు పూర్తి సహకారం అందించారు కాబట్టే.. ఈ సినిమా ఇంత గొప్పగా తీయగలిగాము. అలాగే టీం అందరూ ఎంతో సహకరించారు. అందరం కలిసి ఎంతో కష్టపడి ఈ సినిమాని పూర్తి చేశాము.

**మీ కుమారుడు జ్యోతికృష్ణ గారి గురించి?**

మా అబ్బాయి అని చెప్పడం కాదు కానీ, జ్యోతికృష్ణ దర్శకత్వ ప్రతిభ చూసి ఆశ్చర్యపోయాను. మేమందరం చూడని ఓ కొత్త కోణంలో ఈ కథని చూశాడు. మన చరిత్రను ముడిపెడుతూ ఈ తరానికి చేరువయ్యేలా.. ఇండియన్ జోన్స్ తరహాలో సినిమాని గొప్పగా మలిచాడు. సాంకేతికంగా కూడా ఎంతో ఉన్నతంగా ఆలోచించాడు. జ్యోతికృష్ణ పనితీరు చూసి పవన్ కళ్యాణ్ గారు కూడా ప్రశంసించారు.

# మెగాస్టార్ చిరంజీవి, నయనతార, బ్లాక్ బస్టర్ హిట్ మెషీన్ అనిల్ రావిపూడి, సాహు గారపాటి, సుష్మిత కొణిదెల, షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ #Mega157- కేరళలో కీలకమైన సన్నివేశాలు & డ్యూయెట్ సాంగ్ షూటింగ్

మెగాస్టార్ చిరంజీవి, బ్లాక్ బస్టర్ హిట్ మెషీన్ అనిల్ రావిపూడి మోస్ట్ అవైటెడ్ హోల్సమ్ ఎంటర్‌టైనర్ #Mega157 షూటింగ్ కేరళలోని కొన్ని అద్భుతమైన ప్రదేశాలలో జరుగుతోంది. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. టీం ప్రస్తుతం ఒక పాటను చిత్రీకరిస్తోంది.

చిరంజీవి, నయనతారలపై ఓ కలర్‌ఫుల్, మెలోడియస్ మాంటేజ్ సాంగ్‌ని చిత్రీకరిస్తున్నారు. భీమ్స్ సెసిరోలియో అద్భుతమైన సాంగ్ ని కంపోజ్



చేశారు. పెళ్లి సందడి నేపథ్యంలో జరగుతున్న ఈ పాట పూర్తిగా జాయ్‌ఫుల్, సెలబ్రేటరీ మూడ్‌లో సాగుతుంది. అలాగే కొన్నికీలకమైన సీన్లను కూడా ఈ షెడ్యూల్‌లో షూట్ చేస్తున్నారు. ఈ షెడ్యూల్ షూటింగ్ జూలై 23కి పూర్తవుతుంది.

ఇటీవల రిలీజ్ చేసిన ప్రోమోలో చిరంజీవి వింటేజ్, స్టైలిష్ లుక్‌లో అలరించారు. దర్శకుడు అనిల్ రావిపూడి స్టైల్‌కి తగ్గట్టుగా షూటింగ్ స్పీడుగా, ప్లాన్డ్‌గా జరుగుతోంది. సినిమా మంచి నస్టాల్జిక్ ఫీల్‌తో ఉండబోతోంది.

ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. సమీర్ రెడ్డి సినిమాటోగ్రాఫర్. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. ఎస్. కృష్ణ, జి. ఆది నారాయణ కో రైటర్స్. ఎస్. కృష్ణ ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.

# ఎస్‌జె సూర్య, శ్రీ గోకులం మూవీస్ ప్రతిష్టాత్మక పాన్ ఇండియా ఫిల్మ్ 'కిల్లర్' స్టయిలీష్ & పవర్ ఫుల్ ఫస్ట్ లుక్ రిలీజ్

మల్టీ టాలెంటెడ్ సూపర్‌స్టార్ ఎస్‌జె సూర్య పది ఏళ్ల విరామం తర్వాత మళ్లీ దర్శకునిగా రీఎంట్రీ ఇవ్వడానికి



సిద్ధమయ్యారు. ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం టైటిల్ "కిల్లర్". ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో ఎస్‌జె సూర్య హీరోగానే కాకుండా, కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ కూడా తానే సమకూరుస్తున్నారు.

ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ గొకులం మూవీస్ (గోకులం గోపాలన్ నేతృత్వంలో) ఎస్‌జె సూర్యా సొంత నిర్మాణ సంస్థ ఏంజెల్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ చిత్రాన్ని V. C. ప్రవీణ్, బైజు గోపాలన్ కలిసి నిర్మిస్తున్నారు కృష్ణమూర్తి ఎగ్జిక్యూటివ్ నిర్మాత. ఇటివలే ఈ సినిమా గ్రాండ్ గా లాంచ్ అయ్యింది.

మేకర్స్ ఈ రోజు కిల్లర్ ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేశారు. ఎస్.జె. సూర్య బ్లాక్ కోటు ధరించి షాట్ గన్ పట్టుకుని స్టయిలీష్ గా కనిపించిన ఫస్ట్ లుక్ అదిరిపోయింది.

మరో పోస్టర్ లో ఒకవైపు చేతిలో గన్ పట్టుకుని, రెడ్ డ్రెస్‌లో ఉన్న ప్రీతి అస్రాని ని భుజాన ఎత్తుకున్న లుక్ చాలా ఇంట్రస్టింగ్ గా వుంది. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్స్ సినిమా పై చాలా క్యురియాసిటీ క్రియేట్ చేశాయి.

అకాడమీ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ ఈ సినిమాకి మ్యూజిక్ ఇవ్వబోతున్నాడు. ఆయన ప్రాజెక్ట్ రావడం చూస్తేనే సినిమాలో సంగీతానికి ఎంత ప్రాధాన్యత ఉందో అర్థం అవుతుంది. ఇది ఎస్.జె. సూర్యా – ఏఆర్ రెహమాన్ కాంబినేషన్‌లో ఐదో సినిమా. ఇంతకు ముందు నాని, న్యూస్, అన్బే ఆరుయిరే, పులి సినిమాల్లో కలిసి పనిచేశారు.
'కిల్లర్' సినిమాని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా అంతటా ఐదు భాషల్లో రిలీజ్ చేయబోతున్నారు.

# రామయాణలో పనిచేయడం గర్వంగా ఉంది



నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రామాయణ' భారీస్థాయిలో తెరకెక్కుతోంది. ఇక 'రామాయణ' రెండు భాగాలుగా విడుదల కానుంది. మొదటి భాగం2026 దీపావళికి, రెండవ భాగం 2027లో విడుదల కానుంది. ఇప్పటికే ఈ చిత్ర ప్రధాన తారాగణం ఖరారైంది. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీదేవోల్ నటిస్తున్నారు. రూ.4000 కోట్లతో ఇది తెరకెక్కుతోంది. ఈ సినిమాకు హాలీవుడ్ మ్యూజిక్ దర్శకుడు హన్స్ జిమ్మర్‌తో కలిసి ఏఆర్ రెహమాన్ స్వరాలు అందిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజిక్‌పై ఏఆర్ రెహమాన్ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడారు. ఇంత పెద్ద ప్రాజెక్ట్‌కు ఇలాంటి గొప్ప సంగీత దర్శకుడితో కలిసి పనిచేస్తానని నేనే కాదు.. ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. రామాయణ' మన భారతీయ సంస్కృతి. ఇలాంటి ప్రాజెక్ట్‌లో అవకాశం రావడం నాకు గర్వంగా ఉంది. అంతా అనుకున్నట్లుగా జరిగి మీ ముందుకు దీన్ని తీసుకురావాలని కోరుకుంటున్నాను. నేను, హన్స్ జిమ్మర్ దీనికోసం ఎన్నో సెషన్‌లు వర్క్ చేశాం. మొదటిది లండన్‌లో, రెండోది లాస్ ఏంజెలెస్‌లో, మూడో సెషన్ దుబాయ్‌లో చేశాం. హన్స్ అన్ని విషయాల్లో నాలానే ఆలోచిస్తారు. మన సంస్కృతిపై ఎంతో గౌరవం ఉంది. తనకు ఏమైనా అర్థం కాకపోతే 'దీన్ని వెస్ట్రన్ స్టైల్‌లో కంపోజ్ చేయచ్చా' అని అడుగుతారు. రామాయణ సినిమా అందరూ ఆశ్చర్యపోయేవిధంగా రానుంది. కచ్చితంగా చరిత్ర సృష్టిస్తుందని రహమాన్ అన్నారు.హన్స్ జిమ్మర్ ఎన్నో హాలీవుడ్ సినిమాలకు సంగీతం అందించారు. 'డ్యూన్', 'ఇంటర్ స్టెల్లార్' వంటి చిత్రాలకు మ్యూజిక్ డైరెక్టర్‌గా తన ప్రతిభతో ఆకట్టుకున్నారు. రెండుసార్లు ఆస్కార్ అవార్డులను, ఐదుసార్లు గ్రామీ అవార్డులను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు 'రామాయణ'కు మన లెజెండరీ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ ఆయనతో పాటు వర్క్ చేస్తున్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756